

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు

సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు

ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ



epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

తాడేపల్లిగూడెం

fb.com/vaartha Digital

Published from Tadepalligudem, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Srikakulam

29-8-2025 శుక్రవారం సంపుటి: 31 సంచిక: 208 పేజీలు: 10+4 వెల: 6.50


నోబెల్ కోసం ట్రంప్ స్వయంగా లాబీయింగ్!

కీవ్‌పై 598 డ్రోన్లతో విరుచుకుపడ్డ రష్యా

5



## రాష్ట్రానికి 10,350 మె.ట యూరియా దిగుమతి

### రైతాంగానికి శుభవార్త తెలిపిన మంత్రి అచ్చెన్నాయుడు

**విజయవాడ, ఆగస్ట్ 28, ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్ర రైతాంగానికి వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు మరోక శుభవార్త తెలిపారు. రాష్ట్రానికి 10,350 మెట్రిక్ టన్నుల యూరియా గంగవరం పోర్టుకు చేరుకుంటున్నదని మంత్రి అచ్చెన్న తెలిపారు. యూరియా సరఫరా విషయంపై కేంద్ర వ్యవసాయ ఎరువుల రసాయనిక మంత్రితో మాట్లాడటంతో యుద్ధప్రతిపాదికన రాష్ట్ర ప్రభుత్వ అభ్యర్థనకు సత్వరమే సానుకూలంగా స్పందించి రాబోయే సెప్టెంబర్ నెల 6 వ తేదీనాడు రావలసిన యూరియా సరుకును వారం ముందుగానే రాష్ట్రానికి సరఫరా చేసినందుకు కేంద్రానికి మంత్రి అచ్చెన్న ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చొరవతో త్వరితగతిన యూరియా రాష్ట్రానికి చేరుకుంటుందని అన్నారు. ఇండియన్ పొటాష్ లిమిటెడ్ (ఐపియల్) కంపెనీ ద్వారా ఈ ఎరువులను గంగవరం పోర్టులో దిగుమతి చేసుకుంటున్నట్లు తెలిపారు. రాష్ట్రంలో వివిధప్రాంతాల్లోని వ్యవసాయ పంటల సాగుపరిస్థితి, వాటిదశలను బట్టి యూరియా అవసరాలను శాస్త్రీయంగా బేరీజు చేసుకుంటూ, ప్రణాళిక బద్ధంగా అత్యంత అవసరం ఉన్న ప్రాంతాలకు, తక్షణ పంట అవసరాలకు అనుగుణంగా మాత్రమే ,వ్యవసాయ అధికారుల పూర్తి పర్యవేక్షణలో రైతులకు యూరియాను సరఫరా చేయాలని వ్యవసాయ శాఖ కమీషనర్ డిల్లీ రావుకు మంత్రి ఆదేశించారు. సెప్టెంబర్‌నెల మొదటి వారంలో కాకినాడ పోర్ట్‌కు సుమారు మరొక 25000 మెట్రిక్ టన్నుల యూరియాకు తక్కువ కాకుండా సరఫరాకు కేంద్రం హామీ ఇచ్చిందని మంత్రి తెలిపారు. రైతులు యూరియా సరఫరా విషయంలో ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, ఈ ఖరీఫ్ సీజన్‌కి యూరియా పుష్కలంగా లభిస్తుందని హామీ ఇచ్చారు, రైతులు వారి పంట తక్షణ అవసరాలకు మాత్రమే యూరియాను కొనుగోలు చేయాలని, వచ్చే రబీ సీజన్‌కు ముందస్తు కొనుగోలు చేయాల్సిన అవసరం లేదని రైతులను మంత్రి విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర >>2



గురువారం ఎన్టీఆర్ జిల్లాలోని కాసరబాద్ రోడ్డులో క్యాజ్‌వేపై ప్రవహిస్తున్న నల్లవాగు

# తెరిపిలేని జడివాన

### ప్రకాశం బ్యారేజ్ వద్ద కొనసాగుతున్న వరద ఉధృతి, మొదటి ప్రమాద హెచ్చరిక జారీ

### పలు ప్రాంతాలకు రాకపోకలు బంద్

### వణికిపోతున్న మన్యం, కోనసీమ జిల్లాలు

### విరిగిపడుతున్న కొండ చరియలతో జనం బెంబేలు

**విజయవాడ,ఆగస్టు28,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడన ప్రభావంతో రాష్ట్రంలోని పలు జిల్లాల్లో గత రెండురోజులుగా మోస్తారు నుంచి భారీ వర్షాలు కురుస్తున్నాయి. ఉమ్మడి కృష్ణా జిల్లాలో బుధవారం తెల్లవారుజాము నుంచి భారీ వర్షం కురిసింది. దీంతో పలు చోట్ల పంట పొలాల్లో నీరు నిలిచి ఉంది. గురువారం ఉదయం వరకు పలు ప్రాంతాల్లో వానలు కురిసాయి. దీంతో ఎన్టీఆర్ జిల్లాలో కృష్ణకు ఉప నదులైన మున్నేరు.పాలేరు, కీసర పొంగి ప్రవాహిస్తున్నాయి. >>2



గురువారం ప్రకాశం బ్యారేజ్ వద్ద వరద ఉధృతి దృశ్యం



## ట్రంప్ సుంకాలకు భారత్ కౌంటర్

### అమెరికా తిరోగమన విధానాలపై 40 దేశాల్లో ప్రచారం

### ఎగుమతులు పెంచేందుకు ప్రత్యేక చర్యలు

**న్యూఢిల్లీ, ఆగస్టు 28:** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ విధించిన 50 శాతం సుంకాలు నిన్నటి నుంచి అమల్లోకి వచ్చిన వేళ భారత్ కౌంటర్ ప్రణాళికలు రూపొందిస్తోంది. ఈ అదనపు టారిఫ్‌లు, జరిమానాలతో తక్షణం ప్రభావితమయ్యే రంగాలను రక్షించుకునేందుకు మోదీ సర్కార్ చర్యలు చేపట్టింది. ఇప్పటికే జీఎస్టీలోస ంస్కరణలు తెచ్చి పన్నుల రంగాన్ని కొంతమేర సరళీకృతంచేసి కేవలం రెండు శ్లాబులు మాత్రమే అమలులోకి తెస్తోంది. అలాగే భారత్ జౌళి వస్తువులు, దుస్తులు, జెమ్స్, ఆభరణాలు వంటి ఎగుమతులపై 40 దేశాల్లో ప్రత్యేక ప్రోగ్రామ్‌లు నిర్వహించ బోతున్నట్టు అధికారిక వర్గాలు వెల్లడించాయి. ఇంగ్లాండ్, రష్యా, బెల్జియం, >>2

# అర్హులందరికి ఫ్యామిలీ కార్డులు

### త్వరలో జనాభా విధానం, స్కీంల రీడిజైన్

### కుటుంబాల సంక్షేమమే ప్రధాన లక్ష్యం

### ఆధార్ కార్డు తరహాలో ఫ్యామిలీ కార్డు

### వినియోగం: సిఎం చంద్రబాబు



గురువారం సమీక్షలో సిఎం చంద్రబాబు

**విజయవాడ, ఆగస్టు 28,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలోని ప్రతీ కుటుంబ సంక్షేమం, కనీస అవసరాలు తెలుసుకునేలా క్షేత్రస్థాయిలో సమాచార వ్యవస్థను పటిష్ట పరచాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధికారులను ఆదేశించారు. గురువారం రాష్ట్ర సచివాలయంలో ఫ్యామ్లీ బెనిఫిట్ మానిటరింగ్ వ్యవస్థపై సీఎం సమీక్షించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ.." రాష్ట్రంలో అన్ని సంక్షేమ పథకాలను సంతృప్తి స్థాయిలో అందించాలి. అర్హులైన ప్రతి ఒక్కరిని గుర్తించాలి. ప్రతి కుటుంబానికి ఒక ఫ్యామిలీ స్కోరు కేటాయించాలి. ఆయా కుటుంబాలకు రాష్ట్ర ప్రభుత్వం అందిస్తోన్న ప్రయోజనాలపై పారదర్శకంగా ఉండాలి. దీని కోసం ఫ్యామిలీ కార్డును తీసుకురండి. ప్రతి కుటుంబానికి ఆ ఫ్యామిలీ కార్డు అందించాలి. ప్రభుత్వ పథకాలను ఆ ఫ్యామిలీ కార్డులో పొందుపర్చడంతో పాటు..పూర్తివివరాలు ఆ కార్డులో ఉండేలా జాగ్రత్తలు తీసుకోవాలి. అంతేకాకుండా... కుటుంబంలో ఎంత మంది ఉంటే.. వారందరికీ ఆ కార్డును ఇస్తే.. ఆధార్ కార్డు తరహాలో వారి అవసరాలకు ఉపయోగించుకుంటారు. ఆ కుటుంబాలను ఆర్థికంగా నిలదొక్కుకునేలా చేయాలి." అని సీఎం సూచించారు. క్షేత్ర స్థాయిలో వివిధ అంశాలకు సంబంధించిన సమాచారం ప్రభుత్వం వద్ద పూర్తి స్థాయిలో ఉండాలి. ప్రతి శాఖకు సంబంధించిన సమాచారాన్ని క్రోడీకరించుకోవాలి.. వాటిని అనుసంధానం చేసుకోవాలి. అప్పుడే ప్రజలకు మెరుగైన సేవలు అందించగలం. పదే పదే డేటా గురించి, డేటా అనుసంధానం గురించి మాట్లాడ్డానికి బలమైన కారణం ఉంది. క్షేత్ర స్థాయికి సంబంధించిన పక్కా సమాచారం ప్రభుత్వం వద్ద ఉంటే.. దానికి అనుగుణంగా నిర్ణయాలు తీసుకోవచ్చు. ఇప్పుడు సోషల్ రీఇంజినీరింగ్‌కు అత్యధిక ప్రాధాన్యత ఇవ్వాల్సిన అవసరం ఉంది. బీసీ, ఎస్సీల్లో ఉన్న కొన్ని కులాలు చాలా వెనుకబడి ఉన్నాయి. ఆర్థికంగా, సామాజికంగా, రాజకీయంగా వారికి లబ్ది అందడం లేదు. ఓసీల్లో కూడా ఇంకా ఆర్థికంగా వెనుకబడి వారున్నారు. వారి అవసరాలను గుర్తించాలి. అలాంటి వారిని గుర్తించాలన్నా... వారి వెనుకబాటుతనాన్ని రూపుమాపాలన్నా.. సమాచారం అవసరం. రాజకీయంగా పార్టీ యంత్రాంగం నుంచి నేను చేయాల్సింది చేస్తున్నాను. వారిని ఆర్థికంగా, సామాజికంగా ఆదుకోవాలంటే ప్రభుత్వ యంత్రాంగం సమర్థవంతంగా పని చేయాలి. దాని కోసమే సమాచారాన్ని అనుసంధానించే అంశం మీద ఫోకస్ పెట్టాలని చెబుతున్నాను." అని చంద్రబాబు వెల్లడించారు. "ప్రజలే ఆస్తి. వారి ద్వారానే రాష్ట్రాభివృద్ధి, దేశాభివృద్ధి. జనాభా పెరిగితే... సంపద పెరిగే రోజులు వచ్చాయి. ఇది కొనసాగాలంటే.. చక్కటి కుటుంబ వ్యవస్థ ఉండాలి. కలిసి ఉంటే కలదు సుఖం అనే మన సంస్కృతిని మరింతగా ప్రోత్సహించాల్సిన అవసరం ఉంది. కానీ ప్రభుత్వ పథకాల కోసం కుటుంబాలు విడిపోయే పరిస్థితి కొన్ని చోట్ల కనిపిస్తోంది. అలా జరగడం బాధాకరం. ప్రతి కుటుంబ సంతోషాన్ని కోరుకుంటున్న ప్రభుత్వమిది. పథకాల కోసం కుటుంబాలు విచ్ఛిన్నమయ్యే పరిస్థితిని తప్పించాలని భావిస్తున్నాం. ఉమ్మడి కుటుంబాలు ఉంటే.. పథకాలు రావనే ఆందోళన లేకుండా ఉండేందుకు అవసరమైతే ప్రభుత్వ సంక్షేమ పథకాలను రీడిజైన్ చేస్తాం. లబ్దిదారులకు మరింత మేలు చేకూర్చ డంతో పాటు.. కుటుంబాలు విడిపోకుండా చూస్తాం." అని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సీఎస్ విజయానంద్, వివిధ శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## క్రీడాకారులకు రూ.4.9 కోట్ల ప్రోత్సాహకాలు

**విజయవాడ,ఆగస్టు28,ప్రభాతవార్తప్రతినిధి:** గత వైసీపీ ప్రభుత్వం బకాయిలు పెట్టిన రూ.4.9కోట్ల క్రీడాప్రోత్సాహకాలను కూటమి ప్రభుత్వం విడుదల చేసి ఏపీలోని క్రీడాకారులకు తీపికబురు చెప్పిందని శాప్ ఛైర్మన్ అనిమిని రవినాయుడు గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. జాతీయ క్రీడాదినోత్సవం సందర్భంగా రూ.4కోట్ల 9లక్షల 2వేలు బకాయిలను విడుదల చేయడం సంతోషదాయకమని పేర్కొన్నారు. దీనివల్ల ఏపీలో 43మంది అంతర్జాతీయ క్రీడాకారులకు లబ్ధి చేకూరిందని, తద్వారా వారు క్రీడల్లో మరింత రాణిచ్చేందుకు ఈ ప్రోత్సాహకాలు ఉపయోగపడతాయని వివరించారు. క్రీడలు, క్రీడాకారుల పట్ల ప్రభుత్వం చిత్తశుద్ధిని నిరూపించుకుందని వెల్లడించారు. రాష్ట్ర వ్యాప్తంగా క్రీడాకారులందరూ సర్వత్రా హర్షాతిరేకాలు వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. ఈ సందర్భంగా క్రీడాప్రోత్సాహకాలు విడుదల చేసిన సీఎం >>2



సచివాలయంలో గురువారం జరిగిన పెట్టుబడుల ప్రోత్సాహక బోర్డు సమావేశంలో మాట్లాడుతున్న ముఖ్యమంత్రి చంద్రబాబు

## రూ.53,922 కోట్ల పెట్టుబడులకు ఎస్ఐపిబి ఆమోదం

### ఏరోస్పేస్, ఐటి, ఇంధనం, ఫుడ్ ప్రాసెసింగ్ రంగాల్లో భారీ పెట్టుబడులు: సిఎం చంద్రబాబు

### 83,437 మందికి ఉద్యోగావకాశాలు

### నవంబరు 15లోగా ఎంఎస్ఎంఇ పార్కుల ఏర్పాటు

**విజయవాడ, ఆగస్టు 28,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో పెట్టుబడులు పెడుతున్న పారిశ్రామిక ప్రాజెక్టులు ఫాస్ట్‌ట్రాక్‌లో పూర్తి కావాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. స్పీడ్‌ఆఫ్ డూయింగ్ బిజినెస్ విధానంలో త్వరగా అనుమతులిస్తున్నామన్నారు. అదే తరహాలో ప్రాజెక్టుల గ్రౌండింగ్ కూడా అంతే వేగంగా జరిగేలా చూడాలని సీఎం ఆదేశించారు. సచివాలయంలో గురువారం సీఎం అధ్యక్షతన 10వ పెట్టుబడుల ప్రోత్సాహక బోర్డు సమావేశమైంది. రూ. 53922 కోట్ల మేర పెట్టుబడులు పెట్టే 30 ప్రాజెక్టులకు సీఎం ఆధ్వర్యంలోని ఎస్ఐపీబీ ఆమోదించింది. ఈ ప్రాజెక్టుల ద్వారా 83,437 మందికి ప్రత్యక్షంగా ఉద్యోగ అవకాశాలు దక్కనున్నాయి. ప్రస్తుతం రాష్ట్రంలో ఏర్పాటు అవుతున్న ప్రాజెక్టుల పురోగతిపై ఇక నుంచి ప్రతీ నెలా సమీక్షస్తానని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. ఈ ప్రాజెక్టుల్లో స్థితిగతులపై క్షేత్రస్థాయిలో మంత్రులు కూడా పరిశీలించాలని సీఎం స్పష్టం చేశారు. ఇప్పటి వరకూ అనుమతులిచ్చిన ప్రాజెక్టుల వివరాలను, ఉత్పత్తి ప్రారంభించేందుకు ఎంత సమయం పట్టిందన్న అంశాలను విశ్లేషించాలని సీఎం సూచించారు. ఏ ప్రాజెక్టు అయినా ఆలస్యం అవుతుంటే సంబంధిత సంస్థల ప్రతినిధులతో మాట్లాడి పనులు వేగంగా పూర్తి చేసేలా చూడాలన్నారు. రాష్ట్రంలో స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ విధానాన్ని అమలు చేస్తున్నామని.. అధికారులు కూడా అదే వేగంతో పనిచేయాలని సూచించారు. మహీంద్రా ఈవీ వాహనాల ఉత్పత్తి ప్లాంట్‌ను ఏపీలో ఏర్పాటు చేసేలా తానే స్వయంగా సంప్రదిస్తున్నానని.. >>2



గురువారం జమ్మూలో భారీ వర్షాలకు తావి వంతెన సమీపంలో కొట్టుకుపోయిన రోడ్డు

## కరిగిపోతున్న ఉత్తరాది

### హిమాచల్, జమ్మూకాశ్మీర్, ఉత్తరాఖండ్, యుపి రాష్ట్రాల్లో వరద విలయం

**న్యూఢిల్లీ, ఆగస్టు 28:** ఉత్తరభారతదేశాన్ని వరదలు వర్షాలు వణికించేస్తున్నాయి. జమ్మూకాశ్మీర్, హిమాచల్‌ప్రదేశ్, ఉత్తరాఖండ్ రాష్ట్రాలకు ఈ వరదల భయం మరింతగా ఉంది. కొండచరియలు విరిగిపడుతుండటంతో ఎక్కడికక్కడ ట్రాఫిక్ నిలిచిపోతుండటంతోపాటు పురాతన ఇళ్లకూలి నివాసితులు కూడా చనిపోతున్నారు. రావి, బియాస్ నదులు భీకరరూపకం చూపిస్తున్నాయి. నిర్దేశిత నీటిమట్టాలను అధిగమించి మరీ ప్రవహిస్తుండటంతో లోతట్టు ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలిస్తున్నారు. మ్ముకాశ్మీర్‌లోని వైష్ణో దేవియాత్ర మార్గంలో >>2

## రూ.1,129 కోట్లతో విలేజ్ హెల్త్ క్లినిక్‌లు



### యేడాదిలోగా భవన నిర్మాణం.. కేంద్రం నుంచి 80 % మేర సాయం

### శ్రీకాకుళం జిల్లాలో అత్యధికంగా 284 భవనాలు: మంత్రి సత్యకుమార్

**విజయవాడ,ఆగస్టు28,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో ప్రజారోగ్యానికి కూటమి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతనిస్తుంది. ఈ క్రమంలో 4,472 గ్రామాల్లో విలేజ్ హెల్త్ క్లినిక్ లకు భారీ వ్యయంతో సొంత భవనాల్ని నిర్మించాలని నిర్ణయించింది. ఈ నిర్మాణాల కోసం రూ.1129 కోట్లు వ్యయం చేయనుంది. 26 జిల్లాల్లో 10, 032 విలేజ్ హెల్త్ క్లినిక్ లు వైద్య సేవల్ని అందిస్తున్నాయి. వీటిలో 1,086 విలేజ్ హెల్త్ క్లినిక్ లు( ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్‌లు) ప్రభుత్వ భవనాల్లో ఉన్నాయి. మిగిలిన వాటిలో ఎక్కువ భాగం అద్దె భవనాల్లో నడుస్తున్నందున ప్రజలకు వైద్య సేవలందించే క్రమంలో పలు సమస్యలు ఉత్పన్నమవుతున్నాయి. ఈ నేపథ్యంలో క్షేత్రస్థాయి పరిస్థితులపై ఉన్నతస్థాయి అధికారులతో సమీక్షించిన వైద్యారోగ్య శాఖా మంత్రి సత్యకుమార్ యాదవ్ రూ.1129 కోట్ల వ్యయంతో 4,472 గ్రామాల్లో హెల్త్ క్లినిక్ లకు సొంత భవనాలు నిర్మించడానికి ఆమోదం తెలిపారు. ఇందులో భాగంగా గత ప్రభుత్వం నిర్మాణ పనుల్ని చేపట్టి నిధుల విడుదలలో ఆలస్యం కారణంగా అసంపూర్తిగా మిగిలిపోయిన 2,309 భవనాల నిర్మాణాలను పూర్తి చేస్తారు. దీంతో పాటు మరో 2,163 నూతన భవన నిర్మాణ పనుల్ని పిఎంఅభిం(696 భవనాలు), 15వ ఆర్థిక సంఘం నిధులతో(1467 భవనాలు) చేపడతారు. హెల్త్ క్లినిక్ లకు సొంత భవనాల ప్రాధాన్యత దృష్ట్యా ఈ నిర్మాణ పనుల్ని ఏడాదిలోపు పూర్తి చేయాలని, ఈమేరకు నిర్మాణ పనుల్ని చేపట్టనున్న పంచాయితీరాజ్ శాఖతో నిరంతరం సమన్వయం చేసుకోవాలని మంత్రి సూచించారు. మొత్తం 8,946 విలేజ్ హెల్త్ క్లినిక్ లకు సొంత భవనాలు ఏర్పాటు చేయాల్సి ఉండగా గత ప్రభుత్వం 3,105 భవనాల్ని మాత్రమే నిర్మించింది. ఎన్ఆర్ ఇజియస్,ఎన్ హెచ్ఎం నిధులతో మరో 2,309 భవన నిర్మాణ పనులు ప్రారంభించి అర్థాంతరంగా నిలిపివేసింది. ఇలా చేపట్టిన >>2

## ఉల్లి రైతులకు నష్టం రానివ్వం

### -సిఎం చంద్రబాబు

**విజయవాడ ఆగస్టు 28,ప్రభాతవార్తప్రతినిధి:** ఇబ్బందుల్లో ఉన్న ఉల్లి రైతును ఆదుకునేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కీలక నిర్ణయం తీసుకున్నారు. రైతుల నుంచి ఉల్లిని తక్షణమే కొనుగోలు చేయాలని అధికారులను ఆదేశించారు. గురువారం నుంచే క్వింటాకు రూ.1200 చెల్లించి ఉల్లిని కొనుగోలు చేయాలని స్పష్టం చేశారు. రాష్ట్ర సచివాలయంలో రైతుల నుంచి ఉల్లికొనుగోళ్లపై గురువారం >>2

### తెలుగు రాష్ట్రాల రైల్వే ఆసుపత్రుల్లో

## సిబిఐ దాడులు

### అదుపులో ఇద్దరు రైల్వే ఉద్యోగులు.. మరో వ్యక్తి

**గుంతకల్లు రైల్వే, ఆగస్టు 28,ప్రభాతవార్త:** కేంద్ర అవినీతి నిరోధక సంస్థ సెంట్రల్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్(సిబిఐ) తెలుగు రాష్ట్రాలతో ప్రమేయం ఉన్న ముగ్గురు వ్యక్తులను అదుపులో తీసుకుని విజయవాడలోని సిబిఐ కోర్టులో హాజరు పరిచింది. విశాఖపట్నం సిబిఐ ఏసిబికి విశ్వసనీయ వర్గాల ద్వారా అందించిన సమాచారం మేరకు సిబిఐ ప్రత్యేక బృందం విజయవాడ డివిజనల్ ఆసుపత్రిలో ఆఫీస్ సూపరింటెండెంట్‌గా పనిచేస్తున్న హాస్మత్ అలీ, దక్షిణ మధ్య రైల్వే విజయవాడ డివిజన్‌లో సీనియర్ పాసింజర్ ట్రైన్ మేనేజర్(గార్డు)గా పనిచేస్తున్న శివనాగ ప్రసాద్‌లతో పాటు మరో ప్రైవేటు వ్యక్తిని అదుపులోకి తీసుకుంది. తనను మెడికల్ డీ-క్యాటగిరైజ్డ్ చేసేందుకు లక్ష రూపాయలు, ముందుగా కుదుర్చుకున్న ఒప్పందంప్రకారం ముందుగా రూ.90వేలు నగదు, మరో రూ.10వేలను ఫోన్‌పే ద్వారా పంపాడు. ఈ సమయంలో నింధితులతోపాటు ఇద్దరుకూడా ఆర్థోడాక్టర్ శ్రీనివాస సత్యనారాయణతో సికింద్రాబాద్‌లోని రైల్వేసెంట్రల్ ఆసుపత్రి రూం. నెం.7లో విచారించారు. మెడికల్ >>2



అమృత్‌సర్‌లో గురువారం భారీ వరదలు పోటెత్తడంతో లోతట్టు ప్రాంత ప్రజలను తరలిస్తున్న సహాయక సిబ్బంది.

## రూ.1,129 కోట్లతో
# విలేజ్ హెల్త్ క్లినిక్‌లు

>> 5,414 భవన నిర్మాణాలకు ఒక్కోదానికి రూ.8.75 లక్షలు చొప్పున కేంద్రమిచ్చే ఎన్ఆర్ ఇజియస్ నిధులను వాడారు. 201920 నాటి రేట్ల ప్రకారం ఒక్కో భవనం నిర్మాణానికి రూ.20.80 లక్షలుగా అప్పట్లో నిర్ధారించారు. ఎన్ఆర్ ఇజియస్ నిధులకు అదనంగా ఒక్కో భవన నిర్మాణానికి ఎన్‌హెచ్ఎం పథకం కింద రూ. 12.05 లక్షలను కేటాయించగా ఇందులో కేంద్రం 60 శాతం వాటాను అందించింది. అయినా నిర్మాణ పనులు ఆలస్యమయ్యాయి. గ్రామ స్థాయిలో ప్రజలకు మెరుగైన వైద్యాన్ని అందించే ఉద్దేశంతో ప్రధాన మంత్రి నరేంద్రమోడీ ఆయుష్మాన్ ఆరోగ్య కేంద్రాల స్థాపనకు శ్రీకారం చుట్టారు. అందులో భాగంగా మున్నెన్నడూ లేనివిధంగా ప్రతి గ్రామంలో హెల్త్ క్లినిక్‌ల నిర్మాణం ప్రారంభం చేశారు. ఈ మేరకు రాష్ట్రంలో హెల్త్ క్లినిక్ లకు సొంత భవనాల ఏర్పాటుకు కేంద్ర ప్రభుత్వం భారీగా సాయమందించిందని మంత్రి సత్యకుమార్ యాదవ్ వెల్లడించారు.

గత ప్రభుత్వంలో చేపట్టిన నిర్మాణ పనులకు, ఇప్పుడు చేపట్టనున్న నిర్మాణ పనులకు అవసరమయ్యే మొత్తం ఖర్చులో 80 శాతాన్ని కేంద్రమే అందిస్తోందని మంత్రి తెలిపారు. హెల్త్ క్లినిక్ నిర్మాణాల కోసం ఎన్‌హెచ్ఎం మరియు పిఎంఅభీమ్ పథకాల కింద కేంద్రం 60 శాతం ఖర్చును భరిస్తుందని, దీంతోపాటు 100 శాతం గ్రాంటుగా లభించే 15వ ఆర్థిక సంఘం నిధులతో కూడా హెల్త్ క్లినిక్ నిర్మాణ పనులను చేపడుతున్నామని మంత్రి శ్రీ సత్యకుమార్ యాదవ్ వివరించారు. ఈ మేరకు ఇప్పటి వరకు చేపట్టిన నిర్మాణ పనులు, ఇప్పుడు ఆమోదించిన నిర్మాణ పనులకు మొత్తం రూ.2,254 కోట్లు ఖర్చవుతుందని, ఇందులో రూ.1,808 కోట్లు కేంద్ర సాయమని మంత్రి తెలిపారు.

దరిమిలా... రాష్ట్రంలో హెల్త్ క్లినిక్ భవన నిర్మాణ పనులకు అయ్యే మొత్తం ఖర్చులో 80 శాతం కేంద్రమే అందిస్తోందని మంత్రి విశదీకరించారు. రాష్ట్రంలో మరో 1,379 నూతన భవనాలను రూ.753 కోట్ల ఖర్చుతో నిర్మించాల్సి ఉందని, వీటిని 16వ ఆర్థిక సంఘం నిధులతో చేపట్టేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్నామని మంత్రి తెలిపారు. పూర్తి గ్రాంటుగా లభించే ఈ నిధులతో కలిపి రాష్ట్రంలో హెల్త్ క్లినిక్ భవనాలకు అయ్యే మొత్తం ఖర్చులో 85 శాతం కేంద్రమే ఇచ్చినట్లవుతుందని మంత్రి వివరించారు. ఈ భారీ సాయానికి ప్రధాన మంత్రి మోదీకి మంత్రి సత్యకుమార్ యాదవ్ ధన్యవాదాలు తెలిపారు. రూ.1129 కోట్ల వ్యయంతో చేపట్టనున్న భవన నిర్మాణ పనుల్లో భాగంగా శ్రీకాకుళం జిల్లాలో అత్యధికంగా 284 విలేజ్ హెల్త్ క్లినిక్ లకు సొంత భవనాలు ఏర్పడనున్నాయి. తరువాతి క్రమంలో నంద్యాల జిల్లాలో 272, ఏలూరు జిల్లాలో 263, కోనసీమ జిల్లాలో 242, కృష్ణా జిల్లాలో 240, అల్లూరి సీతారామరాజు జిల్లాలో 239, చిత్తూరు జిల్లాలో 229, బాపట్ల జిల్లాలో 211, పార్వతీపురం మన్యం జిల్లాలో 205, ప్రకాశం మరియు నెల్లూరు జిల్లాల్లో 203 చొప్పున, అనకాపల్లి జిల్లాలో 200 నూతన భవనాలు ఏర్పడతాయి.గుర్తించిన అవసరాల మేరకు...రాయలసీమలోని తిరుపతి, కర్నూలు, అన్నమయ్య, అనంతపురం, శ్రీ సత్యసాయి జిల్లాల్లో ఒక్కోచోట 100కి పైగా నూతన భవనాల్ని నిర్మిస్తారు.

## తెలుగు రాష్ట్రాల రైల్వే ఆసుపత్రుల్లో
# సిబిఐ దాడులు

>> డీ-క్యాటగిరైజేషన్ నిమిత్తం ఇద్దరు కూడా డాక్టర్ శ్రీనివాస సత్యనారాయణపై తీవ్ర ఒత్తిడి తెచ్చినట్లు అభిజ్ఞ వర్గాల సమాచారం. ఈ వ్యవహారానికి హస్మత్‌అలీ బావమరిది షేక్ రసూల్(ప్రైవేటు వ్యక్తి) ఇతను రైల్వేడాక్టర్లకు, రైల్వే ఉద్యోగులకు మధ్య సిక్‌నెస్, అన్‌ఫిట్, డీ-క్యాటగిరైజేషన్ వంటి లావాదేవీల వ్యాపాకాలకు మధ్యవర్తిగా వ్యవహారిస్తున్నట్లు సిబిఐ వర్గాలు తెలిపాయి.

# ఉల్లి రైతులకు నష్టం రానివ్వం

>> ముఖ్యమంత్రి సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశానికి వ్యవసాయ, మార్కెటింగ్ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి బి.రాజశేఖర్, మార్కెటింగ్ విభాగం అధికారులు హాజరయ్యారు. ఉల్లి రైతుల పరిస్థితి, ఉల్లి ధరలు ఏ మేరకు ఉన్నాయనే అంశంపై చంద్రబాబు అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఇప్పటి వరకు ఉల్లి పంటకు సంబంధించిన క్రయ విక్రయాలపై అంశంపై చర్చించారు. ఉల్లి పంట దెబ్బ తిన్న కారణంగా.. మహారాష్ట్ర ఉల్లి పంట ఎక్కువగా ఉన్న కారణంగా ధరల విషయంలో రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అధికారులు తెలిపారు. వచ్చే పది రోజుల్లో 5 వేల మెట్రిక్ టన్నుల ఉల్లి పంట వచ్చే అవకాశం ఉందని సీఎంకు అధికారులు వివరించారు.

ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ.."ఉల్లి రైతులకు నష్టం వాటిల్లకూడదు. క్వింటా ఉల్లిని రూ. 1200 చొప్పున కొనుగోలు చేయండి. తక్షణం కొనుగోళ్లు ప్రారంభించాలి. మార్కెట్ ఇంటర్వెన్షన్ ఫండ్ నుంచి నష్టాన్ని భరించాలి. కమ్యూనిటీ హాళ్లల్లో అద్దెకు తీసుకుని ఆరబెట్టాలి. ఆరబెట్టిన ఉల్లిని రైతు బజార్లకు పంపిణీ చేయాలి. ఉల్లికి రేటు వచ్చేంత వరకూ కమ్యూనిటీ హాళ్లల్లో నిల్వ చేసుకునేందుకు రైతులకు అవకాశం కల్పించాలి. రైతు నష్టపోకూడదు.. వినియోగదారుడు ఇబ్బంది పడకూడదు. అన్ని పంటల ధరల స్థిరీకరణ కోసం వేర్ హౌసింగ్ సదుపాయం కల్పించాలి." అని ముఖ్యమంత్రి అన్నారు.

**రైతు బజార్ల ఆధునీకరణకు చర్యలు**

రాష్ట్రంలోని రైతు బజార్ల సంఖ్యను పెంచేందుకు చర్యలు చేపట్టాలని సీఎం మార్కెటింగ్ శాఖ అధికారులను ఆదేశించారు. ప్రస్తుతం ఉన్న రైతు బజార్ల సంఖ్యను పెంచాలని సూచించారు. వీటిని 150 నుంచి 200 వరకూ చేసేలా ప్రణాళిక చేయాలని అన్నారు. దీనిపై సీఎం మాట్లాడుతూ "రైతు బజార్లను నెక్స్ట్ లెవల్ కు తీసుకెళ్లాలి. మార్కెట్ యార్డుల్లోని 23 ఎకరాల భూమిని వినియోగించుకుని కొత్తగా ఆధునిక రైతు బజార్లను ఏర్పాటు చేసేందుకు కార్యాచరణ చేపట్టాలి. మార్కెట్ యార్డుల్లో వేర్ హౌసింగ్, కోల్డ్ చైన్ లను కూడా ఏర్పాటు చేసేందుకు ప్రణాళికలు చేయండి. రైతులకు, వినియోగదారులకు ఉపయోగపడేలా మార్కెట్ యార్డు స్థలాలు వినియోగించాలి. ధరల నియంత్రణకు.. ద్రవ్యోల్బణం పెరగకుండా ఈ చర్యలు ఉపకరిస్తాయి." అని సీఎం అన్నారు.

## రాష్ట్రానికి 10,350 మె.ట యూరియా దిగుమతి

>> వ్యాప్తంగా ఎరువులను ఇతర రాష్ట్రాలకు, పక్కదారి మళ్ళకుండా,అధిక ధరలకు అమ్మకుండా, నిఘా ఎన్ఫోర్స్మెంట్‌ను మరింత కట్టుదిట్టం చేసి, కేసులు నమోదు చేస్తున్నామని తెలిపారు. ప్రతి జిల్లాలో కలెక్టర్, ఎస్పీల ఆధ్వర్యంలో వ్యవసాయ, పోలీసు,విజిలెన్స్, రెవెన్యూ,పరిశ్రమల అధికారులతో సంయుక్త టీమ్‌లను ఏర్పరిచి తనిఖీలను చేస్తున్నామని తెలిపారు.

## ట్రంప్ సుంకాలకు
# భారత్ కౌంటర్

>> యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్, ఆస్ట్రేలియా, జపాన్, దక్షిణ కొరియా, జర్మనీ, ఫ్రాన్స్, స్పెయిన్, నెదర్లాండ్స్, పోలండ్, కెనడా, మెక్సికో తదితర దేశాల్లో భారత్ ప్రత్యేక ప్రమోషన్ కార్యక్రమాలు నిర్వహించబోతోంది. ఈ దేశాల్లో మన ఉత్పత్తులకు మార్కెట్‌ను మరింత విస్తరించేలా ఈ ప్రోగ్రామ్‌లు ఉండనున్నాయి. మన వస్తువుల నాణ్యత, సుస్థిరత గురించి ఆయా దేశాలకు చాటిచెప్పేలా ఈ ప్రోగ్రామ్స్ డిజైన్ చేస్తున్నారు. సరికొత్త టెక్స్‌టైల్ ఉత్పత్తులతో ఆయా మార్కెట్లలో మన దేశం ప్రధాన పాత్ర పోషించాలనే లక్ష్యంతో ఈ కార్యాచరణ ప్రతిపాదించారు. ప్రస్తుతం భారత్ 220 దేశాలకు ఎగుమతులు చేస్తోంది. ఇందులో ఈ ప్రతిపాదిత 40 దేశాలు కీలకమైనవి. ఈ దేశాలన్నీ కలిపి ఏటా 590 బిలియన్ డాలర్లకు పైగా విలువైన టెక్స్‌టైల్ ఉత్పత్తులను ఇతర దేశాల నుంచి దిగుమతి చేసుకుంటున్నాయి. ఈ నేపథ్యంలో ఈ యూరోప్ దేశాల్లో మార్కెట్ షేర్ పెంచుకుంటే అది మన పరిశ్రమలకు విస్తృత అవకాశాలు కల్పించనుందని మార్కెట్ నిపుణులు భావిస్తున్నారు. మార్కెట్ మ్యాపింగ్, డిమాండ్ ఎక్కువగా ఉండే ఉత్పత్తులను గుర్తించడం, సూరత్, పానిపట్, తిరుపూర్, బదోహి వంటి ప్రాంతాల్లో పేరొందిన స్వదేశీ ఉత్పత్తులకు ఈ 40 దేశాల్లో ప్రచారం కల్పించడం వంటి కార్యక్రమాలు చేపట్టేందుకు ఇప్పుడు కేంద్రం సన్నాహాలు చేస్తోంది. ఈ క్రమంలో ఇంటర్నేషనల్ ఎగ్జిబిషన్లు, వాణిజ్య మేళాలు, అమ్మకం కొనుగోలుదారులతో సమావేశాలు, యునిఫైడ్ బ్రాండ్ ఇండియా విజన్ కింద ప్రత్యేక ప్రచార కార్యక్రమాలు నిర్వహించబోతోంది భారత్. తద్వారా భారత వాణిజ్య రంగాన్ని రక్షించుకోవాలని చూస్తోంది.

## వారం - వర్జ్యం

29-08-2025, శుక్రవారం
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం,
భాద్రపద మాసం, దక్షిణాయణం
వర్ష ఋతువు, శుక్లపక్షం
షష్ఠి రా.8.22
స్వాతి ఉ.11.38
వర్జ్యం : సా.5.56-7.44
దు.ఉ.8.25-9.15, 2) మ.12.35-1.25
రాహుకాలం - ఉ.10.30-12.00

## వార్తాఫలం

**మేషం:** ఆర్థిక లావాదేవీలకు సంబంధించిన పత్రాలపై సంతకాలు చేయనప్పుడు జాగ్రత్తలు పాటించండి.

**వృషభం:** కారణం లేని చికాకులు ఉంటాయి. ఆర్థికంగా పొదుపు పాటించలేకపోతారు.

**మిథునం:** నూతన వ్యక్తులు పరిచయమై మారు సహాయం అందిస్తారు. వాహనయోగం.

**కర్కాటకం :** చాకచక్యంగా వ్యవహరించి పనులు పూర్తిచేస్తారు. ఆర్థికపరిస్థితి అనుకూలం.

**సింహం:** ఇంటాబయటా మీదే పై చేయిగా నిలుస్తుంది. ఉద్యోగ యత్నాలు ఫలిస్తాయి.

**కన్య :** ఆస్తి విషయంలో నూతన ఒప్పందాలు కుదుర్చుకుంటారు. సోదరుల కలయిక.

**తుల :** నిదానమే ప్రధానమని నానుడిని గుర్తుపెట్టుకొని ఒకటి రెండుసార్లు ఆలోచించడం అన్నివిధాలా మంచిది.

**వృశ్చికం:** ముఖ్యమైన పనులు సకాలంలో పూర్తిచేస్తారు. వివాహయత్నాలు ఫలిస్తాయి.

**ధనుస్సు:** ఉద్యోగావకాశాలు లభిస్తాయి. బాకీలు వసూలవుతాయి. క్రయవిక్రయాలలో ప్రోత్సాహం.

**మకరం:** బంధువులనుండి ధన, వస్తు లాభాలు పొందుతారు. సేవా కార్యక్రమాలకు శ్రీకారంచుడతారు.

**కుంభం:** రాజకీయ, కళారంగాలలోని వారికి విదేశీపర్యటనలు ఉంటాయి. స్థలాలు కొనుగోలుచేస్తారు.

**మీనం :** భూముల క్రయవిక్రయాలలో లాభాలు పొందుతారు. మీ ప్రతిభకు గుర్తింపు లభిస్తుంది.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# ఎస్ఐపిబి ఆమోదం

>> దీనికి అనుగుణంగా అధికారులూ స్పందించాలని సీఎం అన్నారు.

**ఏపీలో ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమలదే ప్రధాన భూమిక..**

వ్యవసాయ ఆధారిత రాష్ట్రమైన ఏపీలో ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమలే కీలకమని.. వ్యవసాయ ఉత్పత్తులకు విలువ జోడింపుతో పాటు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ఇవి ప్రధాన భూమిక పోషిస్తాయని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. హార్టికల్చర్ హబ్ గా రాయలసీమతో పాటు రాష్ట్రవ్యాప్తంగా వివిధ ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమలకు పుష్కలంగా అవకాశాలున్నాయని అన్నారు. పెద్ద ఎత్తున పెట్టుబడులను ఆకర్షించేందుకు అధికారులు ప్రముఖ కంపెనీలతో సంప్రదింపులు చేయాలని సీఎం సూచించారు. చిత్తూరు, అన్నమయ్య తదితర జిల్లాల్లో స్థానికంగా ఉన్న మ్యాంగో ప్రాసెసింగ్ పరిశ్రమల వల్లే రైతులకు ఎక్కువ ఇబ్బంది లేకుండా చూడగలిగామని అన్నారు. పొరుగున తమిళనాడు, కర్ణాటకలలో ఈ తరహా ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమలు లేవన్నారు.

**బిజినెస్‌సెంటర్ల తరహాలో ఎంఎస్‌ఎంఇపార్కులతో ఎకోసిస్టం.**

రాష్ట్రంలోని అన్ని నియోజకవర్గాల్లోనూ ఎంఎస్ఎంఈ పార్కుల ఏర్పాటు పూర్తి కావాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. ఇప్పటికే ప్రారంభించిన ప్రాంతాల్లో మినహా మిగతా నియోజకవర్గాల్లో 3 నెలల్లో ఈ పార్కులు అందుబాటులోకి రావాలన్నారు. ఈ పారిశ్రామిక పార్కులన్నీ బిజినెస్ సెంటర్లలా చేసి.. ఒక ఎకో సిస్టంను ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి సూచించారు. రైతులు, భూయజమానుల్ని కూడా ఈ పారిశ్రామిక పార్కుల్లో భాగస్వాములను చేయాలని సీఎం స్పష్టం చేశారు. తద్వారా వారికి ఆదాయం వచ్చేలా చేయాలని అన్నారు. అలాగే రాష్ట్రంలో మెగా, మీడియం స్థాయిలో పారిశ్రామిక పార్కులను నియోజకవర్గాల వారీగా మ్యాపింగ్ చేయాలని ఆదేశించారు. ఈ పారిశ్రామిక పార్కులకు రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ లను అనుసంధానించటంతో పాటు వాటికి ప్రామాణిక మార్గదర్శకాలను నిర్దేశించాలన్నారు. పెట్టుబడుల ప్రోత్సాహక బోర్డు సమావేశంలో ఆర్టీఐహెచ్ ద్వారా జరిగే కార్యకలాపాలను సమీక్షించాలని సీఎం సూచించారు.

**10వ ఎస్ఐపిబి సమావేశంలో ఆమోదించిన ప్రాజెక్టులు..**

10వ ఎస్ఐపీబీ సమావేశంలో ఆమోదించిన ప్రాజెక్టులు. చిత్తూరు జిల్లాలో మథర్ డెయిరీ లిమిటెడ్ రూ.427 కోట్లు పెట్టుబడులు, 180 మందికి ఉద్యోగాలు,ఏసీఈ ఇంటర్నేషనల్ లిమిటెడ్ రూ.786 కోట్ల పెట్టుబడులు, 1000 మందికి ఉద్యోగాలు, అపోలో టైర్స్ రూ.1110 కోట్ల పెట్టుబడులు, 500 మందికి ఉద్యోగాలు,
తిరుపతిలో స్కైరూట్‌ఎరోస్పేస్ ప్రైవేట్ లిమిటెడ్ రూ.400 కోట్ల పెట్టుబడులు, 300 మందికి ఉద్యోగాలు, మడకశిలో హెచ్ఎఫ్‌సీఎల్ రూ.1197 కోట్ల పెట్టుబడులు, 870 మందికి ఉద్యోగాలు, అనకాపల్లిలో వరాహా ఆక్వా ఫార్మ్స్ రూ.32 కోట్ల పెట్టుబడులు, 3,500 మందికి ఉద్యోగాలు, జె.కుమార్ ఇన్‌ఫ్రా ప్రాజెక్ట్స్ లిమిటెడ్ రూ.237 కోట్ల పెట్టుబడులు, 5000 మందికి ఉద్యోగాలు, చిత్తూరులో అలీప్ సంస్థ, రూ.45 కోట్ల పెట్టుబడులు, 2,500 మందికి ఉద్యోగాలు, నెల్లూరులో ఇఫ్కో కిసాన్ సెజ్ రూ. 870 కోట్ల పెట్టుబడులు, 25,000 మందికి ఉద్యోగాలు, కృష్ణపట్నంలో ధీరూభాయ్ అంబానీ గ్రీన్‌టెక్‌పార్క్ రూ. 1843 కోట్ల పెట్టుబడులు, 19,000 ఉద్యోగాలు, భోగాపురంలో ఎన్.కామ్ వైజాగ్ హోటల్ రూ.178 కోట్ల పెట్టుబడులు, 250 మందికి ఉద్యోగాలు,అమరావతిలో మంజీరా హాస్పిటాలిటీ, రూ.276 కోట్ల పెట్టుబడులు, 225 మందికి ఉద్యోగాలు,మంత్రాలయంలో శ్రీ వెంకటేశ్వర లాడ్జి రూ.96 కోట్ల పెట్టుబడులు, 300 మందికి ఉద్యోగాలు, కొలిమిగుండ్ల, నంద్యాల జిల్లాలో సోలార్ ఎనర్జీ కార్పోరేషన్ ఆఫ్ ఇండియా (సెకీ) రూ.1500 కోట్ల పెట్టుబడులు, 950 మందికి ఉద్యోగాలు, రామగిరి, ముత్తవకుంట్ల, సత్యసాయి జిల్లా. సోలార్ ఎనర్జీ కార్పోరేషన్ ఆఫ్ ఇండియా రూ.800 కోట్లు, 200 మందికి ఉద్యోగాలు, అనంతపురంలో సెరెంటికా రెన్యూవబుల్స్ ఆఫ్ ఇండియా రూ.2000 కోట్ల పెట్టుబడులు, 320 మందికి ఉద్యోగాలు, .కర్నూలు.లో సెరెంటికా రెన్యూవబుల్స్ ఆఫ్ ఇండియా రూ.2,400 కోట్ల పెట్టుబడులు, 380 మందికి ఉద్యోగాలు, కడప. హెక్సా ఎనర్జీ బీహెచ్ ఫైవ్ ప్రైవేట్ లిమిటెడ్, రూ.1,200 కోట్ల పెట్టుబడులు, 400 మందికి ఉద్యోగాలు, శ్రీ సత్యసాయి జిలా రెఫెక్స్ సోలార్ ఎస్పీవీ ఫైవ్ లిమిటెడ్, రూ.480 కోట్ల పెట్టుబడులు, 345 మందికి ఉద్యోగాలు, అనంతపురంలో బ్రైట్ ఫ్యూచర్ పవర్ లిమిటెడ్, రూ.3,286 కోట్ల పెట్టుబడులు, 440 మందికి ఉద్యోగాలు, పాడేరులో నవయుగ ఇంజనీరింగ్ లిమిటెడ్, రూ.15,455 కోట్ల పెట్టుబడులు, 8,400 మందికి ఉద్యోగాలు, నాయుడుపేటలో . చింతా గ్రీన్ ఎనర్జీ లిమిటెడ్, రూ.15,050 కోట్ల పెట్టుబడులు, 8,400 మందికి ఉద్యోగాలు, కడప.,కుప్పంలో సిర్మా ఎస్జీఎస్ టెక్నాలజీ రూ.1595 కోట్ల పెట్టుబడులు, 2,170 మందికి ఉద్యోగాలు,,. హిందాల్కో ఇండస్ట్రీస్ లిమిటెడ్ రూ.586 కోట్ల పెట్టుబడులు, 613 మందికి ఉద్యోగాలు, బాలాజీ యాక్షన్ బిల్డ్ వెల్, రూ.485 కోట్ల పెట్టుబడులు, 500 ఉద్యోగాలు, అనకాపల్లి., అదాని విల్మర్ లిమిటెడ్, రూ. 578 కోట్లు, 285 మందికి ఉద్యోగాలు, నెల్లూరు జిల్లా.,. టైరోమెర్ టెక్నాలజీ లిమిటెడ్, రూ.85 కోట్ల పెట్టుబడులు, 120 మందికి ఉద్యోగాలు, చిత్తూరు.. ర్యామ్ శ్రీ బయో ప్రైవేట్ లిమిటెడ్, రూ. 356 కోట్ల పెట్టుబడులు, 600 ఉద్యోగాలు, కడప జిల్లా., శ్రీ సర్వారాయా షుగర్స్ లిమిటెడ్, రూ.161 కోట్ల పెట్టుబడులు, 189 మందికి ఉద్యోగాలు, కోనసీమ.30. పట్టాభి ఆగ్రోఫుడ్స్, రూ.408 కోట్ల పెట్టుబడులు, 500 మందికి ఉద్యోగాలు, కాకినాడ. ప్రాజెక్టులు ఉన్నాయి.

# రూ.4.9 కోట్ల ప్రోత్సాహకాలు

>> చంద్రబాబునాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్, క్రీడాశాఖ మంత్రి రాంప్రసాద్ రెడ్డికి క్రీడాకారుల తరుపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

కిదాంబి శ్రీకాంత్, సాత్విక్ సాయిరాజ్, ధీరజ్ బొమ్మదేవర, షేక్ జాఫ్రిన్, షేక్ సాధియా ఆల్మస్, ఎ.అజయ్ కుమార్ రెడ్డి, డి.గ్రీష్మ, ఎం.సాహితి వర్షిని, ఏ శివనాగిరెడ్డి, రాయుడు అరుణ్ కుమార్, ఎ.సాయిసంహితి, కె.మోహన్ కిరణ్ కుమార్, కె.నారాయణ, కె.సంధ్య, ఎమ్.సత్యవతి, వి.రావణి, డి.వెంకటేశ్వర్, రియాజ్ సాబూ, గంపా ఆదిత్య వరుణ్, వి.మోనిక, నాగ జ్ఞానదివ్య, మొదలగు వారు ఉన్నారు.

**'ఆడుదాం ఆంధ్రా' పేరుతో 125 కోట్లు దోచేశారు**

గత ఐదేళ్ళు వైకాపా హయంలో క్రీడలను విస్మరించారని, ఆడుదాం ఆంధ్రా...పేరుతో రూ.125 కోట్లు దోచేశారని శాఫ్ చైర్మన్ రవినాయుడు ఆరోపించారు. ఆ నిధులు ఒక జిల్లాకు ఇస్తే చక్కటి మౌలిక సదుపాయాలు వచ్చేవన్నారు.విశాఖలో వీఎంఆర్‌డీఏతో కలిసి క్రీడా సౌకర్యాలు కల్పిస్తున్నట్లు చెప్పారు.కరణం మల్లేశ్వరి సహకారంతో విశాఖలో వెయిట్ లిఫ్టింగ్ అకాడమీ ఏర్పాటు చేయాలని యోచిస్తున్నట్లు తెలిపారు. 2029 నేషనల్ గేమ్స్‌కు మన రాష్ట్రం ఆతిథ్యం ఇచ్చేలా బిడ్ వేస్తున్నామని,2027లో పారా అథ్లెట్ పోటీలకు విశాఖ ఆతిథ్యమిచ్చేలా ప్రయత్నాలు చేస్తున్నామన్నారు. క్రీడలకు 3 శాతం రిజర్వేషన్ అమలు చేస్తున్నామని తెలిపారు. ప్రో కబడ్డీని ప్రోత్సహిస్తున్నామన్నారు.

# తెరిపిలేని జడివాన

>> వాగులు,వంకల నుంచి భారీ వర్ష నీరు ఉపనదులకు చేరుతుంది.దాంతో కీసర దగ్గర కంచెల గ్రామ శివారుల్లోనికి వరద నీరు చేరింది.భారీగా పంట నష్టం చేరింది,65వ జాతీయ రహదారికి దిగువ పంట చేలన్ని నీట మునిగాయి.పునాస పంటలు పూర్తి నాశనమయ్యాయి,పెసర,కంది,మొక్కజొన్నకు భారీ నష్టం వాటిల్లింది.ఇక మున్నేరు,.వైరా కలిసే ప్రాంతంలో దాములూరు వద్ద క్యాజ్‌వే పూర్తిగా వరద నీటిలో మునిగింది.దాంతో ఎన్టీఆర్ జిల్లాకు తెలంగాణాకు చెందిన మధిర తదితర ప్రాంతాలకు రాకపోకలు బంద్ అయ్యాయి.నందిగామ శివారులో జాతీమరహదారి అనుసంధాన కాసరబాద రోడ్డులో చందాపురం వద్ద,అటు రామన్నపేట రోడ్డులో అడవి రావుల పాడు వద్ద క్యాజ్‌వేలు నీట మునిగాయి.దీంతో ఈ దారుల్లో రాకపోకలు నిలిచిపోయాయి.గురువారం ఉదయానికి కుడా వరద తగ్గుముఖం పట్టలేదు. విజయవాడలో ఉదయం నుంచి వర్షం కురుస్తోంది. భారీ వర్షం కాకపోయినా ఎడతెరిపి లేకుండా కురుస్తుండటం వల్ల జనజీవనం అస్తవ్యస్తంగా మారింది. లోతట్టు ప్రాంతాలు జలమయం అయ్యాయి. బెంజ్ సర్కిల్, నిర్మలా సెంటర్, ఆటోనగర్ 100 అడుగుల సెంటర్, విద్యాధరపురం ప్రాంతాల్లో రోడ్లు కాలువల్లా మారాయి. వాహనదారులు తీవ్ర ఇబ్బంది పడుతున్నారు. విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు లోతట్టు ప్రాంతాల్లో నిల్వ ఉన్న నీటిని ఎప్పటికప్పుడు తోడేస్తున్నారు. ఎడతెరిపిలేకుండా కురుస్తున్న వర్షాలకు ప్రకాశం బ్యారేజీలో వరద ప్రవాహం మరింత పెరిగే అవకాశం ఉందని అధికారులు హెచ్చరిస్తున్నారు. వర్షం కారణంగా వినాయక ఉత్సవాల నిర్వాహణకు ఆటంకం ఏర్పడింది. ఉమ్మడి గుంటూరు జిల్లా వ్యాప్తంగా విస్తారంగా వర్షాలు కురుస్తున్నాయి. ఎడతెరిపి లేని వర్షం కారణంగా లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. వినాయక చవితి పండుగ నిర్వహణకు కూడా ఇబ్బందులు తప్పటం లేదు. అల్లూరి జిల్లాలో కురుస్తున్న వర్షాలకు వాగులు, వంకలు పొంగి ప్రవహిస్తున్నాయి. కొన్నిచోట్ల కొండచరియలు విరిగిపడటంతో రాకపోకలు స్తంభించాయి. పెదబయలు మండలం గిన్నెలకోట పంచాయతీ ఇనుపతీగల వద్ద కొండచరియ విరిగిపడింది. అదృష్టవశాత్తు గ్రామానికి కొద్ది దూరంలో పడటంతో ప్రాణ నష్టం తప్పింది. కొండచరియలు విరిగి పడటం వల్ల గిన్నెలకొట్ట -ఇనుపతీగల మధ్య రాకపోకలు నిలిచిపోయాయి. హుకుంపేట మండల కేంద్రంలో ఓ భారీ వృక్షం పాఠశాలపై పడింది. సెలవు రోజు కావడంతో ప్రమాదం తప్పింది. మారేడుమిల్లి మండలం బొడ్లంక వద్ద పెల్లిరేవు వాగు ఉధృతంగా ప్రవహిస్తోంది. దాదాపు 40 గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి. పెదబయలు మండలం కిమిడిపల్లి పంచాయతీ వద్ద గేదెగడ్డ పొంగి ప్రవహిస్తోంది. అనకాపల్లి జిల్లాలోని జీ కొత్తపల్లి తురువోలు మార్గంలో మిరాస గడ్డపై వంతెన కూలిపోయింది. కురుస్తున్న వర్షాలకు మిరాస గెడ్డలో వరద నీరు ఉధృతంగా ప్రవహిస్తుంది. దీంతో ఒకవైపు వంతెన వరద ఉధృతికి కోతకు గురైంది. ఆ తర్వాత వంతెన ఒక్కసారిగా కూలిపోయింది. వంతెన కూలిపోవడంతో ప్రజల రాకపోకలతో పాటు పొలాలకు, పశువుల పాకలకు వెళ్లడానికి రైతులకు పూర్తిగా రాకపోకలు నిలిచిపోయాయి. శ్రీశైలంలో స్థిరంగా వరద ప్రవాహం: శ్రీశైలం జలాశయానికి వరద ప్రవాహం స్థిరంగా కొనసాగుతుండటంతో మరో 2 గేట్లు ఎత్తారు. ప్రస్తుతం 8 గేట్ల ద్వారా నాగార్జున సాగర్ కు నీటిని విడుదల చేస్తున్నారు. శ్రీశైలం ప్రాజెక్టులో 2,84,436 క్యూసెక్కులు చేరుతోంది. శ్రీశైలం నుంచి 3,09,806 క్యూసెక్కులు విడుదల చేస్తున్నారు. పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటరీ నుంచి 30,000 క్యూసెక్కులు, ఎడమ గట్టు విద్యుత్ కేంద్రం నుంచి 35,315 క్యూసెక్కులు, కుడిగట్టు విద్యుత్ కేంద్రం నుంచి 26,867 క్యూసెక్కులు విడుదల చేస్తున్నారు. 8 స్పిల్ వే గేట్లను 10 అడుగులు ఎత్తి 2,17,624 క్యూసెక్కుల నీటిని నాగార్జునసాగర్‌కు విడుదల చేస్తున్నారు. శ్రీశైలం పూర్తి స్థాయి నీటి మట్టం 885 అడుగులు కాగా ప్రస్తుతం 883.10 అడుగులకు చేరింది. ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటి నిల్వ సామర్థ్యం 215.80 టీఎంసీలు కాగా ప్రస్తుతం 205.22 టీఎంసీలుగా కొనసాగుతోంది. అంబేద్కర్ కోనసీమ జిల్లా వ్యాప్తంగా భారీగా వర్షాలు కురుస్తున్నాయి. ఆలానే జిల్లాలోని పలు ప్రాంతాల్లో ఎడతెరిపిల్లిని వర్షాల కారణంగా జనజీవనానికి ఆటంకం ఏర్పడింది. చవితి ఉత్సవాలు వర్షాల్లో జరుపుకుంటున్నారు. వర్షాలు నేపథ్యంలో అమలాపురం కలెక్టరేట్‌తో సహా అమలాపురం, రామచంద్రపురం కొత్తపేట రెవెన్యూ డివిజన్ కార్యాలయాల్లో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేశారు.ఒడిశా తీరానికి ఆనుకుని వాయువ్య బంగాళాఖాతంలో తీవ్రఅల్పపీడనం కేంద్రీకృతమై ఉందని విపత్తుల నిర్వహణ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ ప్రఖర్ జైన్ పేర్కొన్నారు. ఇది రాబోయే 24 గంటల్లో పశ్చిమవాయువ్య దిశగా ఒడిశా వైపు నెమ్మదిగా కదిలే అవకాశం ఉందని తెలిపారు.దీని ప్రభావంతో రేపు ..రాష్ట్రంలో అక్కడక్కడ మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం.. ఉందన్నారు. తీరం వెంబడి గంటకు 4060కిమీ వేగంతో ఈదురుగాలులు వీచే అవకాశం ఉందని, మత్స్యకారులు వేటకు వెళ్ళారాదని హెచ్చరించారు. అల్లూరి సీతారామరాజు, ఏలూరు, ఎన్టీఆర్ జిల్లాల్లో అక్కడక్కడ ..మోస్తరు నుంచి భారీ వర్షాలు.. కురిసే అవకాశం ఉందన్నారు. సాయంత్రం 5 గంటల నాటికి మన్యం జిల్లా సీతంపేటలో 77మిమీ, కోనసీమ జిల్లా మలికిపురంలో 74.5మిమీ, భీమవరంలో 67.5మిమీ, విజయవాడ పశ్చిమలో 62.5మిమీ, విజయవాడ సెంట్రల్ లో 62మిమీ చొప్పున అధిక వర్షపాతం నమోదైందని ప్రఖర్ జైన్ వెల్లడించారు.ఎగువ,మనరాష్ట్రంలో కురుస్తున్న భారీవర్షాలతో వివిధ ప్రాజెక్టుల్లోని నీటిని దిగువకు విడుదల చేస్తున్నందున కృష్ణా, గోదావరి, తుంగభద్ర నదీ పరివాహక లోతట్టు ప్రాంతప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు... పొంగిపొర్లే నదులు, కాలువలు,వాగులు దాటే ప్రయత్నం/స్నానాలు చేయడం లాంటివి చేయరాదన్నారు. ..వినాయక నిమజ్జనాల్లో నదులు/కాలువల వద్ద హెచ్చరిక బోర్డులను పాటిస్తూ అధికారులకు సహకరించాలని.. విపత్తుల నిర్వహణ సంస్థ ఎండీ ప్రఖర్ జైన్ విజ్ఞప్తి చేశారు. వినాయక మండపాల నిర్వాహకులు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు..బెజవాడ ప్రకాశం బ్యారేజీ వద్ద వరద కొనసాగుతున్నది మధ్యాహ్నంలోపు మొదటి ప్రమాద హెచ్చరిక జారీ చేసారు,.ప్రస్తుత ఇన్ ఫ్లో, ఔట్ ఫ్లో 3.62 లక్షల క్యూసెక్కులుగా ఉంది. దీంతో ప్రభావిత జిల్లా అధికార యంత్రాంగం అప్రమత్తమైంది. కృష్ణానది పరివాహక ప్రాంత ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఎన్టీఆర్ జిల్లా కలెక్టరు డాక్టర్ లక్ష్మీశ హెచ్చరించారు.



విశాఖలో భారీ వర్షానికి రోడ్డుపై పడిపోయిన చెట్టు



విజయవాడలో దూండీ మహాగణపతి విగ్రహాన్ని దర్శించుకున్న అనంతరం ప్రసంగిస్తున్న సిఎం చంద్రబాబు

## గణనాథుని ఆశీస్సులతో రాష్ట్రం
# సుభిక్షంగా ఉండాలి

**అందరిలో ఐక్యాతా భావాన్ని పెంచే పండుగ వినాయక చవితి.**

**రూ.30 కోట్లతో గణేశ్ మండపాలకు ఉచితంగా విద్యుత్ ఇస్తున్నాం: సిఎం చంద్రబాబు**

**విజయవాడలో దూండీ మహాగణపతి విగ్రహాన్ని దర్శించుకున్న సిఎం**

**విజయవాడ, ఆగస్టు 28, ప్రభాతవార్త ప్రతినిధి:** విఘ్నేశ్వరుని దివ్య ఆశీస్సులతో రాష్ట్ర ప్రజలంతా సుఖ సంతోషాలతో, రాష్ట్ర సుభిక్షంగా ఉండాలని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆకాంక్షించారు. ఏపీ అభివృద్ధికి ఎలాంటి ఆటంకాలు రాకుండా చూడాలని గణపతిని ప్రార్ధించానని చెప్పారు. విజయవాడ సితార సెంటర్‌లో దూండీ గణేశ్ సేవా సమితి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన 72 అడుగుల దూండీ మహాగణపతిని ముఖ్యమంత్రి చంద్రబాబు దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ... దేశంలో ప్రజలంతా ఘనంగా జరుపుకునే అతిపెద్ద పండుగ వినాయకచవితి అని అన్నారు. గణేష్ చతుర్థి అంటే తనకు చాలా ఇష్టమని, చిన్నతనం నుంచి ఈ పండుగను బాగా చేసుకునే వాళ్లమని అన్నారు. దూండీ గణేశ్ సేవా సమితి నిర్వహించినట్టే తాము ఉత్సవాలను ఘనంగా నిర్వహించే వారమని సీఎం అన్నారు.. రాష్ట్రంలో గణేష్ మండపాలకు ఉచిత విద్యుత్ ఇస్తున్నామన్నారు.గత ప్రభుత్వంలో గణేశ్ ఉత్సవాలు చేసుకోవాలంటే అన్నీ విఘ్నాలే. పండుగ చేసుకోవాలన్నా, మైక్ పెట్టాలన్నా సవాలక్ష ఆంక్షలు పెట్టారు. కానీ మన ప్రజా ప్రభుత్వంలో అలాంటి ఇబ్బందులు లేకుండా గణేశ్ మండపాలను ఉచిత విద్యుత్ అందిస్తున్నాం. దీనివల్ల ప్రభుత్వంపై రూ.30 కోట్ల భారం పడుతుంది. అయినప్పటికీ భక్తుల సౌలభ్యం కోసం ఉచిత విద్యుత్ అందిస్తున్నామని అన్నారు.

# కరిగిపోతున్న ఉత్తరాది

>> కొండచరియలు విరిగిపడటంతో మృతులసంఖ్య వరదల కారణంగా 11 మంది చనిపోయారు.23 మంది గాయపడ్డారు జమ్ములో అయితే ఒక్కరోజులోనే 368 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదయి 70 ఏళ్ల రికార్డులుబ్రేక్‌చేసింది. తావినది వంతెన కూలిపోవడంతో ఈ ప్రభావం జమ్మునగరంలో మరింతగా ఉంది. నదిలో ప్రవహిస్తున్న నీటి ఉధృతి కారణంగా వంతెన ఒక్కసారిగా కూలిపోయింది. చీనాబ్, తావి, జీలం, బసంతర్ వంటి నదులు పొంగి ప్రవహిస్తున్నాయి. మాధోపూర్ వంతెనపైకి నీరుచేరడంతో రాకపోకలు నిలిచిపోయాయి. పంజాబ్‌లో సాధారణం కంటే 1200శాతం వర్షపాతం ఎక్కువ నమోదయింది.

హరియాణాలో 700శాతం ఎక్కువ. హిమాచల్‌లో 550శాతం ఎక్కువ వర్షపాతం నమోదయింది. మరో రెండుమూడురోజులుఈ వర్షాలు తప్పవని వాతావరణశాఖ హెచ్చరించింది. ఇక చండీగఢ్ కులు మనాలి జాతీయ రహదారిలో పలుచోట్ల రోడ్లు పైకి కొండచరియలు విరిగిపడ్డాయి. 50 కిలోమీటర్లమేర ట్రాఫిక్ స్తంభించిపోయింది. రూ.50 కోట్ల విలువైన యాపిల్ పండ్ల వాహనాల్లో ముగిగిపోతుండటంతో కుళ్లిపోతున్నాయని వ్యాపారులు, రైతులు వాపోతున్నారు.



# వినాయకచవితి పూజల్లో జగన్

**విజయవాడ. ఆగస్టు28,ప్రభాత వార్తప్రతి నిధి:**వైసిపి అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్మోహనరెడ్డి వినాయకచవితి పూజల్లో పాల్గొన్నారు.వైసిపి కేంద్ర కార్యాలయంలో నిన్న వినాయక చవితి వేడుకలు ఘనంగా జరిగాయి. పార్టీ అధినేత, వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి లంబోదరుడి తొలి పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. విఘ్నేషుడికి హారతి ఇచ్చి.. తీర్థప్రసాదాలు స్వీకరించారు. వైఎస్ జగన్ షెడ్యూల్ ప్రకారం.. బుధవారం ఉదయం విజయవాడ రాణిగారితోట వద్ద జరిగే వినాయక పూజలో ఆయన పాల్గొనాల్సి ఉంది. అయితే భారీ వర్షాల కారణంగా ఆ పర్యటన రద్దు అయ్యింది. దీంతో తాడేపల్లి ఆఫీసులో జరిగే పూజలోనే ఆయన పాల్గొన్నారు. ఈ వేడుకలకు ఎమ్మెల్సీలు లేళ్ల అప్పిరెడ్డి, తలశిల రఘురామ్, మాజీ మంత్రి వెల్లంపల్లి శ్రీనివాస్, దేవినేని అవినాష్ సహా పార్టీ నేతలు హాజరయ్యారు.

# హోదాను అడ్డుపెట్టుకుని రాజకీయాలు చేస్తున్న బిఆర్‌నాయుడు

## - వైసిపి నేత భూమన విమర్శలు

**తిరుపతి,ఆగస్టు 28 ప్రభాతవార్తప్రతినిధి:** క్విడ్‌ప్రో క్రింద బిఆర్‌నాయుడుకి టిటిడి ఛైర్మన్ పదవి వచ్చిందని, ఆ హోదాను అడ్డుపెట్టుకుని రాజకీయాలు చేస్తున్నారని వైసిపి ఉమ్మడిచిత్తూరుజిల్లా అధ్యక్షుడు ,టిటిడి మాజీ ఛైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి ఆరోపించారు. వైసిపి నేతలపై నిరంతరం దూషణలకు దిగుతున్నారని అన్నారు. ఈ పదవి శాశ్వతం కాదనే విషయం బిఆర్‌నాయుడు గుర్తుంచుకోవాలని తెలిపారు. గురువారం ఉదయం పద్మావతిపురంలో భూమన మీడియాతో మాట్లాడారు.తప్పుడు ప్రచారాలకు బ్రాండ్ అంబాసిడర్‌గా ఆయన మారాడన్నారు. నాపైచేసే ఆరోపణలకు సిబిఐ విచారణకైనా సిద్ధమని కరుణాకర్‌రెడ్డి సవాల్ మరోసారి సవాల్ విసిరారు. టిటిడి భూములను పర్యాటకశాఖకు ఎందుకు బదలాయిస్తున్నారని ప్రశ్నించారు. అత్యంత విలువైన భూములను ఎందుకు ఇస్తున్నారన్నారు. నా ప్రశ్నలకు బిఆర్‌నాయుడు నుండి సమాధానాలు రాలేదన్నారు.

# రాష్ట్రంలో వర్షాలు.. అధికారులు క్షేత్రస్థాయిలో అందుబాటులో ఉండాలి : హోం మంత్రి అనిత

**విజయవాడ,ఆగస్టు 28,ప్రభాతవార్త ప్రతినిధి:** బంగాళాఖాతంలో అల్పపీడనంతో ఏపీ వ్యాప్తంగా పలు చోట్ల వర్షాలు కురుస్తున్నాయి. ఈ నేపథ్యంలో అధికారులతో హోంమంత్రి అనిత సమీక్ష నిర్వహించారు. వివిధ జిల్లాల కలెక్టర్లతో ఆమె ఫోన్లలో మాట్లాడారు. జిల్లాల్లో కంట్రోల్ రూమ్స్ ఏర్పాటు చేయాలని మంత్రి ఆదేశించారు. కృష్ణా పరివాహకంతో పాటు లోతట్టు ప్రాంత ప్రజలను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేయాలన్నారు అధికారులు క్షేత్రస్థాయిలో అందుబాటులో ఉండాలన్నారు. సహాయక చర్యలకు ఎన్డీఆర్ఎఫ్,ఎస్టీఆర్ఎఫ్ బృందాను సిద్ధంగా ఉంచాలని మంత్రి ఆదేశించారు. ప్రమాదకర హోర్డింగులు,కూలిన చెట్లను వెంటనే తొలగించాలన్నారు.

# గోవిందుని వార్షిక బ్రహ్మోత్సవాలు



**ప్రభాతవార్తప్రతినిధి-తిరుమల:** కలియుగ వైకుంఠం తిరుమలగిరులు వడ్డీకాసుల శ్రీవేంకటేశ్వరస్వామి సాలకట్ల వార్షిక బ్రహ్మోత్సవాలకు సిద్ధమవుతోంది. ఈ ఏడాది జరగనున్న సాలకట్ల వార్షిక బ్రహ్మోత్సవాల కార్యాచరణను తిరుమల తిరుపతి దేవస్థానం ఖరారుచేసింది. ఈ ఏడాది ఒక బ్రహ్మోత్సవం మాత్రమే నిర్వహిస్తారు. వాహనసేవలను ఆలయమాఢవీధుల్లో నిర్వహించేందుకు అన్ని రకాల ఏర్పాట్లు చేయడంపై, భక్తులకు ఇబ్బంది లేకుండా వాహనసేవలవీక్షణకు సౌకర్యాల కల్పనపై అన్నమయ్యభవనంలో ఇప్పటికే టిటిడి ఇఒ శ్యామలరావు, అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి జిల్లా యంత్రాంగంతో కీలక సమావేశం నిర్వహించారు. ఆపదమొక్కులవాడు ..దేవ దేవుడు తిరుమలేశుని ఆలయంలో ఈ ఏడాది సెప్టెంబర్ 24వతేదీ నుంచి అక్టోబర్ 2వరకు సాలకట్ల వార్షిక బ్రహ్మోత్సవాలు నిర్వహించేందుకు ముహూర్తం ఖరారుచేసినట్లు తెలిపారు. బ్రహ్మోత్సవాల నిర్వహణ విషయంలో గత అనుభవాలను దృష్టిలో ఉంచుకుని జిల్లా యంత్రాంగంతో సమన్వయం చేసుకుని బ్రహ్మోత్సవాలను వైభవంగా విజయవంతంగా నిర్వహించే ఏర్పాట్లు చేపడుతామన్నారు. ఈ ఏడాది కూడా పెద్దసంఖ్యలో భక్తులు విచ్చేసే అవకాశముందని, ఇందుకు అనుగుణంగా పటిష్టంగా ఏర్పాట్లుచేయాలని అధికారులను ఆదేశించారు. బ్రహ్మోత్సవాల సమయంలో ప్రత్యేక దర్శనాలు వృద్ధులు, దివ్యాంగులు,చంటిపిల్లల తల్లిదండ్రులకు దర్శనాలు రద్దుచేయడం జరుగుతుంది. బ్రహ్మోత్సవాల్లో గరుడసేవకు భక్తులు అశేష సంఖ్యలో విచ్చేసే అవకాశం ఉండటంతో విస్తృతంగా ఏర్పాట్లు చేపడతారు. సామాన్య భక్తులకు ఎక్కువగా దర్శనసమయం కల్పించేందుకు ఆ తొమ్మిదిరోజులు బ్రేక్ దర్శనాలు రద్దుచశారు. ప్రోటోకాల్ విఐపిలకు మాత్రమే బ్రేక్ దర్శనాలు మంజూరుచేస్తారు. ఈ ఏడాది సెప్టెంబర్‌లో మొదలయ్యే తిరుమలేశుని సాలకట్ల బ్రహ్మోత్సవాలకు తొలిరోజు సెప్టెంబర్ 24వతేదీన ధ్వజా రోహణం రోజునే రాష్ట్ర ముఖ్యమంత్రి నారాచంద్రబాబు నాయుడు రాష్ట్రప్రభుత్వం తరపున పట్టు వస్త్రాలు సమర్పిస్తారు. బ్రహ్మోత్సవాల్లో సెప్టెంబర్ 24వతేదీ రాత్రి తొలివాహనంగా పెద్దశేషవాహనం, సెప్టెంబర్ 28 గరుడసేవ, 31న స్వర్ణరథం, 1వతేదీ రథోత్సవం, 2న చక్రస్నానం జరుగుతాయి. పోలీసులతో సమన్వయం చేసుకుని పటిష్టమైన భద్రత కల్పించేలా చూడనున్నారు. బ్రహ్మోత్సవాల సమయంలో తిరుమలలో మాఢవీధుల్లో ప్రత్యేక గ్యాలరీలు ఏర్పాటుచేసి ,భక్తులకు అసౌకర్యం కలగకుండా చూస్తారు.

> - సెప్టెంబర్ 24న ధ్వజారోహణం
> - తొలిరోజే ముఖ్యమంత్రి పట్టువస్త్రాలు

# సీనియర్ మహిళా ఐఎఎస్‌పై భూమన విమర్శలు మంచిదికాదు

## - రాజశేఖర్‌రెడ్డి, వైసిపి వల్ల ఆమె నష్టపోయింది - తిరుపతిలో డాక్టర్ చింతామోహన్



**తిరుపతి,ఆగస్టు 28 ప్రభాతవార్తప్రతినిధి:** ఎంతో అనుభవం, పరిజ్ఞానం ఉన్న సీనియర్ మహిళ ఐఎఎస్ అధికారిణిపై వ్యక్తిగత ఆరోపణలు, విమర్శలు చేయడం భూమనకు మంచిదికాదని కాంగ్రెస్ పార్టీ మాజీ కేంద్రమంత్రి డాక్టర్ చింతామోహన్ అన్నారు. ఆయన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు. ఆమె గతంలో వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ప్రభుత్వంలో ఓ శాఖకు కార్యదర్శిగా పనిచేసిన సమయంలో వైఎస్ ఎక్కడ సంతకం పెట్టమంటే అక్కడ పెట్టడంతో జైలుకెళ్ళి మీ వల్ల నష్టపోయిందని చింతా తీవ్రంగా దుయ్యబట్టారు. ఆమె కులాంతర వివాహం చేసుకున్న గొప్ప ఐఎఎస్ అధికారిణి అన్నారు. గురువారం ఉదయం టిటిడి పరిపాలన భవనం వద్ద ఆయన నిరసన తెలిపారు. ఈ సందర్భంగా చింతా మాట్లాడుతూ ఐదేళ్ళు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా పనిచేయాల్సిన ఆమె ఎంతో విలువైన అవకాశం కోల్పోయిందన్నారు. ఆమెపై వచ్చిన ఆరోపణలను ఖండిస్తు న్నానన్నారు. టిటిడిలో పనిచేస్తున్న అర్చకులు, ఉద్యోగులకు అలిపిరి వద్ద ఒక్కొక్కరికి ఐదు సెంట్లు స్థలం ఇవ్వాలని 39సార్లు నిరసన తెలిపితే టిటిడి అధికారులు,కూటమి ప్రభుత్వం పట్టించుకోలేదన్నారు. సిఎం చంద్రబాబు నాయుడు ఆకాశంలో తిరుగుతున్నాడని, భూమిపై ఉన్న మేము ఆయనకు కనిపించడంలేదన్నారు. చంద్రబాబునాయుడు మమ్మల్ని కాస్త చూడవయ్యా అంటూ వ్యంగ్యంగా వ్యాఖ్యలు చేశారు. రాష్ట్రంలోని ప్రతి ఊరిలో విమానాశ్రయాలు, సీపోర్టులు కడుతానని అంటున్నావని, తిరుపతిలో ఏం కడతావని చింతా ప్రశ్నించారు. అలిపిరి జూపార్కు రోడ్డులో ముంతాజ్‌కుగానీ, పర్యాటకశాఖకు గానీ భూమి ఇవ్వొద్దని, టిటిడి ఉద్యోగులకు ఇంటి స్థలం ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. మున్సిపాల్టీలో పనిచేసే పారిశుధ్య కార్మికులకు 20వేలు ఇస్తున్నారని, రుయా ఆస్పత్రిలో పనిచేసే పారిశుధ్యకార్మికులకు ఈనెల నుండి 18,600 రూపాయలు ఇచ్చేందుకు అగ్రిమెంట్ జరిగిందన్నారు. టిటిడిలో పనిచేస్తున్న పారిశుధ్యకార్మికులకు 11,600 రూపాయలు ఇస్తున్నారని, ప్రతినెలా 18,600 రూపాయలువేతనం ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు.

రాష్ట్రప్రభుత్వం వెంటనే స్పందించి ఈ సమస్యలను పరిష్కరించాలని చింతామోహన్ కోరారు.

# త్వరితగతిన భూసేకరణను చేపట్టాలి

## కలెక్టర్ ఆనంద్ ఆదేశం



**నెల్లూరు కలెక్టరేట్, ఆగస్టు 28, ప్రభాతవార్త :**జిల్లాలో అవసరమైన భూసేకరణను త్వరితగతిన చేపట్టాలని సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ ఓ. ఆనంద్ ఆదేశించారు. గురువారం కలెక్టరేట్‌లోని తిక్కన ప్రాంగణంలో ల్యాండ్ ఎక్విజేషన్పై సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నడికుడి శ్రీకాళహస్తి బ్రాడ్ గేజ్ నిర్మాణానికి సంబంధించి భూసేకరణ వివరాలు అడిగి తెలుసుకున్నారు. అలాగే భూమిని ఇచ్చిన వారికి నష్టపరిహారం వెంటనే చెల్లించాలని ఆయన సూచించారు. రైలు ఓవర్ బ్రిడ్జిలు రైలు అండర్ బ్రిడ్జిలు ఏర్పాటుకు సంబంధించి పనులు వేగవంతం చేయాలన్నారు. బుచ్చి దగదర్తి రోడ్లు భవనాల శాఖ ఆధ్వర్యంలో రోడ్డు ఏర్పాటు, గిలకపాడు, వీరయ్యపాలెంలో మంచినీటి పైపులైను అదే విధంగా వినుమురులో మంచినీటి పైపులేని ఏర్పాటుపై సమీక్షించారు. ఇండస్ట్రియల్ హబ్ ఏర్పాటుపై వివరాలు అడిగి తెలుసుకున్నారు.

బద్వేలు నుంచి నెల్లూరు వర కు ఫేస్ వన్, ఫేస్ టు కింద నేషనల్ హైవే ఏర్పాటుకు సంబంధించి భూ సేకరణ తదితర అంశాలను చర్చించారు. అవసరమైన చోట అటవీ శాఖ అనుమతులు తీసుకోవాలని ఆయన తెలిపారు.

ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ కే. కార్తీక్, కందుకూరు సబ్ కలెక్టర్ హిమ వంశీ, రెవిన్యూ డివిజన్ అధికారులు పావని, అనూష వంశీకృష్ణ డిఐఈపిసి మెంబర్ భక్తవత్సలం తదితరులు పాల్గొన్నారు.

# తిరుమల సమాచారం

## ఆధ్యాత్మిక భావనతోనే స్వీయనియంత్రణ, క్రమశిక్షణ అలవడుతుంది :మహారాష్ట్ర గవర్నర్ రాధాకృష్ణన్



**తిరుమల,ఆగస్టు 28 ప్రభాతవార్తప్రతినిధి:** ఆధ్యాత్మికతతో ఉన్నతమైన విలువలు పెంపొందుతాయని, ఆధ్యాత్మిక భావన తోనే స్వీయనియంత్రణ, క్రమశిక్షణ అలవడుతుందని మహారాష్ట్రగవర్నర్, ఎన్డీయే ఉపరాష్ట్రపతి అభ్యర్థి సిపి రాధాకృష్ణన్ తెలిపారు. కలియుగ ప్రత్యక్షదైవం తిరుమల శ్రీవేంకటేశ్వర స్వామి దర్శనంతో మనసు ఆధ్యాత్మికం వైపు మరింతగా దారిచూపుతుందన్నారు. స్వామివారి దర్శనం సకల శుభాలు కలుగజేస్తుందని ఆయన ప్రగాఢవిశ్వాసం వ్యక్తం చేశారు. రెండురోజుల తిరుమల పర్యటనలో భాగంగా గురువారం ఉదయం నైవేద్య విరామ సమయంలో ఆలయంలోనికి చేరుకున్నారు. టిటిడి ఛైర్మన్ బిఆర్‌నాయుడు, అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి, ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం, అర్చకులు స్వాగతం పలికారు. ఆలయంలోపల తొలుత ధ్వజస్తంభానికి నమస్కరించారు. ఆనందనిలయంలోనికి చేరుకుని శ్రీవారిని దర్శించుకున్నారు. కానుకలు సమర్పించారు. రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. అనంతరం టిటిడి ఛైర్మన్ బిఆర్ నాయుడు శేషవస్త్రంతో సత్కరించి, స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు. ఆయన వెంట రాష్ట్రమంత్రి పి.నారాయణ, టిటిడి బోర్డు సభ్యులు జి.భానుప్రకాశ్‌రెడ్డి, సి.దివాకర్‌రెడ్డి, పనబాకలక్ష్మి, పి.రామమూర్తి, రాజశేఖరగౌడ్, బిజెపి తిరుపతి జిల్లా అధ్యక్షుడు సామంచి శ్రీనివాస్, టిటిడి సివిఎస్ఒ మురళీకృష్ణ తదితరులు ఉన్నారు. కాగా బుధవారం సాయంత్రం రాధాకృష్ణన్ శ్రీవారి ఉత్సవమూర్తులు మలయప్పస్వామి ఊరేగింపులో పాల్గొని స్వయంగా పల్లకీని మోశారు. పుష్కరిణి హారతిని వీక్షించారు.

## అందరికీ శుభాలు కలగాలి : ప్రముఖులు



**తిరుమల,ఆగస్ట్ 28ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవమ్ ఏడుకొండల వేంకటేశ్వరస్వామి ఆశీస్సులతో ప్రజలందరికీ శుభాలు కలగాలని, సుఖ సంతోషాలతో ఉండాలని దేవుని ప్రార్థించినట్లు మాజీకేంద్రమంత్రి, పిఎంకె పార్టీ అధినేత అన్బుమణి రాంధాస్ తెలిపారు. గురువారం ఉదయం ఆయన తిరుమలకు చేరుకున్నారు. ఉదయం విఐపి బ్రేక్‌లో వేంకటేశ్వరస్వామిని దర్శించుకున్నారు. టిటిడి ఆలయ అధికారులు దర్శనం చేయించి స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు. రాందాస్ వెంట ఏపిరాష్ట్ర మంత్రి కొల్లురవీంద్ర, చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్, చిత్తూరుజిల్లా టిడిపి పార్లమెంట్ అధ్యక్షుడు సిఆర్‌రాజన్ తదితరులు ఉన్నారు.

## ఏడుకొండలస్వామికి యరవాడ పట్టుపంచలు



**తిరుమల,ఆగస్టు 28 ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగ వైకుంఠవాసుడు తిరుమల ఏడుకొండల వేంకటేశ్వర స్వామికి అనాదిగా గద్వాల్ యరవాడ పట్టుపంచలు సమర్పించే భాగ్యం కలగడం దేవుని పట్ల ఉన్న విశ్వాసం మరింత రెట్టింపవుతుందని గద్వాల్ సంస్థానం యువరాజు కృష్ణ ఆర్ భూపాల్ తెలిపారు. దేవదేవుని సాలకట్ల వార్షిక బ్రహ్మోత్సవాల ముందు ఆనవాయితీగా ఏటా గద్వాల్ యరవాట పట్టుపంచలు తీసుకువచ్చి సమర్పించడం సాంప్రదాయంగా వస్తోందన్నారు. గద్వాల్ సంస్థానం ,తిరుమల ఆలయం మధ్య అనుబంధం చాలాకాలం నుండి వారసత్వంగా వస్తోందన్నారు. శతాబ్ధాల కాలంనుండి గద్వాల్ సంస్థానం స్థాపకుల పాలనలో యరవాడ జోడు పంచల జతను శ్రీవారికి బహుమానంగా పంపతున్నట్లు తెలిపారు. ఈవిశిష్ట వారసత్వాన్ని కొనసాగించడంలో మా సంస్థానం కార్మికుల బృందం సహకారం మరవలేనిదన్నారు. తిరుమలలో మన సాంస్కృతిక, ఆధ్యాత్మిక బంధాన్ని గౌరవించడమేగాక గద్వాల్ నేతకార్మికుల కళాత్మకత ,అంకితభావాన్ని మరింత తెలియజేసే అవకాశం కలుగుతుందన్నారు. మా నేత కార్మికులను ప్రోత్సహించడం, వారిని శక్తివంతంచేయడం లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. వారిలో ఆనందం చూడటమే ప్రత్యేకమైన వారసత్వాన్ని కాపాడటానికి సహాయం చేస్తామన్నారు. శ్రీవారికి యరవాడ పట్టుపంచలు తీసుకుని గురువారం ఉదయం తిరుమలకు వచ్చిన గద్వాల్ సంస్థానం యువరాజు కృష్ణ ఆర్ భూపాల్,కార్మిక నేతలతో కలసి ఆలయంలోనికి చేరుకున్నారు. యరవాడ పంచలను ఆలయ అధికారులకు అందజేశారు. వీటిని శ్రీవేంకటేశ్వరస్వామి మూలవిరాట్టుకు అలంకరిస్తారు. ఉదయం వీళ్ళు శ్రీవారిని దర్శించుకున్నారు. ఆలయ అధికారులు స్వామివారి దర్శనం చేయించి తీర్థప్రసాదాలు అందజేశారు.

# సోమశిల, కండలేరు జలాశయాల్లో 100 టిఎంసిల నీటి నిల్వలు

## - మొదటి, రెండు పంటలకు పుష్కలంగా నీరు ఇచ్చాం - నదుల అనుసంధానానికి సిఎం బృహత్తర ప్రణాళిక: మంత్రి ఆనం రామనారాయణరెడ్డి

**నెల్లూరు, ఆగష్టు28, ప్రభాతవార్త:** జిల్లాలో ఎన్నడూ లేని విధంగా రెండో పంటకు నీళ్లు ఇచ్చిన తర్వాత కూడా సుమారు 100 టీఎంసీల నీరు నిల్వ ఉండడం నెల్లూరు జిల్లా సాగునీటి రంగంలో ఒక నూతన అధ్యాయమని రాష్ట్ర దేవాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి అన్నారు. గురువారం ఉదయం నెల్లూరు సంతపేటలోని క్యాంపు కార్యాలయంలో జిల్లాలోని జలాశయాల్లో నీటి నిల్వల పరిస్థితిపై మంత్రి పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి ఆనం మాట్లాడుతూ ప్రస్తుతం జిల్లాలోని ప్రధాన జలాశయాలైన సోమశిల, కండలేరు జలాశయాల్లో సుమారు 90నుంచి 100 టీఎంసీల సమృద్ధి నీటి నిల్వలతో కళకళలాడుతున్నాయని చెప్పారు. ఇది రైతాంగానికి జిల్లా ప్రజలకు శుభపరిణామమన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తొలి సంవత్సరంలో చేపట్టిన సమర్థవంతమైన సాగునీటి నిర్వహణ వలన నేడు జిల్లాలో సమృద్ధిగా నీటి నిల్వలు అందుబాటులో ఉన్నట్లు మంత్రి వివరించారు. దాదాపు ఉమ్మడి నెల్లూరు జిల్లాతో పాటు సత్యవేడు, శ్రీకాళహస్తిని కలుపుకొని మొదటి పంటకు దాదాపు ఆరు లక్షల ఎకరాలకు నీళ్లిచ్చినట్లు చెప్పారు. సోమశిల, తెలుగుగంగ ప్రాజెక్టుల్లో మొదటి పంట తరువాత కూడా రెండవ పంటకు నీళ్లు అందించినా ఇంకా మిగులు నీళ్లు ఉన్నాయన్నారు. ఉమ్మడి నెల్లూరు జిల్లా సత్యవేడు శ్రీకాళహస్తి కలిపి రెండో పంటకు ఐదు లక్షల 24 వేల ఎకరాలకు , ఒక్క నెల్లూరు జిల్లాలో దాదాపు నాలుగు లక్షల ఎకరాలకు రెండో పంటకు నీళ్ల ఇచ్చినట్లు చెప్పారు. రెండో పంట చివరి దశకు వచ్చిందన్న మంత్రి, మరో 20 రోజుల్లో వరి కోతలు మొదలవుతున్నాయని చెప్పారు. సోమశిల జలాశయంలో 59 టీఎంసీలు, కండలేరు, తెలుగు గంగలో 35 టీఎంసీల నీళ్ల నిల్వ ఉన్నట్లు చెప్పారు. ఒక్క చుక్క నీరు కూడా వృధా కాకుండా, ప్రతి పంటకు నీరు అందించడమే ప్రధాన లక్ష్యంగా తమ ప్రభుత్వం పని చేస్తుందని చెప్పారు. రైతన్నలు కూడా ప్రతి నీటి చుక్కను ఉపయోగించుకోవాలి గాని అనవసరంగా వృధా చేయకూడదని మంత్రి విజ్ఞప్తి చేశారు.


# విద్యుత్ సిబ్బంది అప్రమత్తంగా ఉండాలి : మంత్రి గొట్టిపాటి

**విజయవాడ,ఆగస్టు28,ప్రభాతవార్తప్రతినిధి:** వర్షాల్లో ప్రజలకు విద్యుత్తు సరఫరా ఇబ్బంది లేకుండా అన్ని ముందస్తు చర్యలు చేపట్టాలని గొట్టిపాటి రవికుమార్ మంత్రి ఆదేశించారు.విద్యుత్ అధికారులతో ఆ శాఖ మంత్రి టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. వర్షాలతో విద్యుత్ సమస్యలు ఎక్కడెక్కడ తలెత్తాయని ఆయన ఆరా తీశారు. ప్రజలకు ఇబ్బంది లేకుండా అన్ని ముందస్తు చర్యలు చేపట్టాలని మంత్రి ఆదేశించారు.

ఒకటి రెండు చోట్ల మినహా పెద్ద ఇబ్బందులు తలెత్తలేదని అధికారులు ఆయనకు తెలిపారు. ఉత్తరాంధ్రలో నీటి ప్రవాహం అధికంగా ఉన్న ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేసి తగిన జాగ్రత్త చర్యలు తీసుకుంటున్నట్లు వెల్లడించారు.

విద్యుత్ ప్రమాదాలు తలెత్తకుండా ప్రజల్ని అప్రమత్తం చేయాలని అధికారులకు గొట్టిపాటి సూచించారు.

వినాయక విగ్రహాల తరలింపు సమయం లోనూ సిబ్బంది అప్రత్తంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని మంత్రి ఆదేశించారు.




# భక్తుడి సూచనలతోనే అరవింద్ కంటి ఆస్పత్రిలో నేత్రదానం కేంద్రం

## - టిటిడి ఇఒ శ్యామలరావు

**తిరుపతి,ఆగస్టు 28 ప్రభాతవార్తప్రతినిధి:** ధార్మికసంస్థ టిటిడికి ఓ భక్తుడు "డయల్ యువర్ ఇఒ"కార్యక్రమంలో చేసిన అమూల్యమైన సూచనలతోనే తిరుపతిలోని ఎస్వీ అరవింద్ కంటి ఆస్పత్రిలో నేత్రదానం కేంద్రం ప్రారంభించడం జరిగిందని టిటిడి ఇఒ జె.శ్యామలరావు తెలిపారు. ఈ ఆస్పత్రిలో 80శాతం కంటి సమస్యలకు అత్యల్ప ఖర్చుతో ఆధునిక వైద్యసేవలు అందిస్తున్నారని, హార్వర్డ్ బిజినెస్ స్కూల్ (హెచ్‌బిఎస్)అధ్యయనాలు కూడా అరవింద్ నేత్రాస్పత్రిని సామాజిక ఆరోగ్యసేవల్లో ఆదర్శంగా గుర్తించిందన్నారు. గురువారం ఉదయం అరవింద్‌కంటి ఆస్పత్రిలో నేత్రదాన కేంద్రాన్ని టిటిడి ఇఒ శ్యామలరావు ప్రారంభించారు.ఈ సందర్భంగా ఇఒ మాట్లాడుతూ శ్రీవారి భక్తులు,ప్రజలు స్వచ్ఛందంగా నేత్రదానం చేసి ఎంతోమందికి కొత్తజీవితాన్ని అందించాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా అరవింద్ ఆస్పత్రి ప్రత్యేక హెల్ప్ లైన్ నంబర్ 9398358828ను విడుదల చేశారు. జాతీయ అంధత్వనివారణ కార్యక్రమంలో భాగంగా ఆగస్టు 25నుండి సెప్టెంబర్ 8వరకు 40వ జాతీయ నేత్రదాన పక్షోత్సవాలు ఎస్వీ అరవింద్ కంటి ఆస్పత్రిలో జరుగుతున్నాయన్నారు. శరీరంలోని అన్ని ఇంద్రియాలలో కంటికి ఉన్న ప్రాధాన్యత అత్యంత ఉత్కృష్టమైనదనిఅన్నారు. 2019లో సిఎం చంద్రబాబునాయుడు దూరదృష్టితో శ్రీవేంకటేశ్వరస్వామి పాదాల చెంత ఆరు ఎకరాల విస్తీర్ణంలో తిరుపతి నగరంలో ఈ సుప్రసిద్ధ కంటి ఆస్పత్రి ప్రారంభించబడినదని గుర్తుచేశారు. మనదేశంలో కంటి మార్పిడి(కార్నియల్ ట్రాన్స్‌ప్లాంటేషన్)కోసం కనీసం ఒక లక్షకళ్ళు అవసరం ఉంటే కేవలం 25వేల కళ్ళే అందుబాటులో ఉన్నాయని తెలిపారు.

**GREATER VISAKHAPATNAM MUNICIPAL CORPORATION**
**VISAKHAPATNAM**

**Engineering Section /SE (Works-II) / EE (Works-IV)**
**EXPRESSION OF INTEREST**

**Provide services to GVMC for a proposed "Provide Services to GVMC for the proposed "Study Tour for Hon'ble Ward Members on Developmental Activities taken up under Swachh Bharath Mission / Smart City** at Urban Local bodies Jaipur, Jodhpur, Jaisalmeer and Udaipur for a period of 8 days and 7 nights.

The documents containing terms & conditions may be downloaded from website of Further details at **http://www.apeprocurement.gov.in (Tender ID : 839798)**

Further details at **Superintending Engineer**, GVMC Main Office, Visakhapatnam, e-mail : **eegvmcpw3@gmail.com,**
**Cell No : 7729995941.**
For COMMISSIONER (GVMC)

**ANDHRA PRADESH CAPITAL REGION DEVELOPMENT AUTHORITY**
**Lenin Center, Governerpet, Vijayawada - 520002 (A.P.)**

**E Procurement Short Tender Notice**

**NIT No. 75/MAU61/736/2025-LEG-MAU61, Dated: 26.08.2025**
Name of Work : Tenders are Invited for Empanelment of Legal Firms for a Period of Two Years

**NIT No. 80/Proc/MAU61-USI0HB(BG)/10/2025-HB-Part (1), Dated: 26.08.2025**
Name of Work : RFP for Selection of an Agency for Conceptualization, Installation and Operation of Experience Centre @ APCRDA Project Office, Amaravati

The bid can be downloaded on AP e-procurement portal from **28.08.2025 to 06.09.2025 up to 14.00 Hrs.** Due date for submission of Bid is **06.09.2025 up to 15.00 Hrs,** Technical bid opening **06.09.2025 @16.00Hrs.** For further details Please refer to **www.apeprocurement.gov.in and www.crda.ap.gov.in.**

**E Procurement Tender Notice**

**NIT No. 19/MAU61-USI0HB(OTH)/367/2025-HB Dt.28.08.2025.**
Name of Work: "Providing Un-Skilled workers for attending the services of cleaning and dusting the case records, placing in serial, making them available to the posting section and also other works in the High Court of Andhra Pradesh, Nelapadu, Amaravati for a period of 1 Year"– Estimate Cost **Rs.3,41,26,000/-**

The bid can be downloaded on AP e-procurement portal from **29.08.2025 to 12.09.2025 up to 14.00 Hrs.** Due date for submission of Bid **12.09.2025 up to 15.00 Hrs,** Technical bid opening **12.09.2025 @16.00 Hrs.** For further details please refer to **www.apeprocurement.gov.in and www.crda.ap.gov.in**

**E Procurement short Tender Notice (Third Call)**

**NIT No. 12/MAU61-USI0HB(BG)/7/2025-IFR2/3rd call Dt.26.08.2025.**
Name of Work: "Providing Comprehensive Annual Maintenance Contract to Daikin make Air Conditioning Units Installed in the buildings of the High Court (Main building and Annexe building) of Andhra Pradesh, Nelapadu, Amaravati,for the period of 1 Year"– Estimate Cost **Rs.79,50,000/-**

The bid can be downloaded on AP e-procurement portal from **29.08.2025 to 02.09.2025 up to 14.00 Hrs.** Due date for submission of Bid **02.09.2025 up to 15.00 Hrs,** Technical bid opening **02.09.2025 @16.00Hrs.** For further details please refer to **www.apeprocurement.gov.in and www.crda.ap.gov.in**

**Sd/- Commissioner, APCRDA, Vijayawada.**

వార్త

నీ తోటి మనుషులతో నీవే ఎక్కువ తెలివైనవాడిగా, ఎక్కువ చదువుకున్నవాడిగా ఎప్పుడూ ప్రదర్శించుకు.

-రోజర్

# విస్తరిస్తున్న వికృత క్రీడ!

ర్యాగింగ్‌ను నిరోధించేందుకు చట్టాలు చేసి,కఠిన చర్యలు తీసుకుంటున్నామని పాలక పెద్దలు ఎంతగా చెప్తున్నా వాటిని పూర్తిగా నిరోధించలేక పోతున్నాయి. తాత్కాలికంగా తగ్గినట్లు కన్పించినా ఈ రాక్షస క్రీడకు శాశ్వతంగా మంగళం పాడలేకపోతున్నారు. ఈ ర్యాగింగ్‌లతో బాధిత విద్యార్థులు కొన్ని సందర్భాల్లో ఆత్మహత్యలకు పాల్పడిన సంఘటనలు కూడా ఉన్నాయి. అలాంటి సమయంలో అధికారులు చేసే హడావుడి అంతా ఇంతా కాదు. ఆ తర్వాత యధావిధిగానే మరిచిపోతున్నారు. ఫలితంగా ఈ ర్యాగింగ్ పైకి తగ్గినట్లు కన్పించినా చాపకింద నీరులా విస్తరిస్తూనేఉంది. చాలా మంది విద్యార్థులు ఈ ర్యాగింగ్‌లతో తీవ్ర ఇబ్బందులు, అవమానాలు ఎదుర్కొన్నా భయపడి బయటకు చెప్పలేకపోతున్నారు. కొన్ని కాలేజీల్లో యాజమాన్యాలకు తెలిసినా చర్యలు తీసుకోలేని నిస్సహాయక పరిస్థితుల్లో ఉన్నారు. బాధిత విద్యార్థులు ధైర్యం చేసి తల్లిదండ్రులకు చెప్పి పోలీసులకు ఫిర్యాదు చేసినప్పుడు మాత్రమే ఇవి వెలుగు చూస్తున్నాయి. తాజాగా నిజామాబాద్ జిల్లాలో జూనియర్‌పై ఐదుగురు సీనియర్లు,ర్యాగింగ్ చేసిన ఉదంతం వెలుగు చూసింది. అర్థరాత్రి వైద్యకళాశాల హాస్టల్‌కు పిలిపించి ఆ విద్యార్థిని బెదరించి ర్యాగింగ్ చేశారు. భయభ్రాంతులకు గురైన ఆ విద్యార్థి నిజామాబాద్ పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేశారు. సంఘటన వెలుగు చూడడంతో కళాశాల ప్రిన్సిపల్ ఆధ్వర్యంలో యాంటీ ర్యాగింగ్ కమిటీ సోమవారం విచారణ జరిపి పోలీసు నివేదిక ఆధారంగా ఐదుగురు సీనియర్ విద్యార్థులపై ఆరు నెలల పాటు సస్పెన్షన్ విధించింది. వారికి కళాశాల హాస్టల్ సదుపాయాన్ని శాశ్వతంగా రద్దు చేస్తున్నట్లు ప్రకటించారు. వాస్తవంగా ప్రతి కాలేజీలోనూ ఈ ర్యాగింగ్ నిరోధించేందుకు కమిటీలను ప్రభుత్వం ఏర్పాటు చేసింది. పటిష్టమైన నిఘా వేసి ర్యాగింగ్ జరగకముందే పసిగట్టి చర్యలు తీసుకోవాల్సిన కమిటీలు బాధితులు పోలీసు స్టేషన్‌కు వెళ్లిన తర్వాత కానీ చర్యలకు ఉపక్రమించలేకపోతున్నారు. అంతకుముందు గతంలో నల్గొండ జిల్లాలో జరిగిన సంఘటన కూడా ఇందుకు అద్దం పడుతున్నది. పోలీసులకు ఫిర్యాదు చేసిన తర్వాతనే ఆ సంఘటన కూడా వెలుగు చూసింది. తనను గదిలోకి పిలిపించి దాదాపు రెండుగంటలకుపైగా మోకాళ్లపై కూర్చోబెట్టి బట్టలు విప్పించి సెల్‌ఫోన్‌లో వీడియో తీశారని, గుండు గీసేందుకు కూడా ప్రయత్నించారని బాధిత విద్యార్థి ఆరోపించాడు. వాష్‌రూమ్ పేరుతో సీనియర్ల నుండి తప్పించుకొని జరిగిన అవమానాన్ని తన తండ్రికి ఫోన్ ద్వారా చెప్పడంతో ఆయన పోలీసులకు సమాచారం అందించడంతో వారు వచ్చి కాపాడినట్లు ఆ విద్యార్థి పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నాడు. ఆలస్యంగా స్పందించిన పాలకపెద్దలు విచారణకు ఆదేశించి కారకులైన ఆరుగురు విద్యార్థులను యేడాదిపాటు కాలేజీ నుంచి సస్పెండ్ చేసినట్లు ప్రకటించారు.వారికి శాశ్వతంగా హాస్టల్‌లో వసతి ఇవ్వకూడదని కూడా నిర్ణయించారు. ఇలాంటి సంఘటనలు జరుగుతున్నప్పుడు కేసులు నమోదు చేయడం కొంతమేరకు చర్యలు తీసుకుంటున్నందువల్లనే ర్యాగింగ్ తగ్గుముఖం పట్టిన మాట వాస్తవమే కావొచ్చు. కానీ ఇది పూర్తిగా సమిసిపోలేదు. కొత్తగా అడుగుపెట్టిన వారికి బెరుకు, భయం పోగొట్టి పరిచయం చేసుకునే వినోద కార్యక్రమం కొందరి విద్యార్థుల కారణంగాప్రాణాంతక వికృతకేళిగా మారిపోయింది. ఎన్నో వ్యయప్రయాసలకు ఓర్చి ఇంటర్మీడియేట్ విద్యను పూర్తి చేసుకొనిఎంతో భవిష్యత్‌ను ఊహించుకుంటూ ప్రొఫెషనల్ కాలేజీల్లో అడుగుపెట్టే విద్యార్థులు ఎదురయ్యే అవమానాలు భరించలేక కొందరు తమలోతాము కుమిలిపోతుండగా మరి కొందరు అర్థాంతరంగా ఏకంగా ప్రాణాలు తీసుకుంటున్నారు. అశ్లీలసాహిత్యం,నీలిచిత్రాలు,మత్తుపదార్థాలు,మద్యం, ఇతర బలహీనతలు కూడా ఈ సంస్కృతిని మరింతగా రెచ్చగొడుతున్నాయి. పాశ్చాత్య సంస్కృతి విషవలయంలో చిక్కుకొని ఆలోచనారహితంగా వీరుచేస్తున్న ఈ ర్యాగింగ్‌ను సున్నిత మనస్కులు తట్టుకోలేకపోతున్నారు. ఈ ర్యాగింగ్ క్రీడకు వెరసి కొందరు ఏకంగా విద్యాభ్యాసానికే స్వస్తి చెప్పిన సంఘటనలు కూడా ఉన్నాయి. మొత్తం మీద రాష్ట్రంలోనేకాక దేశవ్యాప్తంగా ఈ ర్యాగింగ్ శృతిమించడంతో ఉన్నతస్థాయిలో ఆనాడే చర్చలు జరిగాయి. దీన్ని ఆపకపోతే మరిన్ని పసిప్రాణాలు బలయ్యే ప్రమాదం ఉందని సర్వత్రా ఆందోళన వ్యక్తమైంది. ఈ దశలో కేంద్ర మానవ వనరుల అభివృద్ధి మంత్రిత్వశాఖ కలిగించుకొని ర్యాగింగ్ నిరోధక చర్యలు చేపట్టాల్సిందిగా ప్రొఫెషనల్ విద్యాసంస్థలకు, విద్యాలయాలకు లేఖలురాసింది. ఆ మేరకు 1997లో అప్పటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సమగ్రమైన చట్టానికి రూపకల్పన చేసింది. 1997 మార్చి 18న రాష్ట్ర శాసనసభ ఆమోదించిన ర్యాగింగ్ చట్టం ప్రకారం వేధింపులకు గురిచేస్తే తీవ్రమైన శిక్షలు ఖరారు చేశారు.అయినా ఈ రాక్షసక్రీడ చాపకింద నీరులా కొనసాగుతూనే ఉన్నది. ప్రాణసమానంగా పెంచుకున్న తమ బిడ్డ కళ్లముందే చదువు సంస్కారం ఉందనుకున్న కొందరు వింతపశువుల వికృత చేష్టలకు బలైపోతే ఆ గర్భశోకం వర్ణనాతీతం. ముఖ్యంగా ర్యాగింగ్ చేసేటప్పుడు ప్రత్యక్ష సాక్షులు ఉండే అవకాశం లేదు. ఉన్నా వారు న్యాయస్థానాల ముందుకు వచ్చి సాక్ష్యాలు చెప్పడానికి ఇష్టపడరు. అందువల్ల కోర్టుల్లో రుజువు కాదనే ధైర్యంతో ఇలాంటి చర్యలకు ఒడిగడుతున్నారు. ఈ విషయంలో పాలకపెద్దలు న్యాయనిపుణులతో మరింత లోతుగా చర్చించి చట్టానికి మరింత పదును పెట్టాలి. ఈ జాడ్యం విద్యార్థుల జీవితాలను కబళించకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలి.


# బీటలు వారుతున్న తెలుగు భాషా వైభవం

**తెలుగు భాష కేవలం మాట్లాడుకోవడానికే తప్పమరే ఇతర అవసరాలకు పనికి రాకుండాపోవడానికి మనం మన భాషపట్ల ప్రదర్శిస్తున్న నిర్లక్ష్యమే కారణమవుతున్న సంగతిని విస్మ రించరాదు. మన దేశంలోనే కాకుండా ప్రపంచంలోని పలు దేశాల్లో మాతృభాషలు అంతరించిపోతున్నాయి. భారత దేశంలో జాతీయ భాష హిందీతో పాటు పలు ప్రాంతీయ భాషలు మనుగడలో ఉన్నాయి. అయితే ఆంగ్ల భాషపట్ల మక్కువతో పలు ప్రాంతీయ భాషలు తిరస్కరణకు గురౌతున్నాయి.శతాబ్దాల చరిత్రగల చక్కనైన తెలుగు భాష ఆంగ్ల భాషా వికాసంతో వెలవెలబోతున్నది. తెలుగు భాష మాట్లాడడం తెలుగు వారికి నామోషీగా మారడం దురదృష్టకరం. అందమైన అక్షరాలతో, మల్లెతీగలా మనసుకు హత్తుకుని, అల్లుకుపోయే మృదు మధురమైన తెలుగు భాషా పరిమళాన్ని ఆస్వాదించలేకపోవడం దురదృష్టకరం. తెలుగు భాష మన మాతృభాష అని చెప్పుకోవడంలోనే తెలుగు వారి గౌరవం వికసిస్తుంది. ఈ సత్యాన్ని మరచి, మన భాషను మనమే చిన్నబుచ్చడం, అవహేళన చేయడం కుసంస్కారం.**




సుంకవల్లి సత్తిరాజు

ప్రజల మధ్య సంబంధాలు నెలకొల్పడానికి, వారి సంస్కృతీ సాంప్రదాయాలను, ఆచార వ్యవహారాలను అవగతం చేసుకోవడానికి అవసరమైన భావ వ్యక్తీకరణకు వినియోగించే అర్థవంతమైన మాధ్యమాన్ని 'భాష' అని నిర్వచించవచ్చు. భాషలు వివిధ దేశాల,ప్రాంతాల ప్రజల చరిత్రను, గుర్తింపును విశ్వవ్యాప్తం చేస్తాయి. తమ చరిత్రను విస్తరింపచేయడానికి,వివిధ ప్రాంతాల ప్రజలతో సాన్నిహిత్యం పెంపొందించుకోవడానికి,తమ వారసత్వ ఔన్నత్యాన్ని ప్రపంచం నలుదిశలకు చాటి చెప్పడానికి ప్రతీ భాషకు లిపి అవసరం. లిపి లేని భాషలను గ్రంథస్థం చేయలేము కనుక, కాలక్రమంలో అలాంటి భాషలు కనుమరుగుకాక తప్పదు. దురదృష్టవశాత్తూ ప్రపంచంలో అతికొద్ది భాషలు మాత్రమే ప్రజలు విరివిగా ఉపయోగిస్తున్నారు. ఆంగ్లం, మాండరిన్ చైనీస్,హిందీ,స్పానిష్,ఫ్రెంచ్ వంటి భాషలు ప్రపంచంలో అధికసంఖ్యాక ప్రజలు మాట్లాడుతున్నారు. భారత దేశంలో వివిధ ప్రాంతాల్లో భిన్నమైన భాషలు మాట్లాడే ప్రజలున్నారు. అయితే ఆంగ్లభాష ప్రపంచాన్ని శాసిస్తున్న వర్తమాన పరిస్థితుల నేపథ్యంలో భారత దేశంలో కూడా పలు ప్రాంతీయ భాషలు అంతరించిపోయే ప్రమాదం ఏర్పడింది. అందులో తెలుగు భాష ఒకటి. తెలుగుభాష రాయడం నేటితరం ఇప్పటికే మరచిపోయింది. తెలుగు భాష మాట్లాడంలో కూడా ఆంగ్ల భాషను మిళితం చేస్తున్నారు. పర భాషా సంగమంతో మిశ్రమంగా మారిన తెలుగు భాష తన స్వచ్ఛతను కోల్పోతున్నది.ఆంగ్లం మాట్లాడితేనే తమ స్థాయి పెరుగుతుందనే మూర్ఖ భావజాలం వ్యాపించడం దురదృష్టకరం. తెలుగు మాట్లాడే వ్యక్తులు కూడా తెలుగు భాష పట్ల అయిష్టత ప్రదర్శించడం ఆంగ్ల భాషకు అగ్రతాంబూలమివ్వడం దేనికి సంకేతం? మారుతున్న కాలానికనుగుణంగా ఆంగ్లాన్ని నేర్చుకోవడం తప్పని సరి. విద్యా, ఉద్యోగ సంబంధిత వ్యవహారాల్లో ఆంగ్ల భాష ప్రాధాన్యతను విస్మరించలేం. అయితే ఇంట్లో కూడా ఆంగ్ల భాషలోనే మాట్లాడుకోవడం, తమ పిల్లలు కూడా ఆంగ్లంలో మాట్లాడితే ఆనందపరవశులు కావడం మరీ విడ్డూరం. నగరాల్లోనే కాదు కుగ్రామాల్లో కూడా తెలుగు భాషా వికాసం మోడు వారిపోతున్న విషయం తెలుగు భాషాప్రియులకు ఆశనిపాతం. ఆంగ్ల భాషా వ్యామోహం అమృతతుల్యమైన, అత్యంత అర్థవంతమైన తెలుగు భాషను క్షీణింప చేయడం బాధాకరం. అందమైన అక్షరాల పొందికతో అత్యద్భుతంగా రూపకల్పన చేయబడ్డ రమణీయమైన ప్రాచీన భాషతెలుగు. క్రీ.పూ 400 సంవత్సరాల క్రితమే తెలుగు భాష మనుగడలో ఉన్నట్టుగా అనేక శిలాశాసనాలు తేటతెల్లం చేస్తున్నాయి. తెలుగు భాషలో ఎన్నో మండలికాలు,యాసలు ఉన్నాయి. ప్రపంచవ్యాప్తంగా వేలాది భాషలు సజీవంగా ఉన్నప్పటికీ, కేవలం కొన్ని వందల భాషలకు మాత్రమే లిపి ఉన్నది. ఎన్నో భాషలు అంతరించిపోయాయి. మరెన్నో భాషలు కేవలం మాట్లాడుకోవడానికి మాత్రమే ఉపయోగపడుతూ, లిపి లేకుండా పోయాయి. ఇంకొన్ని భాషలు అంతరించడానికి అతి దగ్గరలో ఉన్నాయి.మన భారతదేశంవిభిన్న భాషలకు నిలయం. భాషా వైవిధ్యంగల భారతీయ సమాజంలో కొన్ని రాష్ట్రాల్లోని భాషలు వాటికున్న ప్రాచీన చారిత్రక నేపథ్యం ఆధారంగా ప్రాచీన హోదా సంపాదించాయి. అందులో తెలుగు భాష ఒకటి. తెలుగు భాషకు ప్రాచీన హోదా దక్కడంలో ఆలస్యమైనా తుదకు ఆ మైలు రాయిని కూడా అధిగమించి,అనుకున్న లక్ష్యం సాధించడంలో సఫలీకృతమైనది. తెలుగు ప్రజలు వేర్వేరు ప్రాంతాల్లో నివసిస్తున్నప్పటికీ, వేర్వేరు యాసల్లోభాషను వినియోగిస్తూ, భావాన్ని వ్యక్తీకరిస్తున్నప్పటికీ, వారంతా తెలుగు భాష మాట్లాడే




ప్రజలే. ప్రాంతాలు వేరైనా తెలుగు వారంతా ఒక్కటే. తెలుగు భాషకున్న వైభవం చరిత్ర చాటి చెబుతున్నది. త్రిలింగ అనే పదం నుండి 'తెలుగు' ఏర్పడిందని పరిశోధకుల అంచనా. కొన్ని ప్రాచీన గ్రంథాల్లో తెలుగు పదాలు ఉన్నట్టు అంచనా. శాతవాహనులకు ముందునుంచే తెలుగు ఉనికిలో ఉందని, కృష్ణ,గోదావరి నదీ పరివాహక ప్రాంతాల్లో నివసించే ప్రజలు తెలుగు మాట్లాడే వారని కొంతమంది అభిప్రాయం. 11వ శతాబ్ధంలో తెలుగు ముద్రితమైనదని కొందరు, తెలుగు భాష 2400 సంవత్సరాల క్రిందటే అస్థిత్వంలో ఉందని మరికొందరు చెబుతారు. ఏది ఏమైనప్పటికీ తెలుగు భాషకు అత్యంత ప్రాచీన చరిత్ర, వైభవం ఉన్న మాట వాస్తవం. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లో అధికార భాషగా చెలామణీ అవుతూ, హిందీ,బెంగాలీ వంటి భాషల సరసన ఒకటి కంటే ఎక్కువ ప్రాంతాల్లో మాట్లాడే భాషగా తెలుగు భాష ప్రాచుర్యంలోకి వచ్చింది. ఇతర దేశాల్లోని తెలుగు వారు తెలుగును గౌరవిస్తుంటే, తెలుగునేలపై తెలుగు అపహాస్యానికి గురౌతున్నది. తెలుగు మాట్లాడడం నేరమన్న భావన ప్రబలడం హాస్యాస్పదం. మాతృభాషను గౌరవించడం మన కర్తవ్యం. తెలుగు భాషా పరిరక్షణ ప్రతీ తెలుగు వాడి బాధ్యత. తెలుగుదనాన్ని ఆస్వాదించకుండా కేవలం ఆంగ్లాన్ని నెత్తిన పెట్టుకుని ఆరాధించడం భావ దారిద్ర్యం అనక తప్పదు. భారతదేశం గుర్తించిన ఆరు ప్రాచీన భాషల్లో తెలుగు కూడా ఒకటి. కన్నడ, ఒడియా, మలయాళం, సంస్కృతం వంటి భాషలతో పాటు తెలుగు అత్యంత ప్రాచీన భాషగా గుర్తింపబడింది. రాబోవు కొద్ది కాలంలో మన దేశంలో హిందీ, మళయాళం, తమిళం, బెంగాలీ వంటి కొద్దిభాషలు మాత్రమే మిగులుతాయి.తెలుగు భాష కేవలం మాట్లాడుకోవడానికే తప్పమరే ఇతర అవసరాలకు పనికి రాకుండాపోవడానికి మనం మన భాష పట్ల ప్రదర్శిస్తున్న నిర్లక్ష్యమే కారణమవుతున్న సంగతిని విస్మరించరాదు. మన దేశంలోనే కాకుండా ప్రపంచంలోని పలు దేశాల్లో మాతృభాషలు అంతరించిపోతున్నాయి. భారత దేశంలో జాతీయ భాష హిందీతో పాటు పలు ప్రాంతీయ భాషలు మనుగడలో ఉన్నాయి. అయితే ఆంగ్ల భాష పట్ల మక్కువతో పలు ప్రాంతీయ భాషలు తిరస్కరణకు గురౌతున్నాయి.శతాబ్ధాల చరిత్రగల చక్కనైన తెలుగు భాష ఆంగ్ల భాషా వికాసంతో వెలవెలబోతున్నది. తెలుగు భాష మాట్లాడడం తెలుగు వారికి నామోషీగా మారడం దురదృష్టకరం. అందమైన అక్షరాలతో, మల్లెతీగలా మనసుకు హత్తుకుని, అల్లుకుపోయే మృదు మధురమైన తెలుగు భాషా పరిమళాన్ని ఆస్వాదించలేకపోవడం దురదృష్టకరం. తెలుగు భాష మన మాతృభాష అని చెప్పుకోవడంలోనే తెలుగు వారి గౌరవం వికసిస్తుంది. ఈ సత్యాన్ని మరచి, మన భాషను మనమే చిన్న బుచ్చడం,అవహేళన చేయడం కుసంస్కారం. తెలుగు భాష చాలా ప్రాచీనమైనదైనప్పటికీ తెలుగులో పురాణైతిహాసాలు ,పాఠ్యాంశాలు గ్రాంథిక భాషలో లిఖించడం వలన అవి సామాన్య జనవాహినికి చదవడానికి కష్టసాధ్యంగా ఉండేవి. కవివర్యులకు, రచయితలకు మాత్రమే గ్రాంథిక భాష సౌలభ్యంగా ఉండేది. ఇలాంటి అర్థం కాని సంస్కృత పదాలతో, పద్యాలతో కొరకరాని కొయ్యగామారి, తెలుగు జనాలకు దూరమోతున్న తెలుగును సామాన్యులకు, విద్యార్థులకు అర్థవంతమైన పద్ధతిలోవ్యవహారిక శైలిలో రూపొందించి, తెలుగుభాషను తెలుగు హృదయాలకు చేరువ చేయాలన్న తపనతో విశేష కృషి చేసిన గిడుగురామ్మూర్తి తెలుగు భాషాభిమానులకు అత్యంత ప్రీతిపాత్రుడు.'గిడుగు' తెలుగు వ్యావహారిక భాషోద్యమం తెలుగు భాషకు గొడుగు పట్టింది. తెలుగు ప్రజలకు చేరువైనది. గ్రామీణ నేపథ్యం గల తెలుగు జనాలకు సైతం తెలుగు వ్యావహారిక భాష అమృతతుల్యంలా అగుపించింది. తెలుగు భాషను వ్యావహారిక శైలిలో తెలుగు ప్రజలకు చేరువకావడానికి గిడుగు వేంకట రామ్మూర్తి చేసిన అనితర సాధ్యమైన, అనిర్వచనీయమైన సేవలకు గుర్తింపుగా ఆయన జయంతి ఆగష్టు 29వ తేదీని "తెలుగు భాషాదినోత్సవం"గా జరుపుకోవడం గిడుగు వారి పట్ల తెలుగు వారికున్న అపారమైన గౌరవానికి నిదర్శనం. అయితే నేటితరం తెలుగు భాష పట్ల చూపుతున్న నిర్లక్ష్యం, నిర్లిప్తత తెలుగు జాతి ప్రాచీన వారసత్వ ఔన్నత్యానికి గొడ్డలిపెట్టు.ఆంగ్ల భాషను అభ్యసించడం అవసరం. అంతర్జాతీయ భాషగా ఉద్యోగావకాశాలకు అనుగుణంగా ఆంగ్లభాషను నేర్చుకుంటూనే,తెలుగు భాషనుకూడా కొనసాగించాలి. తెలుగు ఖ్యాతిని ఇనుమడింప చేయాలి. ●

అతి సామాన్యమైన జీవితం గడపడానికి ఆసక్తి, అధికమైన ఆలోచనాశక్తి గొప్పవారి జీవిత సూత్రాలు.



వి.జాన్సన్

అధర్మంగా ఆర్జించిన సంపాదనతో ఆచరించిన సత్కర్మలు సత్ఫలితాలనివ్వవు.



ఆస్కార్‌వైల్డ్

# ఉద్యోగాల కల్పనలో ఇక ఎఐదే కీలకపాత్ర

ఎస్.సీతారామయ్య

దేశంలో రానున్నకాలంలో ఉద్యోగాల స్వరూపమే అనూహ్యంగా మారిపోయే పరిణామాలు కనిపిస్తున్నాయి. ఇది వరకు డిగ్రీలుంటే కానీ సరైన ఉద్యోగాలు రాని పరిస్థితి ఉండగా,ఇప్పుడు సాంకేతిక నైపుణ్యం ముందు డిగ్రీలు చిన్నబోతున్నాయి. దేశంలో ఎఐ(కృత్రిమ మేధ) నైపుణ్యాలకు డిమాండ్ పెరుగుతోంది. ప్రపంచ స్థాయిలో 88శాతంవరకు ఎఐ ప్రోగ్రాములు అమలవుతున్నాయి. ఉత్పాదక ఆధారిత ఎఐ శిక్షణ నమోదులో అమెరికా, భారత్ దేశాలు ముందుండడంతో ప్రపంచవ్యాప్తంగా ఎఐ నైపుణ్యాలకు డిమాండ్ పెరిగింది. జనరల్ ఎఐ శిక్షణను పెంచడంలో కార్పొరేట్ సంస్థలు ముందుంటున్నాయి. ఈ కార్పొరేట్ సంస్థలకు ప్రపంచ వ్యాప్తంగా 14 మిలియన్ల కన్నా ఎక్కువ మంది ఉద్యోగులు ఉన్నారు. జనరల్ ఎఐ వినియోగం ప్రస్తుతం అన్ని రంగాల్లో పెరుగుతోంది. అందుబాటులో ఉన్న సమాచారాన్ని వినియోగించుకుని సరికొత్త చిత్రాలు, పాఠ్యాంశాలు, సంగీతం తదితర అంశాలను సృజించే వ్యవస్థలను జనరేటివ్ ఎఐగా వ్యవహరిస్తున్నారు. ఎఐ నైపుణ్యానికి సంబంధించి దేశంలో 67 కంపెనీలు కొత్త విచిన్న నైపుణ్య ప్రతిభపై దృష్టి సారిస్తున్నాయి. 2030 నాటికి దేశంలో 17 కోట్ల కొత్త ఉద్యోగాలు సృష్టించబడగా, మరోవైపు 9.2 కోట్ల ఉద్యోగాలు కోల్పోవాల్సి వస్తుందని, అలాగే ప్రపంచంలో 170 మిలియన్ కొత్త ఉద్యోగాలు సృష్టించబడగా, 92 మిలియన్ ఉద్యోగాలు కోల్పోవడమవుతుందని వరల్డ్ ఎకనామిక్ పోరమ్ (డబ్లుఇఎస్) నివేదిక వెల్లడించింది. కొత్త టెక్నాలజీని అందిపుచ్చుకోవడంలో భారతీయ కంపెనీలు ప్రపంచాన్ని అధిగమించేందుకు సిద్ధంగా ఉన్నాయి.ఎఐ, రోబోటిక్స్,ఎనర్జీ టెక్నాలజీ వంటిరంగాల్లో భారీగా పెట్టుబడులు పెడుతున్నాయి. దేశంలో బిగ్ డేటా, ఎఐ, మెషిన్లెర్నింగ్, సైబర్ నిర్వహణ వంటి ఉద్యోగాలు దేశంలో వృద్ధి చెందే అవకాశాలు కనిపిస్తున్నాయి. భారత దేశంలోని ఐటి రంగం ప్రస్తుతం 5.4 మిలియన్ మందికి ఉద్యోగాలు కల్పిస్తోంది. 2030 నాటికి ఈ సంఖ్యను 10మిలియన్ వరకు రెట్టింపు చేయాలన్న టార్గెట్ ఉండగా, కేవలం 7.5మిలియన్ వరకే సాధించగలమని ఆయా రంగ నిపుణులు చెబుతున్నారు. దీనికి కారణం ఎఐ విస్తరించడంవల్ల ఇప్పుడున్న ఉద్యోగాలు పోతాయన్న భయం వెంటాడుతుండడమే. ప్రస్తుతం ఈ వృద్ధి అంతా డిజిటల్ సాంకేతికత వైపు దూసుకెళ్తోంది. ఎఐ, క్లౌడ్ కంప్యూటింగ్,ఆటోమేషన్ తదితర సాంకేతిక ప్రక్రియలుపారిశ్రామిక, వాణిజ్యసంస్థల ప్రోత్సాహంతో విస్తరిస్తున్నాయి. ఇది వరకటి 10 మిలియన్ ఉద్యోగాల టార్గెట్ను 7.5 మిలియన్ ఉద్యోగాలకు సవరించినప్పటికీ, ఉద్యోగాల రాశి కన్నా నైపుణ్యం, నాణ్యతలకు పట్టంకడుతున్నారు. ఎఐ, ఆటోమేషన్ వంటి అభివృద్ధి చెందుతున్న సాంకేతికతలు ఉద్యోగాల నియామక ప్రక్రియలను క్రమబద్ధంచేస్తున్నాయి. ఈ మార్పులు,అత్యంత విలువైన సాంకేతిక సేవలు,నూతన ఆవిష్కరణలవైపు దేశాన్ని ముందుకు నడిపిస్తున్నాయి. ఈ ఆధునిక సాంకేతిక నైపుణ్య ప్రక్రియలను అందిపుచ్చుకోగలిగితేనేఇప్పుడు ఉద్యోగాలు లభిస్తాయి.ఈమేరకు ఉద్యోగ అవ కాశాలు 80శాతంవరకు సాంకేతిక నిపుణులతో 2025-26 నాటికి 20వరకు పెరుగుతాయని ఐటి రంగవర్గాలు పేర్కొంటున్నాయి. అత్యంత ఆధునిక సాంకేతికతల వల్ల 2030 నాటికి దేశంలో 150బిలియన్ డాలర్ల వరకుఆర్థిక ప్రయోజనం సిద్ధిస్తుందని అంచనావేస్తున్నారు.జనరేటివ్ ఎఐ వంటిసాంకేతికతలే ఐటిరంగంలో 2030 నాటికి రెండు మిలియన్ల వరకు కొత్తఉద్యోగాలను సృష్టిస్తాయని నివేదికలవల్ల తెలుస్తోంది. ●

# ప్రజావాక్కు



### అన్యమతస్థుల ప్రవేశం

**ఇటీవల** కేరళలోని ప్రసిద్ధ గురువాయూర్ శ్రీకృష్ణ దేవాలయ కోనేరులో జాస్మిన్ జఫ్ఫర్ అనే అన్యమతస్థురాలు కాళ్లు కడుగుతూ వీడియో రీల్స్ చిత్రీకరించటం ఘోరమైన తప్పిదం. గురువాయూర్ శ్రీకృష్ణ ఆలయంలోకి హిందువులకు తప్ప ఇతర మతస్థులకు ప్రవేశం లేదు. గురువాయూర్ దేవస్థానం కట్టుబాట్లను అతిక్రమించిన సదరుయువతిపై కోనేరును అపవిత్రం చేసిందని పోలీసులకు ఆలయ అధికారులు ఫిర్యాదు చేశారు.కేరళ హైకోర్టు ఆదేశాలకు విరుద్ధంగా ఆలయప్రాంగణంలోకి ఇతర మతాన్నిఆచరించే ఆ యువతి ఫొటోలు,వీడియోలు చిత్రీ కరించటం ఆలయ మర్యాదలను దెబ్బతీసే దురుద్దేశ ప్రయత్నంగా చెప్పవచ్చు. దేవాలయంలోకి అన్యమత స్థులకు ప్రవేశంలేనప్పుడు హిందువులు కాని వారువచ్చి వీడియోలు తీసుకోవటం ప్రతి హిందువు ఖండించాలి.

- కప్పగంతు వెంకట రమణమూర్తి, సికింద్రాబాద్

### విద్యార్థుల కిరాతకం

**ఇటీవల** ఏపిలో ఒక ప్రైవేట్ కార్పొరేట్ కళాశాలలో చదువుతున్న విద్యార్థిపై సహచర విద్యార్థులు తోటి దళిత విద్యార్థిపైవ్యవహరించిన తీరువారి రాక్షసతత్వాన్ని, నిర్భయత్వాన్ని తెలుపుచున్నది.వారు పిల్లలా లేక రౌడీల అనిపిస్తోంది.ఆ విధమైన పనులు వారు ఎక్కడ చూస్తున్నారో ఆశ్చర్యం వాటిని ఆ చిన్న వయస్సులో ఎలా చేస్తున్నారో భయం కలుగుతోంది. ఉత్తమ బోధన, సదుపాయాలతో పాటువారి క్రమశిక్షణ,తీరుతెన్నులు వారుభవిష్యత్ రాణింపునకు మూలమవుతుంది. ఈ విషయం అధ్యాపకులు వారిపై నిఘాఉంచాలి.చిన్న విషయమైన యాజమాన్యానికి తెలియచేయాలి. లేనిచోట కొందరు ఉపాధ్యాయులపై కూడా తిరగబడే సంఘటనలు జరిగాయి.

- బొల్లోజు మేఘనాధం, విశాఖపట్నం

### గ్రామీణ రహదారులకి మోక్షం ఎప్పుడు?

గత వైకాపా ప్రభుత్వ హయాంలో రాహదారులను పట్టించుకోకపోవడంతో పశ్చిమ గోదావరి జిల్లా అత్తిలి మండల పరిధిలోనిఊరదాళ్ళపాలెం గ్రామ ప్రధానరహదారి మీదుగా రహదారులు అధ్వాన్నంగా మారడంతోఏళ్ల తరబడి గుంతలు, తేలాడిన కంకరపై వాహనదారులు ప్రయాణం చేస్తూ ప్రమాదాల బారినపడుతున్నారు.

- డి.వెంకటరెడ్డి, ప.గో జిల్లా

### సాంకేతికతతో పెరుగుతున్న నేర ప్రవృత్తి

ప్రపంచ వివాహ దినోత్సవం రోజునే ఒ దుర్మార్గపు భర్త అయిదు నెలలగర్భిణిని క్రూరాతి కూరంగా చంపి శరీరాన్ని ముక్కలు ముక్కలుగా నరికి తీసుకెళ్ళి మూసీ నది ప్రవాహంలో పడవేసి తన భార్య కనిపించడం లేదని అమాయకంగా పోలీసు రిపోర్టు యిచ్చాడు. పోలీసులు తమదైన రీతిలో ఆరా తీయగా నిజాన్ని వెళ్ళగక్కాడు. పురాణాల్లో రాక్షసులు కూడా యింత రాక్షసంగా ప్రవర్తించ లేదేమో. మరొక సంఘటనలలో భార్యలు భర్తలను అనేక నూతన పద్ధతులలో అంతమొందిస్తున్నారు. మొన్న ఒక 14 ఏళ్ళ బాలుడు పక్కింటి 12 ఏళ్ల అమ్మాయిని పదునైన కత్తితో అనేకసార్లు పొడిచి చంపేసాడు. సామాజిక వ్యవస్థలు రానురాను అస్తవ్యస్తం అవుతున్నాయి. పవిత్రమైన బంధాలు కలుషితం అవుతున్నాయి. పెరుగుతున్న సాంకేతికత, పిల్లలకు సెల్‌ఫోన్లకు అలవాటు చేయడం,అందులో వాళ్లేం చూస్తున్నారో తల్లిదండ్రులు గమనించకపోవడంవల్ల నేరప్రవృత్తి పెద్దలలోనూ పిల్లలలోనూ అలవడుతోంది.

-ఎన్. రామలక్ష్మి, సికింద్రాబాద్

### డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు పంపిణీ చెయ్యాలి

కరీంనగర్ పట్టణంలోని డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను అర్హులైన పేదలందరికీ ఇవ్వాలని, కొద్దిమందికి మాత్రమే ఇస్తామని ప్రభుత్వం నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను వెంటనే పంపించేసి లబ్ధిదారులకు ఇవ్వాలి.డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లు ఇవ్వకపోవడం తోలబ్ధిదారులు తీవ్ర ఇబ్బందులుపడుతున్నారు.గత ప్రభుత్వం, ప్రస్తుత ప్రభుత్వం నిర్లక్ష్యం చేయడం మూలంగా డబుల్ బెడ్ రూమ్ఇండ్లు శిథిలావస్థలోకి చేరాయని ఆవేదన వ్యక్తం చేశారు. అర్హులైన పేదలందరికీ డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు చింతకుంట, ఆరెపల్లి, ఎలగందుల ఖాజీపూర్ ఇవ్వాలని కోరారు.

- సింగు లక్ష్మీనారాయణ చింతకుంట, కరీంనగర్

### కార్పొరేట్ వైద్యం అందని ద్రాక్షే

రాష్ట్రాలలో పరిశ్రమలు ఎన్ని ఉన్నాయో అంతకంటే ఎక్కువ చిన్న పెద్దా ఆసుపత్రుల సంఖ్య ఉంది. కార్పొరేట్ హాస్పిటల్స్ అన్నీ ప్రతీరోజు రోగులతో కిటకిటలాడిపోతున్నాయి.ప్రతీ చిన్న నలతకు సవాలక్ష పరీక్షలు చేయించకు రమ్మని డాక్టర్లు రాస్తున్నారు. ఈపరీక్షలు, డాక్టర్ల, ఫీజులు అన్నీకలిపి వేలు లక్ష ల్లో బిల్లులు చెల్లించవలసి వస్తోంది. డాక్టర్లు ఎంత బిజీగా ఉన్నారంటే పేషెంట్లతో ఓపిగ్గా మాట్లాడరు. అర నిముషం లోపలే మందుల చీటీ రాసిచ్చి పంపేసారు.


-ఎన్.రామారావు, నల్గొండ

# అణుబాంబు నీడలో మానవ జీవితం!



రామ కిష్టయ్య సంగన భట్ల

ప్రపంచ చరిత్రలో అణుశక్తి మానవ మేధస్సు ఆవిష్కరణకు ప్రతీకగా నిలిచినప్పటికీ, అదేశక్తి మానవ నాగరికతను నాశనం చేసే భయంకర శక్తిగా కూడా పరిణమించింది. ప్రపంచ శాంతి, మానవ రక్షణ, పర్యావరణ పరిరక్షణ అనే అంశాలు నేటి యుగంలో అత్యంతప్రాధాన్యం సంతరించుకున్నాయి. అణు ఆయుధాలు మానవజాతికి శక్తి, ఆధిపత్యం, సాంకేతిక ప్రగతి చిహ్నాలుగా భావించబడినా వాటి విధ్వంసకర శక్తి ప్రపంచాన్ని పునరావృతంగా ఆలోచించేలా చేస్తోంది. అందుకే ప్రతి సంవత్సరం ఆగస్టు 29న అంతర్జాతీయ అణుపరీక్షల వ్యతిరేక దినోత్సవం జరుపుకుంటారు. 1991లో కజిఖిస్తాన్‌లోని సెమిపాలటిన్స్క్ అణు పరీక్షా క్షేత్రం మూతపడిన రోజు గుర్తింపుగా ఐక్యరాజ్య సమితి 2009 డిసెంబర్ 2న తీర్మానం ఆమోదించి ఈ దినోత్సవాన్ని ప్రపంచానికి పరిచయం చేసింది. ఈ నిర్ణయం అణు పరీక్షలు మానవ జాతిపై మోపిన విపరీతమైన దుష్పరిణామాలను స్మరింపజేయడమే కాక భవిష్యత్తులో అణు ముప్పులను నివారించే ప్రయత్నాలకు ఒక బలమైన ఆహ్వానం. ప్రపంచ చరిత్రలో అణు పరీక్షల మొదటి దృశ్యం 1945 జూలై 16న అమెరికా న్యూ మెక్సికోలోని అలమోగోర్డోలో ట్రినిటీ పేరిట జరిగిన ప్రయోగమే. తరువాత అదే సంవత్సరం జపాన్‌పై హిరోషిమా, నాగసాకిపై అణు బాంబులు ప్రయోగించబడినప్పుడు ప్రపంచం అణుశక్తి భయానకతను ప్రత్యక్షంగా చూచింది. ఆ ఘోర వినాశనం లక్షలాది ప్రాణాలను బలి తీసుకున్నదే కాక తరతరాల పాటు ఆప్రాంతాల్లో వికలాంగత్వం, కేన్సర్లు, పర్యావరణ కాలుష్యం వంటి అపరిమిత కష్టాలను మిగిల్చింది. ఆ తర్వాత అమెరికా, సోవియట్ యూనియన్, ఫ్రాన్స్, బ్రిటన్, చైనా తదితర దేశాలు యుద్ధ కాలంలో ఆధిపత్య పోరులో భాగంగా వందలాది అణు పరీక్షలు జరిపాయి. ఈ పరీక్షలు కేవలం ఎడారులు, సముద్రాలు, భూమి గర్భానికే పరిమితం కాలేదు, వాటి ప్రభావం వాతావరణంలో రేడియోధార్మిక కణాలుగా వ్యాప్తి చెంది మానవ ఆరోగ్యం, పర్యావరణ సమతుల్యంపై తీవ్ర ప్రభావం చూపింది. ప్రపంచవ్యాప్తంగా ఇప్పటివరకు రెండు వేలకి పైగా అణుపరీక్షలు జరిగాయి. వీటిలో అమెరికా 1,030,సోవియట్ యూనియన్ 715, ఫ్రాన్స్ 210,బ్రిటన్ 45, చైనా 45, భారత్ 6, పాకిస్థాన్ 6, ఉత్తర కొరియా 6 పరీక్షలు జరిపాయి. ప్రతి పరీక్ష వాతావరణంలో విష రసాయనాలు, రేడియేషన్ విడుదల చేస్తూ జీవవైవిధ్యాన్ని ముప్పుకు గురిచేసింది. సంవత్సరాలుగా అణు పరీక్షల వ్యతిరేకంగా ప్రజల నిరసనలు ఉధృతమయ్యాయి. జపాన్‌లో అణుబాంబు బాధితులు, శాంతి కార్యకర్తలు ప్రపంచ వ్యాప్తంగా ఉద్యమాలు నడిపారు. ఈనేపథ్యంలో 1963లో



అమెరికా, సోవియట్ యూనియన్, బ్రిటన్‌లు పాక్షిక అణు పరీక్షా నిషేధ ఒప్పందంపై సంతకం చేసి భూమి మీద, వాతావరణంలో, నీటిలో పరీక్షలను నిషేధించాయి. అయితే భూగర్భ పరీక్షలకు మాత్రం అవకాశం ఇచ్చారు.తదనంతరం 1996లో సమగ్ర అణుపరీక్షా నిషేధ ఒప్పందంరూపొందినా అది అమల్లోకి రాలేదు. ఎందుకంటే అణు శక్తివంతమైన కొన్ని దేశాలు దానిని ఆమోదించలేదు. అయినప్పటికీ, ఆ ఒప్పందం అంతర్జాతీయ రాజకీయాల్లో అణు నియంత్రణకు ఒక ప్రధాన పునాది వేసింది.భారతదేశం 1974లో స్మైలింగ్ బుద్ధా పేరిట మొదటి అణుపరీక్ష,1998లో పోఖ్రాన్ పేరిట ఐదు అణుపరీక్షలు నిర్వహించింది.అయితే భారత్ ఎల్లప్పుడూ ప్రథమంగా అణ్వాస్త్ర వినియోగం చేయమని స్పష్టంగా ప్రకటించింది. ఈ విధానం ప్రపంచానికి శాంతి సందేశాన్ని ఇస్తుంది. అణు పరీక్షల ప్రభావం మానవ జీవితంలోఅనేక కోణాలలో ప్రతిఫలించింది. భూగర్భ పరీక్షల వల్ల భూకంపాలు, భూగర్భ జలాలకలుషితం, నేల పాడైపోవడం వంటి సమస్యలు ఉత్పన్నమయ్యాయి. సముద్ర పరీక్షలు సముద్ర జీవ సంపదపై ఘోర ప్రభావం చూపాయి.వాతావరణంలో వ్యాపించిన రేడియోధార్మిక కణాలు ఆహార శ్రేణిలోకి చేరి తరతరాలపాటు జన్యు వ్యాధులను సృష్టించాయి. వైద్యపరమైన పరిశోధనల ప్రకారం అణుపరీక్షల పరిసర ప్రాంతాల్లో నివసించే ప్రజలలో కేన్సర్, ల్యూకేమియా, థైరాయిడ్ వ్యాధులు అధికంగా కనిపించాయి. కజిఖస్తాన్‌లోని సెమిపాలటిక్స్ ప్రాంతం, పసిఫిక్ మహాసముద్రంలోని బికినీ అటోల్ దీవులు,నెవాడా ఎడారి లాంటిప్రాంతాలు ఈ విషాదానికి సాక్ష్యాలుగా నిలిచాయి. అంతర్జాతీయ అణు పరీక్షల వ్యతిరేక దినోత్సవం నేడుమనిషి అనుభవించిన దుర్ఘటనల జ్ఞాపకమే కాక భవిష్యత్తుపట్ల మానవజాతికి ఒక హెచ్చరిక. ఈ రోజు దేశాలు పరస్పరం నమ్మకం పెంపొందించుకొని, ఆయుధ పోటీకి బదులుగా శాంతి సహకారం వైపు నడవాలని గుర్తుచేస్తుంది. ఐక్యరాజ్య సమితి, అంతర్జాతీయ శాంతి సంస్థలు, శాస్త్రవేత్తలు,పౌరసమాజం అన్నివర్గాలు ఈ రోజు నాడు అణు పరీక్షల ముప్పును సవివరంగా చర్చించి ప్రత్యామ్నాయ భద్రతా మార్గాలను అన్వేషిస్తాయి. అణు నిరాయుధీకరణ దిశగా వియన్నా, జెనీవా వంటి నగరాల్లో అనేక చర్చలు జరుగుతాయి.ఇది కేవలం ప్రభుత్వాలకే కాక సాధారణ పౌరులకూ శాంతి పట్ల బాధ్య తను గుర్తు చేసే రోజు. అణుశక్తిశాంతి ప్రయోజనాలకోసం ఉపయోగపడే శక్తివంతమైన సాధనం కావచ్చు.విద్యుత్ ఉత్పత్తి, వైద్యరంగం, వ్యవసాయం వంటి రంగాల్లో అది సద్వినియోగం అవుతుంది. కానీ దాన్ని ఆయుధాలుగా వినియోగించడం మానవ జాతికి అస్తిత్వపరమైన ముప్పు.అందుకే అంతర్జాతీయ సమాజం అణు నిరాయుధీకరణ పట్ల కట్టుబాటుగా ఉండి అణు పరీక్షలు జరపకుండా నిబద్ధతతో ముందుకు సాగాలి.భవిష్యత్తు తరాలకు ఒక సురక్షితమైన, శాంతియుతమైన ప్రపంచాన్ని అందించాలంటే అణు ఆయుధాల రహిత భూగోళాన్ని సాధించడానికి ప్రయత్నాలు ఆగ కూడదు. మానవ జీవన విలువను కాపాడటం, ప్రకృతి సమతుల్యతను పరి రక్షించడం, శాంతిని నిలబెట్టడం అనే మూడు లక్ష్యాల కోసం ఈరోజుమానవ జాతి ఒకటిగా నిలబడి ఆత్మ పరిశీలన చేయాలి. ●

మన వి

ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్

(e-mail: editpage@vaartha.com)

# 'నోబెల్' కోసం ట్రంప్ స్వయంగా లాబీయింగ్!

## ఆయనను శాంతి దూతగా చిత్రించేందుకు నడుం బిగించిన కేబినెట్ సభ్యులు



**వాషింగ్టన్, ఆగస్టు 28:** ప్రతిష్ఠాత్మక నోబెల్ శాంతి బహుమతి కోసం అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, ఆయన కేబినెట్‌సభ్యులు మును పెన్నడూ లేని విధంగా తీవ్రంగా ప్రయత్నిస్తుం డటం ఇప్పుడు అంతర్జాతీయంగా చర్చనీయాంశ మైంది. బహుమతి కోసం ఏకంగా అధ్యక్షుడే రంగంలోకి దిగి బహిరంగంగా లాబీయింగ్ చేయ డంపై భిన్నాభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. అక్టోబర్‌లో విజేతను ప్రకటించేందుకు నోబెల్ కమిటీ చర్చలు జరుపుతున్న తరుణంలో ఈ పరిణామాలు చోటుచేసుకోవడం గమనార్హం.
ట్రంప్‌ను ఒక శాంతి దూతగా చిత్రీకరించేందుకు ఆయన కేబినెట్ సభ్యులు నడుం బిగించారు. అమెరికా ప్రత్యేక రాయబారి స్టీవ్ విట్‌కాఫ్ మాట్లాడుతూ నోబెల్ బహుమతికి మీరే అత్యంత అర్హులైన అభ్యర్థిఅని ట్రంప్‌ను ఉద్దేశించి వ్యాఖ్యా నించారు. మరోవైపు, లేబర్‌సెక్రటరీ లోరి ఛావేజ్ డి రేమర్ తన కార్యాలయంలో ట్రంప్ భారీ ఫ్లెక్సీని ఏర్పాటుచేసి ఆయనను అమెరికా కార్మి కుల కోసం వచ్చిన పరివర్తనాత్మక అధ్యక్షుడని కొనియాడారు. ట్రంప్ ప్రభుత్వం ప్రజల్లో విశ్వాసాన్ని పునరుద్ధరించిందని ట్రెజరీ సెక్రటరీ స్కాట్ బెస్సెంట్ పేర్కొన్నారు. ఈ ప్రశంసల వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతు న్నాయి. ఈ లాబీయింగ్ మరో స్థాయికి చేరింది అనడానికి ట్రంప్‌స్వయంగా చేసిన ఫోన్ నిద ర్శనం. గతనెలలో ఆయన నార్వే ఆర్థిక మంత్రికి ఫోన్ చేసి టారిఫ్ చర్చల మధ్యలో నోబెల్ నామినేషన్ గురించి నేరుగా ప్రస్తావించినట్లు నార్వేజియన్ మీడియా కథనాలు వెల్లడించాయి. మరోవైపు, ట్రంప్ తీరుపై తీవ్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. కాలిఫోర్నియా గవర్నర్ గావిన్ న్యూసమ్ ఘాటుగా స్పందిస్తూ అమెరికన్ పౌరులపై మెరైన్లను ప్రయోగించిన వ్యక్తికి శాంతి బహుమతి ఇవ్వడం సరికాదు. ఆయన దేశానికి శాంతిని కాదు, యుద్ధ వాతావరణాన్ని తెచ్చారని ఆరోపించారు. ఇజ్రాయెల్ జర్నలిస్ట్ గిడియాన్ లేవీ మరో అడుగు ముందుకేసి ట్రంప్ స్థానం నోబెల్ అవార్డు వేదికపై కాదు, అంతర్జాతీయ క్రిమినల్ కోర్టులోనని ఎద్దేవాచేశారు. ఈ విమ ర్శలకు బలం చేకూరుస్తూ, నార్వే నోబెల్ కమిటీలోని ఐదుగురిలో ముగ్గురు సభ్యులు ట్రంప్‌పై తీవ్ర అసంతృప్తితో ఉన్నట్లు తెలు స్తోంది. ట్రంప్ తన రెండవ సారిపదవీకాలంలో అమెరికాలో ప్రజాస్వామ్యాన్ని ధ్వంసం చేస్తు న్నారు, మీడియాపై వందకు పైగా దాడులు చేశారని కమిటీచైర్మన్ జోర్గెన్ ఫ్రైడ్నెస్ పేర్కొ న్నారు. ఈ పరిణామాల నేపథ్యంలో ట్రంప్‌కు శాంతి బహుమతి దక్కే అవకాశాలు దాదాపు లేనట్లేనని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. అయితే, ఒక బహుమతి కోసం అధ్యక్ష పదవిలో ఉన్న వ్యక్తి, ఆయన కేబినెట్ ఇంత బహిరం గంగా లాబీయింగ్ చేయడం మాత్రం చరిత్రలో నిలిచిపోతుందని వారు వ్యాఖ్యానిస్తున్నారు.



# భారత్ సరే అంటే 25 శాతం సుంకాలే!

## రష్యానుంచి చమురు కొనుగోలును నిలిపివేయాలంటున్న అమెరికా

**వాషింగ్టన్, ఆగస్టు 28:** రష్యానుంచి ముడిచమురు కొనుగోలు చేస్తున్న భారత్‌పై ఒత్తిడి తీసుకొచ్చేం దుకు సుంకాల మోత మోగిస్తున్న అమెరికా తన అక్కసు వెళ్లగక్కింది. రష్యా-ఉక్రెయిన్ యుద్ధం సుదీర్ఘంగా కొనసాగేందుకు ఇండియానే కారణ మని శ్వేతసౌధం సలహాదారు పీటర్ నవారో విమర్శించారు. దీనిని 'మోడీ యుద్ధంగా' అభి వర్ణించారు. రాయితీపై భారత్ ముడిచమురు కొనుగోలు చేయడమే మాస్కో దూకుడుకు ఆజ్యం పోసిందని ఆయన విమర్శించారు. భారత్ చర్యల వల్ల అమెరికా పన్ను చెల్లింపుదా రులు నష్టపోవాల్సి వస్తుందన్నారు. రష్యా నుంచి చమురు కొనుగోలును భారత్ నిలిపివేస్తే.. అమె రికా విధిస్తున్న సుంకాలను 25శాతం తగ్గించు కోవచ్చని చెప్పారు. భారత్‌పై అమెరికా విధించిన 50 శాతం సుంకాలు బుధవారం నుంచి అమలు లోకి వచ్చిన నేపథ్యంలో బ్లూమ్‌బెర్గ్ టెలి విజన్‌తో పీటర్ నవారో మాట్లాడారు. రష్యా-ఉక్రెయిన్ యుద్ధం గురించి ప్రస్తావిస్తూ.. ఇరు దేశాల మధ్య ప్రశాంత వాతావరణం నెలకొనా లంటే.. భారత్ కూడా అందుకు సహకరించాల్సి ఉంటుందని వ్యాఖ్యానించారు. ఒకవేళ రష్యా నుంచి భారత్ చమురు కొనుగోలును నిలిపి వేస్తే.. 25 శాతం సుంకాలను పునరుద్ధరిస్తారా?' అని ప్రశ్నించగా.. భారత్ ఆ దిశగా చర్యలు తీసుకున్న తర్వాతి రోజు నుంచే 25 శాతం సుంకాలు అమలు చేస్తామని స్పష్టం చేశారు. భారత్ తీరు ఆశ్చర్యంగా ఉందని, ప్రధాని మోడీ వంటి పరిణతి చెందిన నాయకుడు ఎందుకలా వ్యవహరిస్తున్నారో అర్థం కావడం లేదని వ్యాఖ్యానించారు.
ఉక్రెయిన్‌తో యుద్ధానికి రష్యాకు భారత్ పరోక్షంగా సాయం చేస్తోందని పీటర్ ఆరోపిం చారు. రాయితీపైపెద్ద మొత్తంలో ఇండియా చమురు కొనుగోలు చేస్తోందని, ఆ మొత్తాన్ని మాస్కో ఉక్రెయిన్‌ను అణిచివేసేందుకు ఉపయో గిస్తోందని విమర్శించారు. పీటర్ భారత్‌పై అక్కసు వెళ్లగక్కడం ఇదే తొలిసారి కాదు. రష్యా ముడి చమురును శుద్ధి చేస్తూ న్యూఢిల్లీ రిఫైనరీ భారీ లాభాలను ఆర్జించిందని గతవారం నవారో విమర్శించారు. భారత్ అమెరికాకు విక్రయిస్తున్న వస్తువుల ద్వారావచ్చిన సొమ్మును రష్యా నుంచి చమురు కొనుగోలు చేసేందుకు వినియోగిస్తోం దని తద్వారా భారీ లాభాలు ఆర్జిస్తోందని ఆరో పించారు. రష్యా ఆ సొమ్మును ఉక్రెయిన్ వినాశ నానికి వాడుతోందని దుయ్యబట్టారు.

## స్కూటీపై పడిన కంటైనర్.. ముగ్గురు మృతి

**అహ్మదాబాద్, ఆగస్టు 28:** హైవేపై వేగంగా వెళ్తున్న కంటైనర్ ట్రాలీ అదుపుతప్పి అటుగా వెళ్తున్న స్కూటర్‌పై పడింది. దీంతో స్కూటర్‌పై ఉన్న ముగ్గురు యువకులు దానికింద నలిగి నుజ్జయి మరణిం చారు. గుజరాత్‌లోని కచ్‌జిల్లాలో ఈ సంఘటన జరిగింది. గురువారం మధ్యాహ్నం ముంద్రా-అంజార్ హైవేలోని ఖేడోయ్ గ్రామం సమీపంలో వేగంగా వెళ్తున్న కంటైనర్ ట్రాలీ బోల్తా పడింది. ట్రాలీ వాహనంనుంచి ఊడిన కంటైనర్ అటుగావెళ్తున్న యాక్టివా స్కూటర్‌పై పడింది. దానిపై ప్రయాణిస్తున్న ముగ్గురు యువకులు భారీ కంటైనర్ కింద నలిగి నుజ్జునుజ్జయై మరణించారు. కాగా, ఈ ప్రమాదం గురించి తెలిసిన వెంటనే పోలీసులు అక్కడకు చేరుకున్నారు. క్రేన్‌ను రప్పించి కంటైనర్‌ను తొలగించారు. దాని కింద పడి నలిగి మరణించిన ఇద్దరిని నాయిక్తి, అభిషేక్‌గా గుర్తించారు.

## 17వ బిడ్డకు జన్మనిచ్చిన రాజస్థాన్ మహిళ

**జైపూర్, ఆగస్టు 28:** ఒక మహిళ 55 ఏళ్ల వయ స్సులో 17వ బిడ్డకు జన్మనిచ్చింది. స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో ఆడ బిడ్డను ప్రసవిం చింది. ఆమెకు 17వ కాన్పు అని తెలుసుకుని డాక్టర్లు షాకయ్యారు. అయితే 17 మంది సంతానంలో పుట్టిన వెంటనే ఐదుగురు పిల్లలు మరణించారు. రాజస్థాన్‌లోని ఉదయ్‌పూర్ జిల్లాలో ఈ సంఘటన జరిగింది. లీలావాస్ గ్రామానికి చెందిన కవారా రామ్ భార్య అయిన 55 ఏళ్ల రేఖ బుధవారం జాడోల్ బ్లాక్‌లోని కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌లో 17వ బిడ్డకు జన్మనిచ్చింది. దీంతో ఆమె కుటుంబ సభ్యులు ఆనందంలో మునిగిపోయారు. కాగా, కవారా, రేఖ దంపతులు ఇప్పటి వరకు 17 మంది పిల్లలను కన్నారు. అయితే నలుగురు మగ, ఒక ఆడ బిడ్డపుట్టిన వెంటనేమరణించారు. ప్రస్తుతం ఈ దంపతులకు 12 మంది పిల్లలు ఉన్నారు. ఏడుగురు కుమారులు, ఐదుగురు కుమార్తెలు. 11 మందికి పెళ్లిళ్లు కావడంతోపాటు ఒక్కొక్కరికి ఇద్దరు నుంచి ముగ్గురు పిల్లలు ఉన్నారు. దీంతో 17వ బిడ్డకు రేఖ జన్మనివ్వకముందే ఆమెకు మనవళ్లు, మనవరాళ్లు ఉన్నారు.

# కీవ్‌పై 598 డ్రోన్లతో విరుచుకుపడిన రష్యా




**కీవ్, ఆగస్టు 28:** ఉక్రెయిన్‌పై రష్యా దాడులు ఆగడం లేదు. ఆ రెండు దేశాల మధ్య శాంతి ఒప్పందం కుదిర్చేందుకు ఓ వైపు అమెరికా ప్రయత్నం చేస్తున్నప్పటికీ.. ఫలితం పెద్దగా కనిపించడం లేదు. ఉక్రెయిన్ రాజధాని కీవ్ నగరంపై గురువారం రష్యా డ్రోన్లతో విరుచుకుపడింది. ఏకంగా 598 డ్రోన్లు, 31 తేలికపాటి క్షిపణులను ప్రయోగించినట్లు ఉక్రెయిన్ ఎయిర్ ఫోర్సు వర్గాలు వెల్లడించాయి. ఈ దాడుల్లో 12మంది ప్రాణాలు కోల్పోగా.. 48 మందికి గాయాలైనట్లు ఉక్రెయిన్ పేర్కొంది. మృతుల్లో 2, 14, 17 యేళ్ల వయసున్న ముగ్గురు చిన్నారులుకూడా ఉన్నట్లు తెలుస్తోంది. మూడే ళ్లుగా కొనసాగుతున్న ఉక్రెయిన్-రష్యా యుద్ధాన్ని ముగించేందుకు అమెరికా అధ్యక్షుడు ట్రంప్ తీవ్ర ప్రయతానలు చేస్తున్నారు. ఇరు దేశాల అధ్యక్షులతో మంతనాలు సాగిస్తున్నారు. ఇరు దేశాల మధ్య శాంతి ఒప్పందం దిశగా అడుగులు పడుతున్న క్రమంలో ఇటీవల రష్యా చేపట్టిన అతిపెద్ద దాడి ఇదే. మృతుల సంఖ్య ఇంకా పెరిగే అవకాశమున్నట్లు ఉక్రెయిన్ వర్గాలు తెలిపాయి. తాజా ఘటనను ఆదేశ అధ్యక్షుడు జెలెన్‌స్కీ తీవ్రంగా ఖండిం చారు. చర్చలకు రాకుండా రష్యా బాలిస్టిక్ క్షిపణులను వినియోగిస్తోందని మండిపడ్డారు. 'శాంతిని కోరుకునే యావత్ ప్రపంచం తాజా ఘటనపై స్పందించారు. గతంలో చాలామంది శాంతి మంత్రం జపించారు. ఇప్పుడు మాత్రం మిన్నకుండిపోతున్నారు.' అంటూ ఎక్స్‌లో పోస్టు పెట్టారు.
కీవ్ నగరంలోని దాదాపు 20 ప్రాంతాల్లో డ్రోన్ దాడులు జరిగినట్లు తెలు స్తోంది. సుమారు 100 భవనాలు పూర్తిగా లేదా పాక్షికంగా దెబ్బతిన్నట్లు సమాచారం. మరోవైపు 563 డ్రోన్లను, 26 క్షిపణులను విజయవంతంగా నేల కూల్చినట్లు ఉక్రెయిన్ ఎయిర్‌ఫోర్స్ వెల్లడించింది. తాజా పరిస్థితుల నేపథ్యంలో రష్యా ఆర్థిక వ్యవస్థను దెబ్బతీసేలా అమెరికా అధ్యక్షుడు ట్రంప్ సుంకాల పెంపు సహా, మరిన్ని కీలక నిర్ణయాలు తీసుకుంటారని ఉక్రెయిన్ భావిస్తోంది. ఇదే విషయాన్ని జెలెన్‌స్కీ కూడా ప్రస్తావించారు. 'యుద్ధాన్ని ముగించేందుకు ఇచ్చిన అన్ని గడువులను రష్యా ఇప్పటికే అతిక్రమించింది. ఇరు దేశాల మధ్య శాంతి కుదిర్చించేందుకు చేసిన దౌత్య ప్రయత్నాలన్నీ విఫలమయ్యాయి' అని అన్నారు. జెలెన్‌స్కీతో ప్రత్యక్షంగా శాంతి చర్చలు జరిపేందుకు అమెరికా చేసిన ప్రతిపాదనను పుతిన్ తిరస్కరించడంపై ఇటీవల ట్రంప్ ఆగ్రహం వ్యక్తం చేసిన విషయం తెలిసిందే. ప్రత్యక్ష చర్చ లకు షెడ్యూలు ఖరారు కాకపోతే రెండు వారాల్లో నిర్ణయం తీసుకుంటానని గత శుక్రవారం ట్రంప్ వ్యాఖ్యానించారు.
మరోవైపు గురువారం రాత్రి ఉక్రెయిన్‌కు చెందిన 102 డ్రోన్లను నేల కూల్చినట్లు రష్యా రక్షణ శాఖ వెల్లడించింది. రష్యాలోని నైరుతి భాగమే లక్ష్యంగా ఉక్రెయిన్ డ్రోన్ దాడులకు దిగుతున్నట్లు పేర్కొంది. క్రాస్‌నోడార్ ప్రాంతంలోని అఫిప్‌స్కీ చమురుశుద్ధి కర్మాగారంపై డ్రోన్ దాడికారణంగా మంటలు చెలరేగినట్లు స్థానిక అధికారులు తెలిపారు. సమర రీజియన్‌లోని మరో చమురు శుద్ధి కేంద్రంపైనా ఉక్రెయిన్ డ్రోన్‌తో దాడి చేసినట్లు తెలు స్తోంది. రష్యా ఆర్థిక వ్యవస్థను దెబ్బ తీసేందుకు..చమురుశుద్ధి కేంద్రాలనే ఉక్రెయిన్ ప్రధానంగా ఎంచుకుంటోంది.

## బీహార్ మంత్రిని వెంటాడిన గామస్తులు!

**పాట్నా, ఆగస్టు 28:** మంత్రి తీరుపై జనం ఆగ్ర హించారు. గ్రామ సందర్శనకు వచ్చిన ఆయ నపై దాడికి ప్రయత్నించారు. తప్పించుకుని పారిపోయిన మంత్రిని కిలోమీటరు దూరం వరకు వెంబడించి తరిమారు.ఎన్డీయే పాలిత బీహార్‌లో ఈ సంఘటన జరిగింది. గతవారం రోడ్డు ప్రమాదంలో 9 మంది వ్యక్తులు మర ణించారు. ఈ నేపథ్యంలో గ్రామీణాభివృద్ధి మంత్రి శ్రావణ్ కుమార్, స్థానిక ఎమ్మెల్యేతో కలిసి బుధవారం ఉదయం జోగిపూర్ మలవాన్ గ్రామాన్ని సందర్శించారు. బాధిత కుటుంబాలను పరామర్శించి సంతాపం తెలిపేందుకు వారి ఇళ్ల వద్దకు వెళ్లారు. కాగా, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో అక్కడకు చేరుకున్నారు. మంత్రి శ్రావణ్ కుమార్, స్థానిక ఎమ్మెల్యేను వారు చుట్టుముట్టారు. గ్రామాన్ని ఆలస్యంగా సందర్శించడం, బాధిత కుటుం బాలపట్ల సానుభూతి చూపకపోవడం,ఎలాంటి పరిహారం ఇవ్వకపోవడంపై జనం ఆగ్రహిం చారు. అధికారజెడియూనేతలపై దాడికి ప్రయ త్నించారు. జనందాడినుంచి మంత్రి తప్పించు కోగా ఆయన బాడిగార్డు గాయపడ్డాడు. అనం తరం మంత్రి శ్రావణ్ కుమార్ తన కాన్వాయ్ వరకు పరుగెత్తారు. వాహనాల్లో పారిపోతున్న మంత్రి, ఎమ్మెల్యేను కిలోమీటరు దూరం వరకు గ్రామస్తులు వెంబడించి తరిమారు. అప్రమత్తమైన పోలీసులు జనాన్ని చెదర గొట్టారు. భద్రతను కట్టుదిట్టం చేశారు.

# గల్వాన్ తర్వాత తొలిసారి జిన్‌పింగ్, మోడీ ద్వైపాక్షిక భేటీ!



**న్యూఢిల్లీ, ఆగస్టు 28:** భారత్, చైనా సంబంధాలలో ఒక కీలక పరిణామం చోటుచేసుకోనుంది. సరిహద్దుల్లోని గల్వాన్ లోయలో 2020లో జరిగిన ఘర్షణల అనంతరం, ఏడేళ్ల సుదీర్ఘ విరామం తర్వాత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ తొలిసారిగా చైనాలో పర్యటించనున్నారు. చైనాలోని టియాంజిన్‌లో జరగనున్న షాంఘై సహకార సంస్థ (ఎస్సీఓ) శిఖరాగ్ర సదస్సు సందర్భంగా ఆయన చైనా అధ్యక్షుడు జీ జిన్‌పింగ్‌తో ద్వైపాక్షిక సమావేశంలో పాల్గొంటారు. ఆదివారం ఈ ద్వైపాక్షిక భేటీ జరగనుంది. జపాన్‌లో తన రెండు రోజుల పర్యటన ముగించుకుని ప్రధాని మోడీ నేరుగా చైనాకు వెళ్లనున్నారు. అధ్యక్షుడు జిన్‌పింగ్ ప్రత్యేక ఆహ్వానం మేరకు మోడీ ఈ సదస్సుకు హాజరవుతున్నారు. గత నాలుగేళ్లుగా వాస్తవా ధీన రేఖ (ఎల్ఏసి) వెంబడి నెలకొన్న ప్రతిష్టంభనకు తెరదించుతూ, పెట్రోలింగ్ నిర్వహించడంపై ఇరు దేశాలు ఇటీవలే ఒక ఒప్పందానికి వచ్చిన విషయం తెలిసిందే. ఈ సానుకూల వాతావరణంలో ఈ పర్యటన జరగ నుండటం ప్రాధాన్యతను సంతరించుకుంది. గతేడాది రష్యాలోని కజాన్‌లో జరిగిన బ్రిక్స్ సదస్సులో కూడా ఇరువురు నేతలు సమావేశమయ్యారు. ఈ నెల 19న చైనా విదేశాంగ మంత్రి వాంగ్ యీ ఢిల్లీలో ప్రధాని మోదీతో భేటీ అయి, ఎస్సీఓ సదస్సుకు రావాల్సిందిగా జిన్‌పింగ్ పంపిన ఆహ్వాన పత్రాన్ని స్వయంగా అందజేశారు.
ఈ సమావేశం అనంతరం ప్రధాని మోడీ స్పందిస్తూ, గతేడాది అధ్యక్షుడు జీ జిన్‌పింగ్‌తో భేటీ అయినప్పటి నుంచి ఇరు దేశాల ప్రయోజనాలకు, సున్నితత్వాలకు పరస్పరం గౌరవం ఇచ్చుకుంటూ సంబంధాలు స్థిరంగా ముందుకు సాగుతున్నాయి. టియాంజిన్‌లో జరగబోయే సమావేశం కోసం ఎదురుచూస్తున్నానని 'ఎక్స్' (ట్విట్టర్)లో పోస్ట్‌చేశారు. ప్రధాని మోడీ పర్యటన ఇరు దేశాల సంబంధాల మెరుగుదలకు, అభివృద్ధికి కొత్త ఊపు నిస్తుందని భారత్‌లో చైనా రాయబారి జూఫెయిహాంగ్ ఈ నెల 21న ఢిల్లీలో జరిగిన ఒక కార్యక్రమంలో వ్యాఖ్యానించారు. ఈ పర్యటనను విజయ వంతం చేయడానికి ఇరు దేశాల బృందాలు తీవ్రంగా కృషి చేస్తున్నాయని ఆయన తెలిపారు. సరిహద్దుల్లో శాంతి, ప్రశాంతతను కాపాడటం అత్యంత ముఖ్యమని, సరిహద్దు సమస్యకు న్యాయబద్ధమైన, పరస్పరం ఆమోద యోగ్యమైన పరిష్కారానికి భారత్ కట్టుబడి ఉందని ప్రధాని మోడీ స్పష్టం చేసినట్లు పిఎంఓ వెల్లడించింది.

# భారత్‌పట్ల ట్రంప్ వైఖరిపై డెమొక్రాట్ల ఫైర్!

**వాషింగ్టన్, ఆగస్టు 28:** రష్యా నుంచి చమురు కొనుగోలు చేస్తున్న విషయంలో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అనుసరిస్తున్న విధానాలపై స్వదేశంలోనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. రష్యా నుంచి అత్యధికంగా చమురు కొనుగోలు చేస్తున్న చైనా వంటి దేశాన్ని వదిలేసి, కేవలం భారత్‌ను మాత్రమే లక్ష్యంగా చేసుకోవడంపై డెమొక్రాటిక్ పార్టీకి చెందిన హౌస్ ఫారిన్ అఫైర్స్ కమిటీ తీవ్రంగామండిపడింది. ట్రంప్‌నిర్ణయాలు అమెరికా ప్రయోజ నాలకు, భారత్‌తో దశాబ్దాలుగా నిర్మించుకున్న సంబంధాలకు హానికరమని ఆరోపించింది. భారత దిగుమతులపై ట్రంప్ విధిస్తున్న టారిఫ్‌లు అమెరి కన్లనే నష్టపరుస్తున్నాయని, రెండు దశాబ్దాలుగా ఇరు దేశాలు నిర్మించుకున్న బలమైన సంబంధాలను దెబ్బతీస్తున్నాయని డెమొక్రాట్లు ఆరోపించారు. ఇదంతా చూస్తుంటే అసలు సమస్య ఉక్రెయిన్ కాదేమో అనిపిస్తోందంటూ సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ వేదికగా ఒక ప్రకటనలో విమర్శించారు. రష్యా నుంచి అత్యధికంగా ఇంధనాన్ని కొనుగోలు చేస్తున్న చైనాను వదిలేసి, కేవలం భారత్‌పైనే దృష్టి పెట్టడం గందరగోళ విధానమని వారు వెల్లడిం చారు. చైనా ఇప్పటికీ రాయితీధరలకు రష్యా చమురును కొనుగోలు చేస్తూనే ఉందని, కానీ ఆ దేశంపై ఎలాంటి చర్యలు లేవని వారు గుర్తుచేశారు. రష్యా చమురు వాణిజ్యానికి ముడిపెడుతూ ట్రంప్ ప్రభుత్వం భారత్‌పై అదనంగా 25 శాతం సుంకాలను విధించడంతో మొత్తం టారిఫ్‌లు 50 శాతానికి చేరాయి.
ఈ నిర్ణయంతో సుమారు 48.2 బిలియన్‌డాలర్ల విలువైన భారత ఎగుమ తులపై తీవ్ర ప్రభావం పడుతుందని మోదీ ప్రభుత్వం అంచనా వేస్తోంది. ఈ చర్య వల్ల అమెరికాకుజరిగే ఎగుమతులు వాణిజ్యపరంగా లాభదాయకం కావని, ఇది దేశంలో ఉద్యోగ నష్టాలకు, ఆర్థిక వృద్ధి మందగమనానికి దారి తీయవచ్చని అధికారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అయితే, ఈ ఒత్తిళ్లకు తలొగ్గే ప్రసక్తే లేదని భారత ప్రభుత్వం స్పష్టం చేసింది. ఇదిలా ఉండగా, ఫార్మాస్యూటికల్స్, ఎలక్ట్రానిక్ వస్తువుల వంటి కొన్ని కీలక రంగా లకు ఈ అదనపు సుంకాల నుంచి అమెరికా మినహాయింపు ఇవ్వడం భారత్‌కు కొంత ఊరటనిచ్చేఅంశం. గత కొన్నేళ్లుగా భారత్‌అమెరికా వాణిజ్య సంబంధాలు విస్తరిస్తున్నప్పటికీ, మార్కెట్ యాక్సెస్ వంటి అంశాలపై వివాదాలు కొనసాగుతూనే ఉన్నాయి. ముఖ్యంగా వ్యవసాయ, డెయిరీ రంగాల్లో తమకు మరింత ప్రాధాన్యత కల్పించాలని అమెరికా డిమాండ్ చేస్తుండటంతో వాణిజ్య ఒప్పంద చర్చలు నిలిచిపోయాయి.

## విదేశీ విద్యార్థులకు నాలుగేళ్లవరకే అనుమతి!

### స్టూడెంట్ వీసాలపై ఆంక్షలు పెంచిన అమెరికా

**వాషింగ్టన్, ఆగస్టు 28:** అమెరికాలో చదువుకుం టున్న, ఉన్నత చదువుల కోసం వెళ్లే ప్రయ త్నాల్లో ఉన్న విద్యార్థులకు ట్రంప్ సర్కారు మరో షాక్ ఇచ్చింది. ఇప్పటికే వీసాలపై పలు ఆంక్షలు అమలు చేస్తున్న అమెరికా తాజాగా మరో కీలక సవరణకు ప్రతిపాదనలు చేసింది. విదేశీ విద్యార్థులు తమ దేశంలో ఎక్కువ కాలం ఉండిపోకుండా కట్టడి చేసేందుకు ప్రయత్నం చేస్తోంది. విద్యార్థులు, ఎక్స్ఛేంజ్ విజిటర్లు, మీడియా ప్రతినిధులకు జారీచేసే వీసాలకు పరిమిత కాల గడువు విధిస్తూ ప్రతిపాదనలను సిద్ధం చేసింది. స్టూడెంట్ వీసాపై వచ్చిన వారు నాలుగేళ్లకు మించి అమెరికాలో ఉండకుండా నిబంధనలకు సవరణ చేయనుంది. ప్రస్తుతం ఎఫ్1, జే-1 వీసాలకున్న 'డ్యూరేషన్ ఆఫ్ స్టే' వెసులుబాటును కుదించనున్నట్లు సమాచారం. ఈ ఫ్లెక్సిబుల్ స్టూడెంట్‌వీసాలకు కూడా గడువు విధించేలా 'పరిమిత కాల నివాస అనుమతి'తో కూడిన వీసాలను మంజూరు చేయాలని డిపార్ట్ మెంట్ ఆఫ్ హోంల్యాండ్ సెక్యూరిటీ విభాగం ప్రతిపాదించింది. విదేశీ విద్యార్థులకు డ్యూరేషన్ ఆఫ్ స్టే వెసులుబాటు వల్ల భద్రతాపరమైన ఇబ్బందులు, అమెరికన్ల ప్రయోజనాలకు విఘాతం కలుగుతుందని పేర్కొంది.

# ఓట్లను దొంగిలిస్తే బీహార్ ప్రజలు సహించబోరు

## 'ఓటర్ అధికార్ యాత్ర'లో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ



**పాట్నా, ఆగస్టు 28:** 'ఓట్ చోర్ - గద్దీ ఛోడ్' అనే నినాదంతో 'ఓటర్ అధికార్‌యాత్ర' చేపట్టిన కాంగ్రెస్‌అగ్రనేత రాహుల్ గాంధీ బిజెపి, ఎన్నికల సంఘంపై విమర్శనాస్త్రాలు సంధిస్తు న్నారు. తమ ఓట్లను దొంగిలిస్తే బీహార్ ప్రజలు సహించబోరన్నారు. ఓటర్ల జాబితా నుంచి రాష్ట్ర వ్యాప్తంగా 65 లక్షల మంది ఓటర్ల పేర్లను తొలగించారని ఆక్షేపించారు. అందులో ఎక్కువ మంది బడుగు బలహీన వర్గాల వారే ఉన్నారని అన్నారు. సీతామఢీలో నిర్వహించిన ఓటర్ అధి కార్ యాత్రలో ఆయన మాట్లాడుతూ 'ఓట్ చోరీ' గురించి రానున్న రోజుల్లో మరిన్ని ఆధారాలు బయటపెడతానని అన్నారు. ఎన్నికల సంఘం, బిజెపి కుమ్మక్కైఓట్లను దొంగిలించాయి. గతంలో మహారాష్ట్ర, హర్యానా, కర్ణాటకలో ఇదే పంథా కొనసాగించారు. ఇప్పుడు బీహార్ వంతు. కానీ, ఇక్కడి ప్రజలు దీన్ని సహించరు అని అన్నారు. యాత్రలో భాగంగా స్థానిక సీతాదేవి ఆలయాన్ని రాహుల్ సందర్శించారు. ప్రత్యేక పూజలు నిర్వహించారు. అంతకుముందు కేంద్రంలోని ఎన్డీయే ప్రభుత్వం దొంగిలించిన ఓట్లతో ఏర్పడిందంటూ రాహుల్ విమర్శించారు. ప్రధాన మంత్రి కూడా ఓట్ల తస్కరణకు పాల్పడ్డారని ఆరోపించారు.

# సంక్షిప్తంగా..

## నేపాల్‌లో పెరుగుతున్న కలరా కేసులు



**ఖాట్మండు:** నేపాల్‌లోని పార్సా జిల్లాలో కలరా వ్యాధి వ్యాపిస్తున్నది. వారం నుంచి ఆ కేసులు ఎక్కువయ్యాయి. ఇప్పటి వరకు ముగ్గురు మృతిచెందారు. సుమారు 300 మంది అతిసారంతో అస్పత్రి పాలయ్యారు. కొందరి పరిస్థితి విషమంగా ఉన్నది. శుక్రవారం నుంచి బిర్‌కుంజ్ మెట్రో పాలిటన్ సిటీ ఆస్పత్రిలో డయేరియా వ్యాధి లక్షణాలతో చేరు తున్న వారి సంఖ్య పెరుగుతోంది. ర్యాపిడ్ టెస్టుల ద్వారా కలరా వ్యాపిస్తున్నట్లు గుర్తించారు. యాంటీజెన్ పరీక్షలో విబ్రియో కలరా 01 పాజిటివ్‌గా వస్తున్నారు. కాఠ్మాండులోని సెంట్రల్ ల్యాబ్ కూడా ఈ వ్యాధిని ధ్రువీకరించింది. కలరాకు చెందిన సీరో టైప్ బ్యాక్టీరియా వల్ల బంగ్లాదేశ్‌లోనూ తీవ్ర స్థాయి పరిస్థితులు తలెత్తే అవకాశం ఉన్నట్లు బిర్‌గుంజ్ ఆస్పత్రి డాక్టర్లు అంచనా వేశారు. బిర్‌గుంజ్‌లోని కొన్ని వార్డుల్లో కేసులు అధికంగా ఉన్నాయి. కొందరు కిడ్నీ సంబంధిత వ్యాధికి గురవుతున్నట్లు తెలుస్తోంది.

## అమెరికా ఉత్పత్తుల విక్రయాలపై పంజాబ్ వర్సిటీ బ్యాన్!

**అమృత్‌సర్, ఆగస్టు 28:** అమెరికా విధించిన భారీ దిగుమతి సుంకాలకు వ్యతిరేకంగా పంజాబ్‌కు చెందిన ఓ ప్రముఖ విశ్వవిద్యాలయం సంచలన నిర్ణయం తీసుకుంది. తమ క్యాంపస్‌లో కోకాకోలా, పెప్సీ వంటి అమెరికన్ శీతల పానీయాల అమ్మకాలను తక్షణమే నిలిపివేస్తున్నట్లు ప్రకటించింది. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఏకపక్ష వైఖరికి నిరసనగా దీనిని స్వదేశీ 2.0 ఉద్యమంగా అభివర్ణించింది. రష్యా నుంచి భారత్ చమురు కొనుగోలు చేస్తుందన్న కారణంతో భారతీయ వస్తువు లపై అమెరికా ఏకంగా 50 శాతం సుంకాలను విధించింది. పెంచిన ఈ సుంకాలు నిన్నటి నుంచి అమల్లోకి వచ్చాయి. ఈ నిర్ణయాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తూ పంజాబ్‌లోని లవ్లీ ప్రొఫెషనల్ యూని వర్సిటీ (ఎల్‌పియూ) ఈ నిరసనకు పిలుపునిచ్చింది. దేశంలోని అతిపెద్ద ప్రైవేట్ వర్సిటీలలో ఒకటైన ఎల్‌పియూ తీసుకున్న ఈ నిర్ణయం దేశవ్యాప్తంగా చర్చనీయాంశమైంది. వర్సిటీ ఛాన్సలర్, ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్) ఎంపీ అశోక్ కుమార్ మిట్టల్ స్పందించారు. అమెరికా చర్యను ఆర్థిక దౌర్జన్యంగా ఆయన అభివర్ణించారు.

## కిడ్నాప్ కేసులో కేరళ నటికి ఊరట!

**తిరువనంతపురం, ఆగస్టు 28:** కిడ్నాప్, దాడి కేసులో ప్రముఖ నటి లక్ష్మీ మీనన్‌కు కేరళ హైకోర్టులో తాత్కాలిక ఊరట లభించింది. ఓ ఐటీ ఉద్యోగిని అపహరించి, దాడి చేశారన్న ఆరోపణలపై ఆమెతో పాటు మరో ముగ్గురిపై కేసు నమోదైన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో సెప్టెంబర్ 17 వరకు ఆమెను అరెస్ట్ చేయవద్దని పోలీసులను ఆదేశిస్తూ ఉన్నత న్యాయస్థానం గురువారం మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. కొచ్చిలోని వెలాసిటీ అనే పబ్‌లో లక్ష్మీమీనన్ స్నేహితులకు, ఓ ఐటీ ఉద్యోగికి మధ్య వాగ్వివాదం జరిగింది. అనంతరం పబ్ నుంచి బయటకు వచ్చిన ఆ ఉద్యోగి కారును రైల్వే బ్రిడ్జి సమీపంలో అడ్డగించి, వాహనంలో నుంచి బలవంతంగా బయటకు లాగారని బాధితుడు తన ఫిర్యాదులో పేర్కొన్నాడు. తనను దుర్భాషలాడుతూ వారి కారులోకి ఎక్కించుకుని, దాడికి యత్నించి, ఆ తర్వాత అర్ధరాత్రి వదిలిపెట్టారని ఆరోపించాడు. ఈ ఘటనపై బాధితుడి ఫిర్యాదు మేరకు పోలీసులు లక్ష్మీమీనన్‌తో పాటు మరో ముగ్గురిపై కేసు నమోదు చేశారు. అదే సమయంలో ఈ గొడవకు సంబంధించిందంటూ ఒక వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది.

## బిక్షాటనను నిషేధించిన మిజోరం

**ఐజ్వాల్, ఆగస్టు 28:** మిజోరం రాష్ట్రాన్ని యాచకులు లేని ప్రాంతంగా మార్చే దిశగా అక్కడి ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. రాష్ట్రంలో భిక్షాటనను పూర్తిగా నిషేధిస్తూ రూపొందించిన మిజోరం యాచక నిషేధ బిల్లు, 2025ను అసెంబ్లీ ఏకగ్రీవంగా ఆమోదించింది. కేవలం నిషేధించడమే కాకుండా, యాచకులకు పునరావాసం కల్పించడం ఈ చట్టం ప్రధాన ఉద్దేశమని ప్రభుత్వం స్పష్టం చేసింది. రాష్ట్రంలో త్వరలో ప్రారంభం కానున్న సైరంగ్‌సిహ్ము రైల్వే లైన్ ఈ నిర్ణయానికి ప్రధాన కారణంగా తెలుస్తోంది. సెప్టెంబర్ 13న ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఈ రైలు మార్గాన్ని ప్రారంభించనున్నారు. కొత్త రైల్వే లైన్ అందుబాటులోకి వస్తే ఇతర రాష్ట్రాల నుంచి యాచకులు పెద్ద సంఖ్యలో తరలివచ్చే ప్రమాదం ఉందని ప్రభుత్వం భావిస్తోంది. ఈ నేపథ్యంలోనే ముందస్తు చర్యగా ఈ చట్టాన్ని తీసుకొచ్చింది. ఈ కొత్త చట్టం ప్రకారం, ప్రభుత్వం ఒక రిలీఫ్ బోర్డును, ఒక రిసీవింగ్ సెంటర్‌ను ఏర్పాటు చేస్తుంది. భిక్షాటన చేస్తూ పట్టుబడిన వారిని ఈ కేంద్రంలో తాత్కాలికంగా ఉంచి, 24 గంటల్లోగా వారి స్వస్థలాలకు లేదా వారి కుటుంబ సభ్యుల వద్దకు పంపిస్తారు. పునరావాసం కల్పించి, రాష్ట్రాన్ని యాచక రహితంగా మార్చడమే తమ లక్ష్యమని వివరించారు.

# బసవ ఎక్స్‌ప్రెస్‌కు శాశ్వత పరిష్కారం చూపని డిఆర్ఎస్ఒ

## - బ్రేకింగ్ సమస్యతో గంటలకొద్ది ఆలస్యం
## - ప్రశ్నల వర్షం కురిపిస్తున్న ప్రయాణికులు

**గుంతకల్లు రైల్వే, ఆగస్టు 28,ప్రభాతవార్త:** రాయలసీమ జిల్లాల మీదుగా మైసూరు-బాగల్‌కోట్-మైసూరు మధ్య తిరిగే బసవ ఎక్స్‌ప్రెస్‌లో ఏర్పడుతున్న బ్రేక్ ప్రెషర్ డ్రాపింగ్ సమస్య నాలుగు వారాలుగా ప్రయాణికులకు, రైల్వే యంత్రాంగానికి ఆందోళనలను గురిచేస్తోంది. రైల్వే శాఖ ఇంతవరకు యాంత్రిక లోపాన్ని పరిష్కరించకుండా కనీసం గుర్తించకపోవడాన్ని ప్రయాణిఇకులు ప్రశ్నల వర్షం కురిపిస్తున్నారు. ఈ నెల 5న మైసూరు నుండి బాగల్‌కోట్‌కు బయలుదేరిన నెంబర్ 17307బసవ ఎక్ స్ప్రెస్‌కు మాండ్యా, మద్దూరు స్టేషన్‌ల మధ్య రైలుకు చెందిన బ్రేక్ ప్రెషర్ డ్రాపింగ్ సమస్య తొలిసారిగా ఆటంకం వెలుగులోకి వచ్చింది. నాటి నుంచి ఈ రైలుకు అడపాదడపా ఈ యాంత్రిక సమస్యవాటిల్లుతూనే ఉంది. తాజాగా ఈ నెల 26న మంగళవారం రాత్రి బసవ ఎక్స్‌ప్రెస్ అనంతపురం రైల్వే స్టేషన్‌లో మొరాయించడంతో రెండు గంటలపాటు అనంతపురంలోనే నిలిచిపోయింది. బసవ ఎక్స్‌ప్రెస్ 22బోగీలతో తిరుగుతుంది. ప్రాథమిక నిర్వహణ(ప్రైమరీ మెయింటైనెన్స్) మైసూరు కోచింగ్ డిపో,కాగా సెకండరీ మెయింటైనెన్స్‌ను బాగల్‌కోట్ సి అండ్‌డబ్ల్యూ డిపోలు నిర్వహిస్తున్నాయి. ఈ రైలుకు రెండు ఫార్మేషన్ రేక్స్ వినియోగిస్తున్నారు. ఒక రేక్‌ను ఐసిఎఫ్‌కు చెందిన బోగీలు సర్దుబాటు చేసి నడిపేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. కానీ ప్రయాణీకులకు, రైల్వే సిబ్బందికి అంతుబట్టని సమస్యగా మారిన బసవ ఎక్స్‌ప్రెస్ ఫార్మేషన్ రేక్‌ను లక్నోలోని రైల్వే జాతీయ పరిశోధన సంస్థ అయిన ఆర్‌డిఎస్ఓ హుబ్లీ కోచింగ్ డిపోలో అనువణువునా క్షుణ్ణంగా పరిశీలించి రెండో బోగీలలో సమస్యను గుర్తించి మరమత్తుల నిర్వహణ నిమిత్తం హుబ్లీ కోచింగ్ డిపోలోనే ఉంచి,మిగిలిన బోగీలతో కూడిన రేక్‌ను నడిపేందుకు అనుమతించినట్లు రైల్వే వర్గాలు చెబుతున్నాయి. అయినా బసవ ఎక్స్‌ప్రెస్‌ను బ్రేకింగ్ సిస్టమ్ సమస్యలు పునరావృతం అవుతున్నాయి. యాంత్రిక విభాగంలో నిష్ణాతులైన ఆర్‌డిఎస్ ఓ మెకానికల్ ఇంజనీయర్ల నిపుణుల బృందం ఏం గుర్తించింది, ఏం నిర్ధారించింది, సమస్య పరిష్కారానికి ఏం సలహా సూచనలు చేసిందని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. యాంత్రిక సమస్యతో రైలు గంటల కొద్ది ఆలస్యంగా నిలిపోవడం, అదృష్టవశాత్తు ప్రయాణికుల ప్రాణాలకు ఎలాంటి సమస్య ఏర్పడకుండా ప్రాణాలను సైతం లెక్కచేయకుండా లోకోపైలట్లు,గార్డులు,సిఅండ్‌డబ్ల్యూ సిబ్బంది ఎప్పటికప్పుడు సకాలంలో స్పందించి సమయస్ఫూర్తితో వ్యవహరించి రైలును ఎలాగోలా నెట్టుకొస్తున్నారు.

# సిఎం చేస్తున్న అభివృద్ధి కృషికి దేవుని ఆశీస్సులు కోరాను :మంత్రి కొల్లురవీంద్ర



**తిరుమల,ఆగస్టు 28 ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్‌ను అన్ని విధాలా అభివృద్ధి చేసే దిశగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు శ్రమ,చేస్తున్న కృషికి ఏడుకొండల వేంకటేశ్వరస్వామి ఆశీస్సు లు ఉండాలని వేడుకున్నట్లు రాష్ట్రమంత్రి కొల్లురవీంద్ర తెలిపారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చామని, ,ఇంకా పేదప్రజలు ఆర్థికంగా అభివృద్ధి చెంద డానికి అవసరమైన మౌళిక సదు పాయాల కల్పనపై సిఎం పట్టుదలతో అమలుచేసేందుకు చూస్తున్నారన్నారు. గురువారం ఉదయం రవీంద్ర విఐపి బ్రేక్ దర్శనాల సమయంలో శ్రీవారిని దర్శించుకున్నారు. ఆలయ అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.



:వినాయక ఉత్సవ పందిరిలో ఎన్టీఆర్ జిల్లా కలెక్టరు లక్ష్మీశ

# రాష్ట్రంలో వాడ,వాడల గణపతి ఉత్సవాలు

**విజయవాడ,ఆగస్టు27,ప్రభాతవార్తప్రతినిధి:**రాష్ట్రవ్యాప్తంగా ఊరూరా, వాడవాడలా గణనాథులు అందంగా విభిన్న రూపాల్లో కొలువుదీరారు. చిన్నా, పెద్దా తేడా లేకుండా భక్తులు స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రజాప్రతినిధులు వినాయకుని సేవలో తరించారు. గుంటూరు, విజయవాడలో భారీ వినాయక ప్రతిమలను ఏర్పాటు చేశారు. 16 టన్నుల మట్టితో: విజయవాడ ఇంద్రకీలాద్రిపై శ్రీనటరాజస్వామి ఆలయం, చిన్న రాజగోపురం ముందు కొలువైన గణపతి స్వామి వార్లకు పూజా కార్యక్రమాలు నిర్వహించారు. దూండీ గణేష్ సేవ సమితీ ఆధ్వర్యంలో 72 అడుగుల భారీ గణనాథుడిని విజయవాడ సితార సెంటర్‌లో ఏర్పాటు చేశారు. ఎంపీ కేశినేని చిన్ని కుటుంబసభ్యులతో కలిసి ప్రత్యేక పూజను నిర్వహించారు. వినాయకుని అనుగ్రహంతో మంచి కార్యక్రమాలన్నీ విజయవంతం కావాలని మైసూర్ దత్త పీఠాధిపతి గణపతి సచ్చిదానంద స్వామి అన్నారు. విజయవాడ పటమట దత్తపీఠంలో సామూహిక వినాయక వ్రతాలు నిర్వహించారు. గుంటూరులో 99 అడుగుల మట్టి విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. గంగా నది తీరం నుంచి తెచ్చిన 16 టన్నుల మట్టితో ఈ విగ్రహాన్ని రూపొందించారు. కాణిపాకం శ్రీ వరసిద్ధి వినాయక స్వామికి రాష్ట్ర ప్రభుత్వం తరఫున మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి పట్టు వస్త్రాలను సమర్పించారు. తర్వాత వినాయక స్వామి వ్రతకల్పంలో పాల్గొన్నారు. రాష్ట్ర ప్రజలంతా సుఖ సంతోషాలు, ఆయురారోగ్యాలతో ఉండాలని పరిశ్రమల శాఖ మంత్రి టీజీ భరత్ వినాయకుడిని కర్నూలులో వేడుకున్నారు. అనంతపురం జిల్లా రాయదుర్గంలో సుప్రసిద్ధ శ్రీ దశభుజ గణపతి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. 14 వ శతాబ్దంలో నిర్మించిన ఈ ఆలయంలో వినాయకుడు 15 అడుగుల ఎత్తు, 12 అడుగుల వెడల్పు, 10 చేతులు కలిగిన ఒకే రాతిలో చెక్కబడి ఉంటది. 1100 ఏళ్ల చరిత్ర కలిగిన స్వామివారు: విశాఖ ఎంవీ సిటీ అతి పెద్ద గేటెడ్ కమ్యూనిటీలో ఏర్పాటు చేసిన వినాయకుడిని దర్శించుకున్న స్థానికులు ప్రత్యేక పూజలు చేశారు. శ్రీకాకుళం విజయగణపతి ఆలయానికి పెద్ద ఎత్తున భక్తులు పోటెత్తారు. దేవాలయంలో రంగు రంగుల పూలతో అందంగా అలంకరించారు. తూర్పుగోదావరి జిల్లా బిక్కవోలు శ్రీలక్ష్మీ గణపతి స్వామివారి ఆలయంలో వినాయక చవితి వేడుకలు ఘనంగా ప్రారంభమయ్యాయి.

# రాజ్యాంగంలో మీడియా స్వేచ్ఛ అనేది ఎక్కడా లేదు

## - రాష్ట్ర మీడియా అకాడమీ చైర్మన్ ఆలపాటి సురేష్



**విజయవాడ,ఆగస్టు28,ప్రభాతవార్తప్రతినిధి:** భారత రాజ్యాంగంలో మీడియా స్వేచ్ఛ అనేది ఎక్కడా లేదని.. భావప్రకటన స్వేచ్ఛ పేరుతో ఇష్టం వచ్చినట్లుగా అబద్దాలు ప్రచారం చేయడం సరికాదని ఏపీ మీడియా( ప్రెస్) అకాడమీ చైర్మన్ ఆలపాటి సురేష్ వ్యాఖ్యానించారు.సీఆర్ మీడియా అకాడమీ ఆధ్వర్యంలో అమరావతిపై అబద్ధపు ప్రచారం, భావ ప్రకటన స్వేచ్ఛ అనే అంశంపై సెమినార్ నిర్వహించారు. ఈ సందర్భంగా సీఆర్ మీడియా అకాడమీ చైర్మన్ ఆలపాటి సురేష్ మాట్లాడుతూ రాష్ట్ర విభజన సమయంలో ఎంతోమంది కన్నీరు పెట్టారన్నారు. ఆంధ్ర ప్రాంత ప్రజల కోసం ఒక రాజధానిగా అమరావతిని ఆనాటి ప్రభుత్వం ప్రకటించిందని, రాజకీయంగా అప్పుడు అందరూ ఆమోదం తెలిపారని గుర్తు చేశారు. ప్రజల సహకారంతో వేల కోట్ల రూపాయల అభివృద్ధి పనులు చేపట్టారని చెప్పారు. అయితే ప్రభుత్వం మారగానే అమరావతికి గ్రహణం పట్టిందన్నారు. రాజధానిని పూర్తిగా చంపేలా కుట్రలు చేశారని తెలిపారు. రాజధాని కోసం త్యాగాలు చేసిన రైతులను అవమానించారని, అమరావతిపై బురద జల్లడమే కాకుండా కుట్రలు చేశారని మండిపడ్డారు. మూడు రాజధానుల పేరుతో పక్కా ప్లాన్‌తో అమరావతి లేకుండా చేయాలని చూశారన్నారు. ఈ క్రమంలోనే అమరావతి ముంపు ప్రాంతం అని ప్రచారం చేయించారని చెప్పారు. ఇన్ సైడ్ ట్రేడింగ్ అని ప్రచారం చేయగా.. అదేం లేదని హైకోర్టు తీర్పు ఇచ్చిందని ఆలపాటి సురేష్ అన్నారు. హైకోర్టు తీర్పును సుప్రీంకోర్టు కూడా సమర్థించిందని గుర్తు చేశారు. అయితే మళ్లీ ఇప్పుడు అమరావతి మునిగిపోతుందంటూ అసత్య ప్రచారం మొదలైందన్నారు. సోషల్ మీడియాతో పాటూ ఒకవింగ్ ప్రధాన మీడియాలో అమరావతి చెరువు అంటూ కథనాలు రాశారన్నారు. రాజధాని ప్రాంతంలో వందల ఏళ్లుగా ప్రజలు నివాసాలు ఉంటున్నారని తెలిపారు. మొన్న వచ్చిన వరదలకే మునిగిపోయిందని రాశారని.. దీనిపై ప్రశ్నిస్తే.. భావ ప్రకటన స్వేచ్ఛ మాకు లేదా అని అంటున్నారని చెప్పారు. నిజాన్ని వక్రీకరించి.. దుర్మార్గంతో అబద్దాలు ప్రచారం చేయడం.. భావ ప్రకటన స్వేచ్ఛ కిందకు వస్తుందా.. అంటూ నిలదీశారు. నిజాన్ని కాదని అబద్దాలు చెప్పే హక్కు ఎవరికీ ఉండదని పేర్కొన్నారు. హక్కుల గురించి మాట్లాడేవారికి నిజాలు చూపే ధైర్యం ఉండాలంటూ ఆలపాటి సురేష్ అన్నారు. రాజ్యాంగం పేరుతో భావ ప్రకటనా స్వేచ్ఛను దుర్వినియోగం చేయడం ఎంత వరకు సమంజసమని ప్రశ్నించారు. కొన్ని భావస్వేచ్ఛ హక్కుల ద్వారా వచ్చిన హక్కులే మీడియాకు కూడా వర్తిస్తున్నాయని, ఎవరైనా రాజ్యాంగ వ్యవస్థ లకు కట్టుబడే పని చేయాలని గుర్తు చేశారు. మీడియా సమాజ శ్రేయస్సు, సమాజ హితం కోసం పని చేయాలని హితవుపలికారు. అమరావతిని ఎదగకుండా చేసే కుట్ర జరుగుతుందన్నారు. అందుకే పదే పదే అబద్దాలు ప్రచారం చేస్తూ అమరావతిపై విషం చిమ్ముతున్నారని చెప్పారు.ఆంధ్రప్రదేశ్ హైకోర్టు విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ టీ. సునీల్ చౌదరి మాట్లాడుతూభారత రాజ్యాంగం ఇచ్చిన భావప్రకటన స్వేచ్ఛతో పాటు దానికి సంబంధించిన బాధ్యతలను కూడా పాటించాల్సిన అవసరం ఉందన్నారు.

# పోలీస్ కస్టడీకి నిడిగుంట అరుణ



**కోవూరు (నెల్లూరు), ఆగస్టు 28 ప్రభాతవార్త :** ఒంగోలు జైలులో రిమాండ్ ఖైదీగా ఉన్న లేడీ డాన్ నిడిగుంట అరుణను కోర్టు ఉత్తర్వుల మేరకు గురువారం కోవూరు పోలీసులు తమ కస్టడీలోకి తీసుకున్నారు. ఈ మేరకు మూడు రోజుల పాటు అరుణను కోవూరు పోలీస్‌స్టేషన్‌లో పోలీసు అధికారులు కీలక సమాచారం చేపట్టేలా చర్యలు తీసుకోవడం జరుగుతుంది. ముఖ్యంగా రౌడీ షీటర్ జీవిత ఖైదు అనుభవిస్తున్న శ్రీకాంత్ పెరోల్ ఘటనలో అరుణ కీలకంగా పనిచేయడం విధితమే. ఈ మేరకు పోలీసు ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు అరుణ దగ్గర పూర్తిస్థాయిలో సమాచారం రాబట్టేందుకు కోవూరు పోలీసులు ప్రత్యేక చర్యలు చేపట్టారు. ఈ మూడు రోజుల పాటు శ్రీకాంత్ పెరోల్‌కు సంబంధించిన కీలక సాక్ష్యాన్ని సేకరించే పనిలో పోలీసులు నిమగ్నమయ్యారు.

# కాణిపాకంలో త్వరలో వేదపాఠశాల ప్రారంభం

## - రాష్ట్రంలో 300 ఆలయాలకు పాలక మండలి ఏర్పాటు : మంత్రి ఆనం రామనారాయణరెడ్డి



**కాణిపాకం, ఆగస్టు 28 ప్రభాతవార్త:** రాషంలోని వైధిక యూనిర్సిటీ అనుమతులు తీసుకుని కాణిపాకం దేవస్థానంలో వేదపాఠశాలను ప్రారంభిస్తామని రాష్ట్ర దేవాదాయ, ధర్మాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి అన్నారు. కాణిపాకం దేవస్థానంలో జరుగుతున్న స్వామివారి బ్రహ్మోత్సవాల్లో భాగంగా బుధవారం వినాయకచవితి సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం తరపున మంత్రి స్వామివారి పట్టు వస్త్రాలను సమర్పించారు. అనంతరం భక్తుల సౌకర్యార్థం సుమారు 4 కోట్లు రూపాయలతో అధునాతనంగా నిర్మించిన అన్నప్రసాద వితరణ భవన్‌ను మంత్రి ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుత కూటమి ప్రభుత్వం సనాతన ఆచారాలకు, సనాతన ధర్మానికి ప్రాధాన్యతనిస్తోందని తెలిపారు. ఈమేరకు వైదిక యూనివర్సిటీ అనుమతులు తీసుకుని కాణిపాకంలో త్వరలో వేదపాఠశాల ప్రారంభించనున్నట్లు తెలిపారు. అలాగే రాష్ట్రంలో 600 ఆలయాలకు పాలకమండళ్ళను నియమించడం జరిగిందన్నారు. మిగిలిన మరో 300 ఆలయాలకు కూడా పాలక మండలిల ఏర్పాటు ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఇందులో భాగంగా రాష్ట్రంలోని ప్రధాన ఆలయాలైన కాణిపాకం,శ్రీకాళహస్తి, శ్రీశైలం, అన్నవరం, దుర్గగుడి, ద్వారకా తిరుమల, సింహాచలం ఆలయాలకు పాలకమండలిల ఏర్పాటుకు సీఎం ఆదేశాల మేరకు నోటిఫికేషన్ విడుదల చేసినట్లు తెలిపారు. త్వరలో ఈఆలయాలకు పాలకమండలిలను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. అలాగే దేవాదాయశాఖలో ఖాళీగా వున్న 500 పోస్టులను త్వరలో భర్తి చేయడానికి చర్యలు తీసుకుంటున్నట్లు మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి తెలిపారు. రాష్ట్రంలో ప్రస్తుతం రాష్ట్రంలోని 5,250 ఆలయాలకు ధూపదీప వైవేద్యం కోసం ప్రతి నెలా 10 వేల రూపాయలు వంతును నిధులను ఆలయాలకు చెల్లిస్తున్నట్లు మంత్రి రామనారాయణరెడ్డి తెలిపారు. రాష్ట్రంలోని అన్ని ఆలయాల్లో జరిగే నిత్యకైంకర్యాలు, పూజాధి కార్యక్రమాలు ఆగమ శాస్త్రం ప్రకారమే జరగాలని, ఇందులో పాలకమండలిలు, అధికార యంత్రాంగం, ప్రభుత ం కాని జోక్యం చేసుకోకూడదని ప్రభుత్వం జీఓ విడుదల చేసినట్లు తెలిపారు. ముఖ్యంగా రాష్ట్రంలో ఎటువంటి ఆటంకాలు లేకుండా రాష్ట్రం సర్వతోముఖాభివృది సాధించే విధంగా ఆశీర్వాదం అందించాలని స్వామివారికి తాము వేడుకున్నట్లు మంత్రి ఆనం తెలిపారు. ఈవిలేకరుల సమావేశంలో జిల్లా కలెక్టర్ సుమిత్‌కుమార్, దేవాదాయశాఖ కమీషనర్ రామచంద్రమోహన్, పూతలపట్టు, చిత్తూరు ఎమ్మెల్యేలు కలికిరి మురళీమోహన్, గురుజాల

# దుర్గమ్మ ఆలయంలో వేడుకగా వినాయక చవితి ఉత్సవాలు



**ఇంద్రకీలాద్రి, ఆగస్టు 28, ప్రభాతవార్త** దుర్గమ్మవారి ఆలయంలో బుధవారం వినాయకచవితి ఉత్సవాలను వేడుకగా నిర్వహించారు. శ్రీ నటరాజస్వామి వారి ఆలయ ప్రాంగణంలో వున్న శ్రీ గణపతి స్వామి వారి ఆలయం నందు, కొండపైన చిన్న రాజగోపురం వద్ద వేంచేసియున్న శ్రీ మహాగణపతి స్వామివారికి (మృత్తికా గణపతిని ఇక్కడ ఏర్పాటు), చేసి ఉత్సవాలు ప్రారంభించారు. 27న ఉదయం 8 గంటలకు విఘ్నేశ్వర పూజ, కలశస్థాపన, శ్రీ గణపతి హోమం, కథా శ్రవణం కార్యక్రమాలను చిన్నరాజగోపురం వద్ద నిర్వహించారు. సాయంత్రం 4 గంటలకు ఆవాహన దేవతా హోమాలు, హారతి, మంత్రపుష్పం, తీర్థప్రసాద వినియోగం జరపగా ఇఓ వికె శీనానాయక్ పాల్గొన్నారు. 28 ఉదయం 8 గంటలకు శ్రీ గణపతి హోమం సాయంత్రం 4 గంటలకు ఆవాహన దేవతా హోమాలు, హారతి, మంత్రపుష్పం, తీర్థప్రసాద వినియోగం జరిపించారు.

# రూ.4 కోట్లు నూతన అన్నదాన భవన్ ప్రారంభం

**కాణిపాకం, ఆగస్టు 28 ప్రభాతవార్త:** కాణిపాకం శ్రీవరసిద్ది వినాయకస్వామివారి దేవస్థానంలో భక్తుల సౌకర్యార్థం నూతనంగా అధునాతనంగా నిర్మించిన అన్నదాన భవన్‌ను మంత్రి ఆనం రామరామనారాయణ రెడ్డి ప్రారంభోత్సవం చేశారు. కాణిపాకం దేవస్థానంలో జరుగుతున్న స్వామివారి బ్రహ్మోత్సవాల్లో భాగంగా బుధవారం వినాయకచవితి సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం తరపున మంత్రి స్వామివారి పట్టు వస్త్రాలను సమర్పించారు. అనంతరం భక్తుల సౌకర్యార్థం సుమారు 4 కోట్లు రూపాయలతో అధునాతనంగా నిర్మించిన అన్నప్రసాద వితరణ భవనాన్ని రాష్ట్ర దేవాదాయ,ధర్మాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి, జిల్లా కలెక్టర్ సుమిత్‌కుమార్, దేవాదాయశాఖ కమీషనర్ రామచంద్రమోహన్, పూతలపట్టు, చిత్తూరు ఎమ్మెల్యేలు కలికిరి మురళీమోహన్, గురుజాల జగన్‌మోహన్‌లతో కలసి ప్రారంభించారు. ఈసందర్భంగా మంత్రి నూతన అన్నదాన భవన్‌లోనే అధికారులు, ఎమ్మెల్యేలతో కలసి అన్నప్రసాదాన్ని స్వీకరించారు.

# కాణిపాకంలో వైభవంగా ధ్వజారోహణం

**కాణిపాకం, ఆగస్టు 28 ప్రభాతవార్త:** కాణిపాకం శ్రీవరసిద్ధి వినాయకస్వామివారి దేవస్థానంలో జరుగుతున్న స్వామివారి వార్షిక బ్రహ్మోత్సవాలలో భాగంగా గురువారం ధ్వజారోహణం కార్యక్రమం అత్యంత ఘనంగా జరిగింది. ఆలయంలో 21 రోజులుపాటు స్వామివారి వార్షిక బ్రహ్మోత్సవాలు జరుగనున్నాయి. ఇందులో భాగంగా తొమ్మిది రోజులు పాటు జరిగే నవరాత్రి బ్రహ్మోత్సవాల్లో భాగంగా గురువారం ధ్వజారోహణం, అంకురార్పణ జరిగింది. ఈమేరకు ఉదయం స్వాతినక్షత్రం, శుభ తులాలగ్నం నందు ఉదయం 9.30 గంటల నుండి 10.10 గంటల మధ్య ధ్వజారోహణం కార్యక్రమాన్ని నిర్వహించారు. బ్రహ్మోత్సవాలకు బ్రహ్మదిదేవతలను ఆహ్వానించేందుకు ధ్వజారోహణం చేయడం ఆనవాయితీ. దుష్ట శకునాలు తగలకుండా బ్రహ్మోత్సవాలను విజయవంతం చేయడానికి అంకురార్పణ చేస్తారు. ఉదయం ధ్వజపటాన్ని ఊరేగింపుగా తీసుకువచ్చి అర్చకస్వాములు ముందుగా స్వామివారి మూలవిరాట్‌కు ప్రత్యేక అభిషేకాలను నిర్వహించి ధూపదీప నైవేద్యాలను సమర్పించారు. అనంతరం ప్రధాన ఆలయంలలోని నూతన బంగారు ధ్వజస్థంభం వద్ద విఘ్నేశ్వరపూజ, అనుజ్ఞ, స్థలశుద్ధి, పుణ్యాహావాచనం, వాస్తుశాంతి, నవసంధిబలి, కలశపూజ, మూషికయాగం, ధ్వజపటపూజ, న్యాయాభిషేకం, భావనాభిషేకం నిర్వహించారు. అనంతరం బ్రహ్మోత్సవాలను దిగ్విజయంగా జరగడానికి, ఉత్సవాలకు బ్రహ్మాది దేవతలను ఆహ్వానిస్తూ బంగారు ధ్వజస్థంభంపై మూషికపటాన్ని ఎగురవేశారు. అనంతరం బంగారు ధ్వజస్థంభానికి పాలు, పెరుగు వంటి పలు రకాల సుగంధ ద్రవ్యాలతో పంచామృతాభిషేకం నిర్వహించారు. అనంతరం వేదపండితులు చతుర్వేద పారాయణం చేసి మరోమారు ధూపదీపనైవేద్యాలను సమర్పించారు. బ్రహ్మోత్సవాల సందర్భంగా ఆలయంలో అంకురార్పణ కార్యక్రమాన్ని శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈమేరకు ఆర్చకులు గ్రామ సమీపంలో పుట్ట మన్ను సేకరించి మంగళ వాయిద్యాల నడుమ
ఊరేగింపుగా తీసుకువచ్చి ప్రధాన ఆలయంలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన యాగశాలలో అంకురార్పణ గావించారు. ఈ యాగశాలలో నవరాత్రి దీక్షాహోమాన్ని శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈసందర్భంగా అర్చక స్వాములు అష్టోత్తర కలశాలను (108) ఏర్పాటు చేసి పూజలు చేసి కలశస్థాపన, అగ్నిప్రతిష్టహోమం నిర్వహించారు.

అనంతరం బ్రహ్మోత్సవాలను దిగ్విజయంగా నిర్వహించడానికి కంకణబద్దులై ఆలయ ఈఓ పెంచల కిషోర్, అర్చకులు ఆచార్య రక్షాబంధనాన్ని ధరించారు.

# ఎపి - ఒరిస్సామధ్య స్తంభించిన రవాణా

**చింతూరు ఆగస్టు 27 ప్రభాతవార్త** గత మూడురోజులుగా ఎగువ ప్రాంతాల్లో కురుస్తున్న కుంభ వృష్టితో చింతూరు వద్ద శబరి నది ఉగ్రరైపం భయపెడుతుంది.గురువారం ఉదయం ఆరుగంటల చింతూరు వద్ద 38.5అడుగులు ఉన్న శబరి నది నీటి మట్టం సాయంత్రానికి కాస్త తగ్గి 36.5అడుగులకు చేరింది.భద్రాచలం వద్ద గోదావరి నది నీటి మట్టం క్రమ క్రమంగా పెరుగుతుంది.గురువారం సాయంత్రం భద్రాచలం వద్ద గోదావరి నది నీటి మట్టం 38.3అడుగులు ఉండగా తెల్లవారే కల్ల భద్రాచలం వద్ద గోదావరి నది నీటిమట్టం 48 అడుగులు దాటవచ్చని ప్రచారం జరుగుతుంది. శబరి నది వరద స్థాయి భయపెడుతుంటంతో అధికారులు అప్రమత్తమయ్యారు.ఎపి-ఒరిస్సాలను కలిపే జాతీయ రహదారి యన్.హెచ్.326 వరద నీటిలో మునిగిపోయింది.రెండు రాష్ట్రాల మధ్య రాకపోకలు పూర్తిస్థాయిలో నిలిచిపోయాయి.చింతూరు మండలం నిమ్మలగూడెం-కుయుగూరు గ్రామాల మధ్య జాతీయ రహదారి ఎన్.హెచ్.326పై లారీ వరదనీటిలో మునిగిపోయింది.శబరి ఎగువ ప్రాంతాల్లో మంగళవారం తెల్లవారుజాము నుండి రాత్రి 8గంటల వరకు,గురువారం కూడా ఎడతెరిపి లేకుండా కుంభ వృష్టి కురిసింది.ఇప్పటికే శబరి నది ఎగువ ప్రాంతాల్లో ఉన్న ఒరిస్సా తీరానికి ఆనుకోని వాయవ్య బంగాళాఖాతంలో అల్పపీడనం ఎర్పడింది.దాంతో ఒరిస్సా వ్యాప్తంగా భారీ వర్షాలు కురుస్తున్నాయి.తెలంగాణాలోని దాదాపు అన్ని జిల్లాలకు వాతావరణ శాఖ రెడ్ అలర్ట్ జారీచేసింది.భద్రాచలం వద్ద గోదావరి నది నీటిమట్టం కేవలం పెరుగుతుండటంతో శబరి పరివాహ ప్రాంతాలకు వరద ముప్పు పొంచి ఉంది.శబరినదిలో ప్రమాదకరస్థాయిలో వరదనీరు వచ్చిచేరుతుండటంతొ అదే స్థాయిలో గోదావరిలో వరదనీరు పెరుగుతుండటంతో ప్రమాదకర పరిస్థితి నెలకొంది.అయితె మహారాష్ట్రతో పాటు గోదావరి ఎగువ ప్రాంతాల్లో కుంభ వృష్టి కారణంగా గోదావరి ఉపనదులు పొంగి ప్రవహిస్తున్నాయి.ఛత్తీస్‌ఘడ్‌లో ఇంద్రావది నది ప్రమాదకర స్థాయిలో జగ్దల్‌పూర్ వద్ద 5.40మీటర్లు కాగా ప్రస్తుతం 5.20 నుంచి కాస్త తగ్గుముఖం పట్టినట్టు స్థానికులు తెలిపారు.అయితె శబరి నది ఉగ్రరూపంతో చింతూరు నుంచి వి.ఆర్.పురం మండలాన్ని కలిపే రహదారి మొత్తం నీటమునిగిపోయింది.దాదాపు వంద గ్రామాలకు రహదారి సౌకర్యం లేకుండా పోయింది.శబరి నదికి ఉపనది అయిన సీలేరు నదిపై ఉన్న దాదాపు ఆరు భారీ ప్రాజెక్టుల్లో పెద్దగా నీటి నిలువలు లేవని,ప్రస్తుతానికి ప్రమాదం ఏమి లేదని అధికారులు సూచిస్తున్నారు.అయినా గురువారం శబరి నది వరద స్థాయిని పరిశీలిస్తున్న అధికారులు లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని,అవసరమైతె సురక్షిత ప్రాంతాలకు తరలివెళ్ళ.

**GREATER VISAKHAPATNAM MUNICIPAL CORPORATION**
**VISAKHAPATNAM**

**Engineering Section /SE (Works-II) / EE (Works-IV)**
**EXPRESSION OF INTEREST**

**Provide services to GVMC for a proposed "Provide Services to GVMC for the proposed "Study Tour for Hon'ble Ward Members on Developmental Activities taken up under Swachh Bharath Mission / Smart City** at Urban Local bodies Jaipur, Jodhpur, Jaisalmeer and Udaipur for a period of 8 days and 7 nights.

The documents containing terms & conditions may be downloaded from website of Further details at http://www.apeprocurement.gov.in **(Tender ID : 839798)**

Further details at **Superintending Engineer**, GVMC Main Office, Visakhapatnam, e-mail : **eegvmcpw3@gmail.com,**
**Cell No : 7729995941.**

For COMMISSIONER (GVMC)

**ANDHRA PRADESH CAPITAL REGION DEVELOPMENT AUTHORITY**
**Lenin Center, Governerpet, Vijayawada - 520002 (A.P.)**

**E Procurement Short Tender Notice**

**NIT No. 75/MAU61/736/2025-LEG-MAU61, Dated: 26.08.2025**
Name of Work : Tenders are Invited for Empanelment of Legal Firms for a Period of Two Years

**NIT No. 80/Proc/MAU61-USI0HB(BG)/10/2025-HB-Part (1), Dated: 26.08.2025**
Name of Work : RFP for Selection of an Agency for Conceptualization, Installation and Operation of Experience Centre @ APCRDA Project Office, Amaravati

The bid can be downloaded on AP e-procurement portal from **28.08.2025 to 06.09.2025 up to 14.00 Hrs.** Due date for submission of Bid is **06.09.2025 up to 15.00 Hrs**, Technical bid opening **06.09.2025 @16.00Hrs**. For further details Please refer to **www.apeprocurement.gov.in and www.crda.ap.gov.in.**

**E Procurement Tender Notice**

**NIT No. 19/MAU61-USI0HB(OTH)/367/2025-HB Dt.28.08.2025.**
Name of Work: "Providing Un-Skilled workers for attending the services of cleaning and dusting the case records, placing in serial, making them available to the posting section and also other works in the High Court of Andhra Pradesh, Nelapadu, Amaravati for a period of 1 Year"– Estimate Cost **Rs.3,41,26,000/-**

The bid can be downloaded on AP e-procurement portal from **29.08.2025** to **12.09.2025 up to 14.00 Hrs.** Due date for submission of Bid **12.09.2025 up to 15.00 Hrs,** Technical bid opening **12.09.2025 @16.00 Hrs.** For further details please refer to **www.apeprocurement.gov.in and www.crda.ap.gov.in**

**E Procurement short Tender Notice (Third Call)**

**NIT No. 12/MAU61-USI0HB(BG)/7/2025-IFR2/3rd call Dt.26.08.2025.**
Name of Work: "Providing Comprehensive Annual Maintenance Contract to Daikin make Air Conditioning Units Installed in the buildings of the High Court (Main building and Annexe building) of Andhra Pradesh, Nelapadu, Amaravati,for the period of 1 Year"– Estimate Cost **Rs.79,50,000/-**

The bid can be downloaded on AP e-procurement portal from **29.08.2025 to 02.09.2025 up to 14.00 Hrs.** Due date for submission of Bid **02.09.2025 up to 15.00 Hrs,** Technical bid opening **02.09.2025 @16.00Hrs.** For further details please refer to **www.apeprocurement.gov.in and www.crda.ap.gov.in**


**Sd/- Commissioner, APCRDA, Vijayawada.**

# భారీ వర్షాలపై తెలంగాణ మాజీ సిఎం కెసిఆర్ ఆందోళన

## సహాయకచర్యలు చేపట్టాలని కెటిఆర్‌కు ఆదేశం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఆగస్టు 28:** రాష్ట్రంలో అతి భారీ వర్ష సూచన తెలంగాణలో కురుస్తున్న కుండపోత వర్షాలు, వరదల కారణంగా ప్రజలు పడుతున్న ఇబ్బందులపై బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. క్షేత్రస్థాయిలో తక్షణ సహాయక చర్యలు చేపట్టాలని పార్టీ శ్రేణులను ఆదేశిస్తూ, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కు కీలక సూచనలు చేశారు. వరద తీవ్రత ఎక్కువగా ఉన్న పలు జిల్లాల పార్టీ నేతలతో ఆయన స్వయంగా ఫోన్‌లో మాట్లాడి పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. బాధితులకు అండగా నిలిచి, అవసరమైన సహాయాన్ని అందించేందుకు పార్టీ శ్రేణులను వెంటనే రంగంలోకి దించాలని కేటీఆర్‌కు స్పష్టం చేశారు. ఆదిలాబాద్, నిజామాబాద్, మెదక్, వరంగల్, ఖమ్మం సహా అనేక జిల్లాల్లో వరదల కారణంగా నివాస ప్రాంతాలు నీట మునగడం, రహదారులు తెగిపోయి రవాణా వ్యవస్థ స్తంభించడంపై ఆయన దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ప్రాజెక్టులు, చెరువుల నుంచి నీరు పోటెత్తడంతో వందలాది ఎకరాల్లో పంటలు నాశనమై ఇసుక మేటలు వేశాయని, ఇళ్లలోకి నీరు చేరడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.మరోవైపు, రాష్ట్రంలో నేడు కూడా భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందన్నారు.

## శ్రీ లక్ష్మీ గణపతి ఆలయంలో భూపతిరాజు కుటుంబం పూజలు



పెనుమంట్ర-(ప్రభాతవార్త) : మండల కేంద్రం పెనుమంట్రలో వేంచేసి ఉన్న శ్రీ లక్ష్మీ గణపతి ఆలయంలో వినాయక చవితి పురస్కరించుకొని గణపతి విగ్రహానికి రాష్ట్ర గ్రామ రెవెన్యూ అధికారుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు భూపతిరాజు రవీంద్ర రాజు దాదా దేవి దంపతులు కుమారుడు వెంకట నాగ సంజయ్ వర్మ గురువారం పూజా కార్యక్రమాలు నిర్వహించారు.గణపతి విగ్రహాన్ని భక్తులు దర్శించుకుని తీర్థ ప్రసాదములు స్వీకరించారు. విగ్రహదాత సత్య బిల్డాజర్స్ అధినేత కర్రి సుబ్బారెడ్డి, లడ్డు దాత గంటా సాయి వరప్రసాద్ తాతయ్య రాఘవులు 20 కేజీ లడ్డు ఇవ్వడం జరిగింది. స్వామివారి లడ్డును 9వ రోజు గురువారం 4వ తేదీన స్వామి వారి ఊరేగింపు రోజున పాట పెట్టడం జరుగుతుంది. కావున భక్తులు లడ్డు పాటలో పాల్గొని స్వామివారి లడ్డు ప్రసాదం ను స్వీకరించాలని కమిటీ సభ్యులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు రవీంద్ర రాజు, గోపిరెడ్డి, విజయ్, వీర వెంకటరెడ్డి, సత్యనారాయణ, రాము, బటిఖ రాంబాబు, రంగరాజు, నాగిరెడ్డి, వంటి పాల్గొన్నారు.

## పారదర్శకత కోసం స్మార్ట్ కార్డులు



అత్తిలి -ఆగస్టు 28( ప్రభాత వార్త): రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం బెల్లాంలకితో కూడిన స్మార్ట్ రేషన్ కార్డులను అందిస్తున్నందున లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని అత్తిలి ఎంపీపీ మక్కా సూర్యారావు కోరారు. అత్తిలి మండల పరిషత్ కార్యాలయంలో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. గత ప్రభుత్వం రేషన్ కార్డుల పంపిణీలో వారి ఫోటోలను ముద్రించుకొని ప్రచారం చేసుకున్నారని అన్నారు. కూటమీ ప్రభుత్వం రాజముద్రలతో కూడిన కార్డులలో లబ్ధిదారులు ఫోటో మాత్రమే ముద్రించారని తెలిపారు. మండల టిడిపి అధ్యక్షుడు పోలిశెట్టి చందు మాట్లాడుతూ గత ప్రభుత్వం ఫోటోలతో ప్రచారం చేసుకున్నారని విమర్శించారు. అత్తిలి తాసిల్దార్ దశిక వంశీ మాట్లాడుతూ మండలంలో 21,536 స్మార్ట్ రేషన్ కార్డును అందజేస్తున్నట్లు తెలిపారు. రేషన్ డీలర్లు ప్రతినెల 3000 మంది వృద్ధులు, దివ్యాంగులకు ఇంటి వద్దే అందిస్తున్నారని అన్నారు. రేషన్ డీలర్లు స్మార్ట్ కార్డులను స్కానింగ్ చేసి వెంటనే లబ్ధిదారులకు అందించాలని ఆదేశించారు. సమావేశంలో మండల టిడిపి మాజీ అధ్యక్షుడు ఆనాల ఆదినారాయణ రావు, సొసైటీ అధ్యక్షుడు పోలిశెట్టి గోవిష్ణు, డి సి అధ్యక్షుడు నల్లూరి సురేష్, బిజెపి అధ్యక్షుడు మామిడి శెట్టి నాగబాబు, ఆర్ఐ అజయ్ మాట్లాడారు. వైస్ ఎంపీపీ కొనకళ్ల విజయనిర్మల, ఆల్తి సత్యనారాయణ, కోరిపల్లి ప్రసాద్, పోలిశెట్టి రంగారావు తదితరులు పాల్గొన్నారు.

## కలెక్టరేట్ భీమవరం లోనే నిర్మించాలి

జిల్లా కలెక్టరేట్ భీమవరంలోనే నిర్మించాలని శాసనమండలి చైర్మన్ కొయ్యే మోషేన్ రాజు డిమాండ్ చేసారు. గురువారం ఆయన క్యాంపు కార్యాలయం భీమవరం లో విలేకరుల సమావేశం లో మాట్లాడారు. డిప్యూటీ స్పీకర్ రఘురామ కృష్ణరాజు కాంట్రవర్సీ చేయవద్దని విజ్ఞప్తి చేసారు. డిప్యూటీ స్పీకర్ త్రిబుల్ ఆర్, పీఏసీ చైర్మన్ రామాంజనేయులు మాటలు ప్రజల్ని తప్పు దోవ పట్టించేలా ఉన్నాయన్నారు. కలెక్టరేట్ ను ఉండిలో నిర్మించాలని మిమ్మల్ని ఎవరు కోరారు...?అని ప్రశ్నించారు. కలెక్టర్ కలెక్టరేట్ లేవనడం సత్య దూరమన్నారు. గత ప్రభుత్వం సిద్ధంగా ఉందని గుర్తుశారు. నిధులు విడుదల ఏమైయ్యాయని ప్రశ్నించారు. ప్రభుత్వం కలెక్టరేట్ సమీపంలో 10 ఎకరాలు ఎండోమెంట్స్ ఎకరాలు భూములు సిద్ధంగా ఉ



నిర్మాణానికి భీమవరంలో స్థలాలు కేటాయించిన మార్కెట్ యార్డు స్థలం చేసి టెండర్లు పిలిచారు, నిధులు సేకరించిన 72 ఎకరాలు, ప్రస్తుత భూమి, తహశీల్దార్ కార్యాలయం ఆరు న్నాయన్నారు. డబ్బు, పలుకుబడి ఉందని భీమవరం కలెక్టరేట్ తీసుకుపోతామంటే కుదరదని హెచ్చరుంచారు. భీమవరంలోని కలెక్టరేట్ నిర్మాణానికి దాతృత్వంవుంటే ముందుకు రండన్నారు మోషేన్ రాజు. గత ప్రభుత్వంలో కలెక్టరేట్ నిర్మాణానికి ఇచ్చిన జీవో 124 రద్దు కాలేదు గుర్తు చేసారు. 20 ఎకరాలలో కలెక్టరేట్ నిర్మిస్తానంటూ పిఏసి చైర్మన్ కాలయాపన చేయడం సరికాదన్నారు. ఇరిగేషన్ స్థలంలో కట్టాలంటే సుప్రీం కోర్టు అనుమతి తీసుకుని, క్యాబినెట్ తీర్మానం చేయాలని నిబంధనలను వివరించారు. నిబంధనలు పాటించకుండా పెద్ద అమిరం ఇరిగేషన్ స్థలంలో కలెక్టరేట్ నిర్మాణం అసాధ్యంఅన్నారు. భీమవరం ప్రజలు ఆత్మగౌరవాన్ని డిప్యూటీ స్పీకర్ఆర్ ఆర్ ఆర్, పిఏసి చైర్మన్ రామాంజనేయులు గౌరవించాలమండలి చైర్మన్ కొయ్యే మోషేను రాజు హితవు పలికారు.

## ఫేజ్-3 లో ప్రభుత్వ భూముల రీ సర్వే ప్రక్రియను వేగవంతం చేయాలి.

భీమవరం ఆగష్టు 28 ప్రభాతవార్త : జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి భీమవరం మండలం అనాకోడేరు, ఎల్.జి పాడు గ్రామాలలో గురువారం ఫేజ్-3 లో ప్రభుత్వ భూముల రీ సర్వే ప్రక్రియ ఏ విధంగా జరుగుచున్నది పరిశీలించి సర్వే ప్రక్రియను సకాలంలో పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ల్యాండ్ రికార్డుకు సంబంధించి విఆర్వోలు అడంగళ్లలో మార్పులు, చేర్పులు ఉంటే ఎటువంటి పొరపాట్లకు తావు లేకుండా సత్వరమే పూర్తి చేయాలన్నారు. జిరాయితి భూముల సర్వే వేగవంతం చేయాలని ఆదేశించారు. ఈ సందర్భంగా అనాకోడేరు పంచాయితీ ఈలంపూడి గ్రామంలోని 48 నెంబర్ రేషన్ షాపును తనిఖీ చేసి సరుకు వివరాలను, సంబంధిత రికార్డులను పరిశీలించారు. ప్రతి నెల 26వ తేదీ నుండి 65 సంవత్సరాల పైబడిన వయోవృద్ధులకు, దివ్యాంగులకు వారి ఇంటి వద్దనే రేషన్ అందించాలని ఆదేశించారు. ఈ



సందర్భంగా గ్రామంలో క్యూఆర్ కోడ్ ఆధారిత స్మార్ట్ రైస్ కార్డులను లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంలో భీమవరం ఆర్డిఓ కె.ప్రవీణ్ కుమార్ రెడ్డి, తహసిల్దార్ రావి రాంబాబు, డీఎస్ఓ సరోజ, మండల సర్వేయర్ ప్రవీణ్, వీఆర్వోలు, తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ అమరవీరులకు ఘనంగా నివాళులు



భీమవరం ఆగస్టు 28 ప్రభాతవార్త : నాడు తెలుగుదేశం ప్రభుత్వం పెంచిన విద్యుత్ బారాలకు వ్యతిరేకంగా రాష్ట్రవ్యాప్తంగా వామపక్షాల ఆధ్వర్యంలో విద్యుత్తు ఉద్యమం సాగిందని ఆ ఉద్యమంపై అప్పటి తెలుగుదేశం ప్రభుత్వం ఉక్కు పాదం మోపిందని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు బి బలరాం అన్నారు. గురువారం స్థానిక ప్రకాశం చౌక్ లో వామపక్షాల ఆధ్వర్యంలో నాటి అమరవీరులను స్మరించుకుంటూ కార్యక్రమం నిర్వహించారు. పెంచిన కరెంటు చార్జీలు తగ్గించాలని, స్మార్ట్ మీటర్లను రద్దు చేయాలని, అదానీ ఒప్పందాలను రద్దు చేయాలని కూటమి ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని నినాదాలు చేశారు. సిపిఐ జిల్లా కార్యదర్శి కొనాల భీమారావు మాట్లాడుతూ . ఎం సిపిఐ నాయకులు జి.రాంబాబు ఫార్వర్డ్ బ్లాక్ నాయకులు డి శ్రీనివాసరాజు మాట్లాడుతూ విద్యుత్ బారాలకు వ్యతిరేకంగా ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారని ఈ ఆందోళన భవిష్యత్తులో ఉద్యమ రూపం తీసుకుంటుందని అన్నారు. విద్యుత్ బారాలు రద్దయ్యే వరకు విద్యుత్తు అమరవీరుల స్ఫూర్తితో పోరాటం కొనసాగిస్తామని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు బి వాసుదేవరావు, జక్కం శెట్టి సత్యనారాయణ, మామిడి శెట్టి రామాంజనేయులు, ఎం వైకుంఠరావు, చల్లబోయిన వెంకటేశ్వరరావు, ఎం ఆంజనేయులు, డి త్రిమూర్తులు, దేగల నాగేశ్వరరావు, బొక్క సత్యనారాయణ, సిపిఐ నాయకులు చల్లబోయిన రంగారావు, మల్లుల సీతారాం ప్రసాద్, లక్ష్మీపతి భాష, ఎం సిపిఐ నాయకులు కే మహంకాళ్రావు, కలి పిండి సత్యనారాయణ, రఫాయేలు, కే వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## విగ్రహాలు నెలకొల్పే ప్రాంతాలను సందర్శించిన ఎస్సై

ఆగిరిపల్లి ఆగస్టు 24 ప్రభాతవార్త మండలంలో వినాయక విగ్రహాలను నెలకొల్పే ప్రాంతాలను స్థానిక ఎస్సై కే శుభశేకర్ తన సిబ్బందితో సందర్శించారు. సందర్భంగా ప్రజలకు సూచనలు చేయడం జరిగింది. విగ్రహాలను నెలకొల్పే ప్రదేశాలు శుభ్రంగా, సురక్షితంగా ఉండేలా చూసుకోవాలి. ప్రజా రవాణా, వాహన రాకపోకలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రణాళికలు చేయాలి. విద్యుత్ కనెక్షన్లు సురక్షితంగా ఉండేలా జాగ్రత్తలు తీసుకోవాలి. శబ్ద కాలుష్యాన్ని నియంత్రిస్తూ, పర్యావరణానికి హానికరం కాని పద్ధతుల్లోనే వేడుకలను నిర్వహించాలి. ఏవైనా అనుమానాస్పద అంశాలు గమనించినట్లయితే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలి అని అన్నారు. పెద్ద పెద్ద విగ్రహాలను నెల కొల్పేప్రాంతాలలో సీసీటీవీ లను ఏర్పాటు చేసుకోవాలని విగ్రహాల దర్శనానికి వచ్చే భక్తులకు ఎటువంటి ఆటంకాలు కలగకుండా క్యూలైన్లు పాటించేలాగా కమిటీ సభ్యులు చర్యలు తీసుకోవాలని అలాగే, ప్రజలందరూ శాంతియుత వాతావరణంలో, పరస్పర సహకారంతో వినాయక చవితి ఉత్సవాలను జరుపుకోవాలని ఆగిరిపల్లి ఎస్ఐ శుభ శేఖర్ గారు సూచించారు.

## శ్రీ దుగ్గిరాల బాలరావమ్మ హుండీ ఆదాయం 1,81,330 రూపాయలు.

ఆగిరిపల్లి ఆగస్టు 25 ప్రభాతవార్త. : మండల పరిధిలోని తోటపల్లి శ్రీశ్రీశ్రీ దుగ్గిరాల బాలా రావమ్మ ఆలయ హుండీ లెక్కింపు సోమవారం నూజివీడు గ్రూప్ ఆఫ్ టెంపుల్స్ కార్యనిర్వహణాధికారిణి అలివేలు పర్యవేక్షణలో నిర్వహించారు. మూడు నెలలకు గాను 1,81, 3 30 రూపాయలు వచ్చినట్లు ఆలయ కార్య నిర్వహణ అధికారి సిహెచ్ సాయి తెలిపారు. ఆలయ చైర్మన్ మండవ రామకృష్ణ ఉద్యోగులకు చెక్కులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు గ్రామ ప్రముఖులు పాల్గొన్నారు.




## కుసుం ప్రోగ్రాం కింద భూసేకరణ పూర్తి



ఏలూరు, ప్రభాతవార్త ప్రధానమంత్రి కుసుమ్ కార్యక్రమంలో ఏలూరు జిల్లాలో సోలార్ ప్లాంట్ ఏర్పాటుకు సంబంధించి భూసేకరణ పనులు పూర్తిఅయ్యాయని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ కు తెలియజేసారు. ఏపీ సచివాలయంలోని సిఎస్ కాన్ఫరెన్స్ హాల్ నుంచి గురువారం సాయంత్రం ఎంఐ ట్యాంకులు & గ్రౌండ్ వాటర్, పీఎం- కుసుమ్ కు సంబంధించిన భూ సమస్యలు, పెన్షన్లు, సానుకూల ప్రజా దృక్పథం, ఏజెంట్ స్పేస్ కోసం డాక్యుమెంట్ అప్‌లోడ్, యూరియా లభ్యత & ధర నిర్ణయం, జిల్లా జువెనైల్ జస్టిస్ కమిటీల ఏర్పాటు & అమలు, భారత వైమానిక దళంపై సమస్యలు, అన్న క్యాంటీన్ల నిర్వహణ, తదితర అంశాలపై జిల్లా కలెక్టర్లతోరాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఏలూరు జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్ నుంచి వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి ,జాయింట్ కలెక్టర్ పి.ధాత్రిరెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ జిల్లాలో ప్రధానమంత్రి కుసుమ్ పథకంలో సోలార్ ప్లాంట్ ఏర్పాటుచేసేందుకు 78 ఎకరాల భూమి సేకరణ పూర్తిచేశామని, సోలార్ ప్లాంట్ నిర్మాణ పనులు ప్రారంభిస్తామని చెప్పారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ మాట్లాడుతూ అర్హులైన దివ్యాంగులు ప్రతీ ఒక్కరికీ పెన్షన్లు అందిస్తామని గ్రామ స్థాయిలో తెలియజేయాలన్నారు. రాష్ట్రంలో యూరియా ఎరువులకు ఎటువంటి కొరతా లేదని, రైతులందరికీ యూరియా లభ్యతపై అవగాహన కలిగించాలన్నారు. అన్నా క్యాంటీన్ల నిర్వహణలో ఎటువంటి లోపాలు లేకుండా చూడాలని, ప్రజల సంతృప్తి స్థాయిని పెంచేలా అల్పాహారం, భోజనం నాణ్యతలో ఎటువంటి రాజీ లేకుండా అందించాలని, అన్నా క్యాంటీన్ల లో పరిశుభ్రతకు ప్రాధాన్యత ఇచ్చేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. జాయింట్ కలెక్టర్ పి . ధాత్రిరెడ్డి, డిఆర్ఓ వి. విశ్వేశ్వరరావు, జిల్లాపరిషత్ సీఈఓ శ్రీహరి, డిఆర్డిఏ , డ్వామా పీడీ లు ఆర్. విజయరాజు, సుబ్బారావు, ఏలూరు నగరపాలక సంస్థ కమీషనర్ ఏ . భానుప్రతాప్, సిపిఒ వాసుదేవరావు, డిపిఓ కె. అనురాధ, డిఎంహెచ్ఓ డా. పి .జె. అమృతం, డిసిహెచ్ఎస్ డా. పాల్ సతీష్, ఇరిగేషన్ ఎస్ఈ దేవప్రకాష్, ట్రాన్స్కో ఎస్ఈ సాల్మన్ రాజు,, ప్రభృతులు పాల్గొన్నారు.

## ఘనంగా గణపతి నవరాత్రి ఉత్సవాలు



అత్తిలి- ఆగస్టు 28( ప్రభాత వార్త) :అత్తిలిమండలంలో ఘనంగా గణపతి నవరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. అత్తిలి పెద్ద వంతన వద్ద గల వరసిద్ధి వినాయక ఆలయ వద్ద చవితి ఉత్సవాలు ఘనంగా ప్రారంభించారు. ఆలయం ముంగిట పందిళ్లు నిర్మించి విద్యుత్ దీపాలతో అందంగా అలంకరించారు. గణేష్ చౌక వద్ద వరసిద్ధి వినాయకుని ఆలయం వద్ద గణపతి నవరాత్రి ఉత్సవాలను నిర్వహించారు. ఉత్సవ మండపం వద్ద ప్రత్యేక పూజలు జరిపారు. అత్తిలి రజక వీధిలో గల గణపతి మండపం వద్ద గణపతి నవరాత్రి ఉత్సవాలను ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా వివిధ దేవతామూర్తుల వేషదారులతో,డప్పుల వాయిద్యాలతో భారీ ఊరేగింపు ఉత్సవాన్ని నిర్వహించారు. అత్తిలి లోని రామన్నపేటలో గల వరసిద్ధి వినాయక ఆలయంలో వినాయక చవితి మహోత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఆలయ కమిటీ అధ్యక్షులు కోరిపల్లి హరి, కమిటీ సభ్యులు ఆధ్వర్యంలో పూజాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతి ఆడపడుచుకి తులసి మొక్క ను ప్రసాదం గా అందజేశారు.

## స్మార్ట్ మీటర్ల ఏర్పాటుపై సిపిఎం నిరసన,



పెనుమంట్ర- ప్రభాతవార్త విద్యుత్తు స్మార్ట్ మీటర్ల పేరుతో ప్రజలను ప్రైవేటు కంపెనీ వాళ్ళు దోచుకునే విధంగా ప్రధాని కంపెనీకి దోచి పెట్టే విధంగా చంద్రబాబు విధానాలు ఉన్నాయని సిపిఎం నాయకులు ఆకులు హరే రామ్ అన్నారు. గురువారం బ్రాహ్మణ చెరువులో అమరవీరుల బషీర్బాగ్ పోరాటం జరిగి నేటి 25 సంవత్సరాలు అయిన సందర్భంగా విద్యుత్ స్మార్ట్ మీటర్లు ఏర్పాటుపై నిరసన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా హరే రామ్ మాట్లాడుతూ మరొక విద్యుత్తు పోరాటానికి ప్రజల సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యురాలు కె పద్మజ, నరసింహమూర్తి, తాడిపర్తి నరేంద్ర, బి విజయకుమార్, ఆంజనేయులు. తదితరులు పాల్గొన్నారు.

## వరసిద్ధి వినాయకుడికి ప్రత్యేక పూజలు,



పెనుమంట్ర-ప్రభాతవార్త : మండలంలోని మార్టేరు జడ్ వంతెన దగ్గర కొలువై ఉన్న శ్రీ అభయాంజనేయ స్వామి ఆలయంలో వినాయక చవితి సందర్భంగా వరసిద్ధి వినాయక స్వామి వారికి బుధవారం తెల్లవారుజాము నుండి అర్చకులు శ్రీనివాసుల విజయ గోపాలచార్యులు ప్రత్యేక పూజలు నిర్వహించినట్లు హనుమాన్ యువజన సేవా సంఘం గురువారం తెలిపింది. ఈ సందర్భంగా మల్లి డి రాజారెడ్డి రాజేశ్వరి దంపతులిచే విగ్రహ ప్రతిష్ట, అభిషేకం ఘనంగా నిర్వహించారు. అలాగే కమిటీ సభ్యులు కర్రీ అచ్యుత రామారెడ్డి ప్రభాతవార్తతో మాట్లాడుతూ ఐదో రోజైన ఆదివారం భక్తుల సహకారంతో ఊరేగింపు, అనంతరం భారీ అన్న సమారాధన జరుగునని ఆయన తెలిపారు. అలాగే ఊరేగింపుకు మహిళలు ఆకుపచ్చ రంగు, పురుషులు తెలుపు రంగు ధరించి, పూజా కండువ ధరించి ఊరేగింపులో పాల్గొవాలని కోరారు. అలాగే సుమారు 300 మంది పిల్లలకు వినాయక ప్రతిమ, పూజ సామాగ్రి ఆలయం లో ఉచితంగా ఇస్తారని తెలిపారు. బహుమతులు లక్కీ డ్రా ఉన్నాయని తెలిపారు. ఊరేగింపు అనంతరం నిమజ్జన జరుగుతుందని ఆయన తెలిపారు.

## ఉద్యమ్ వర్క్ షాపులు పారిశ్రామిక. వేత్తలకు ఉపయోగపడాలి:జె.సి. రాహుల్ కుమార్ రెడ్డి



భీమవరం ఆగష్టు 28 ప్రభాతవార్త :పరిశ్రమల స్థాపనకు అందిన ధరఖాస్తులకు నిర్ణీత గడువులోపుగా అనుమతులను మంజూరు చేయాలని జిల్లా జాయింట్ కలెక్టర్ టి. రాహుల్ కుమార్ రెడ్డి అన్నారు. జిల్లా కలెక్టరేట్ పి జి ఆర్ ఎస్ సమావేశ మందిరంలో గురువారం జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి అధ్యక్షతన జిల్లా పరిశ్రమలు మరియు ఎగుమతుల ప్రోత్సాహక కమిటీ సమావేశం జరిగింది. జిల్లా పరిశ్రమల అధికారి యు.మంగపతి రావు తీసుకున్న చర్యలను నివేదించారు. జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ మాట్లాడుతూ ర్యాంపు పథకం అనేది సూక్ష్మ, చిన్న మరియు మధ్య తరహా పరిశ్రమల ప్రోత్సాహానికి కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిందని, దీని ముఖ్య ఉద్దేశం ఎంఎస్ఎంఈ ల స్థాయిని పెంచడం అన్నారు. జిల్లాలో ఈ పథకం అమలకు అధికారులు సమన్వయంతో కృషి చేయాలన్నారు. ఉద్యమ్ నమోదు అనేది కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఉచిత ఆన్లైన్ ఆధారత విధానం అన్నారు. ఉద్యమ్ వర్క్ షాప్ ద్వారా ఉద్యమ్ నమోదుపై అవగాహన కల్పించడం, ఎంఎస్ఎంఇ ల ప్రయోజనాలు వివరించడం అన్నారు. ఈ సమావేశంలో కె పి ఎం జి కన్సల్టెంట్ సౌమ్య, డిపిఓ ఎం.రామనాథరెడ్డి, అగ్నిమాపక శాఖ అధికారి బి.శ్రీనివాసరావు, సాంఘిక సంక్షేమ శాఖ అధికారి బి.రామాంజనేయరాజు, మోటారు వెహికల్ ఇన్స్పెక్టరు కె.ఎస్.ఎన్ ప్రసాదు, లీడ్ బ్యాంకు మేనేజరు ఏ.నాగేంద్ర ప్రసాద్, వివిధ శాఖల జిల్లా అధికారులు, పారిశ్రామికవేత్తలు, వ్యాపారవేత్తలు, వివిధ వ్యాపార సంస్థల పేర్లు తదితరులు పాల్గొన్నారు

## ఎరువుల షాపు ను ఆకస్మిక తనిఖీ చేసిన నూజివీడు సబ్ కలెక్టర్ వినూత్న

ఆగిరిపల్లి ఆగస్టు 25 ప్రభాతవార్త :నూజివీడు సబ్ కలెక్టర్ బివినూత్నఆగిరిపల్లి మండలములో ఎఫ్ పిఓఎరువుల షాపు ను సోమవారం ఆకస్మిక తనిఖీ చేసి యూరియా అమ్మకమును పరిశీలించారు. యూరియా రైతులకు అమ్మకం జరిపేటప్పుడు ఆగిరిపల్లి మండలము రైతులకు మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని ఆదేశించారు. తనిఖీ లో భాగముగా స్టాకు రిజిస్టర్ లను షాపు లోని ఎరువుల లభ్యతను క్షుణ్ణంగా పరిశీలించారు. యూరియా అమ్మకం జరిపేటప్పుడు ఎటువంటి ఇతర ఉత్పత్తులను ముడిపెట్టి అమ్మరాదని హెచ్చరించారు. యూరియాను కృత్రిమ కొరత సృష్టించాలని ప్రయత్నించిన డీలర్ల పై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. యూరియా అమ్మకం లో అవకతవకలు జరిపే డీలర్ల లైసెన్స్ లు రద్దు చెయ్యబడతాయని తెలియచేసారు. ఈ కార్యక్రమం లో నూజివీడు సబ్ కలెక్టర్ వినూత్న తో పాటుగా నూజివీడు వ్యవసాయ సహాయ సంచాలకులు విద్యాసాగర్ తహసీల్దారు పి ఎన్ వి ప్రసాద్ మండల వ్యవసాయాధికారి . భవాని గ్రామ నాయకులు పాల్గొన్నారు.



వార్త
విలేకరులు కావలెను
వార్త తెలుగుదిన పత్రిక నందు పని చేయుటకు ఏలూరు, పశ్చిమ గోదావరి జిల్లాలకు సంబంధించి వివిధ మండల కేంద్రాలలో పని చేయుటకు విలేకరులు కావలెను.
ఏలూరు జిల్లా...
ఏలూరు, ద్వారకాతిరుమల, కామవరపుకోట, టి.నర్సాపురం, పెదవేగి, పోలవరం, కొయ్యలగూడెం
పశ్చిమ గోదావరి జిల్లా...
ఆకివీడు, గణపవరం, నిడమర్రు, ఆచంట, పాలకొల్లు, నీరవాసరం, యలమంచిలి, పెనుగొండ
ఆసక్తి గల అభ్యర్థులు ఈ క్రింది ఫోన్ నెంబర్‌కు సంప్రదించవలెను.
ఫోన్ : 9704502377

## పాఠశాలలో గణేష్ ఉత్సవాలు.



అత్తిలి /పెంటపాడు- ఆగస్టు28( ప్రభాతవార్త): పెంటపాడు మండలం రావిపాడు ప్రాథమిక పాఠశాలలో గణేష్ ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు.పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కందికుప్ప కాశీ విశ్వనాథం ఆధ్వర్యంలో విద్యార్థులు గణనాధుని స్తుతిస్తూ ప్రార్థన గీతాలను ఆలపించారు.

## విద్యుత్ పోరాట అమరవీరులకు నివాళులు.



అత్తిలి - ఆగష్టు 28 ( ప్రభాత వార్త ):ప్రజల కోసం పోరాడి ప్రాణాలర్పించిన అమరవీరులు బాలస్వామి, రామకృష్ణ, విష్ణువర్ధన్ రెడ్డి 25వ వర్ధంతి సందర్భంగా ఉరదాళ్ల పాలెం సెంటర్ లో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో నివాళుల కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మండలం కన్వీనింగ్ కమిటీ సభ్యుడు బి. విజయకుమార్ మాట్లాడుతూ ఉమ్మడి రాష్ట్రంలో 25 సంవత్సరాల క్రితం తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలో ఉండగా ప్రపంచ బ్యాంకు ఆదేశా అనుసారం ఈ రాష్ట్రంలో విద్యుత్ సంస్కరణలు ప్రారంభించి రాష్ట్ర ప్రజానికం మీద పెద్ద ఎత్తున విద్యుత్ ఛార్జీలు వ్యతిరేకంగా తొంబై రోజులు పాటు పోరాటం చేయగా బషీర్ బాగ్ లో జరిగిన హింసా కాండలో అసువులు బాసారన్నారు. అమరవీరుల పోరాటాన్ని కొనసాగించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో రైస్ మిల్లు మేస్త్రి బి. నాగరాజు, సిహెచ్. నాగరాజు, బి. సుబ్బారావు, ఎం .ధర్మయ్య ,బి.వెంకట్రావు, మాదాసు గోపి, పి.ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి నాయకురాలకి అభినందన.




అత్తిలి -ఆగస్టు 28 (ప్రభాత వార్త): భారతీయ జనతా పార్టీ ఆంధ్ర ప్రదేశ్ స్టేట్ స్పోక్ పర్సన్ గా పశ్చిమగోదావరి జిల్లా తణుకు మాజీ మున్సిపల్ చైర్ పర్సన్, బిజెపి నాయకురాలు ముళ్లపూడి రేణుక నియమితులైన సందర్భంగా బిజెపి జిల్లా నాయకుడు కొవ్వూరి వెంకట్ రెడ్డి అభినందనలు తెలిపారు. రేణుక ఆధ్వర్యంలో పార్టీ మరింత బలోపేతం కాగలదని ఆయన ఆకాంక్షించారు .

## పర్వతాపురం మాజీ సర్పంచ్ మృతి



చాట్రాయి, ఆగస్ట్ 27, ప్రభాతవార్త : చాట్రాయి మండలం పర్వతాపురం గ్రామ మాజీ సర్పంచ్ మిద్దె కోటేశ్వరమ్మ (70) గురువారం మృతి చెందారు. గత 15 రోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్న కోటేశ్వరమ్మ విజయవాడ ప్రైవేట్ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్నారు. గురువారం మధ్యాహ్నం తుది శ్వాస విడవగా స్వగ్రామమైన పర్వతాపురం తీసుకొచ్చారు. రాజకీయ కుటుంబం కాగా ఆమె భర్త మిద్దె సత్యనారాయణ కూడా సర్పంచ్ గా పనిచేసి గతంలో మృతి చెందారు. కోటేశ్వరమ్మ మామగారు మిద్దె వెంకయ్య కూడా పర్వతాపురం సర్పంచ్ గా పనిచేయడంతో పాటు విస్సన్నపేట సమిత అధ్యక్షులుగా , చాట్రాయి మండల పరిషత్తు అధ్యక్షులుగా పని చేశారు. ప్రస్తుతం కోటేశ్వరమ్మ కుమారుడు మిద్దె శివాజీ పర్వతాపురం సర్పంచ్ గా ఉన్నారు. కోటేశ్వరమ్మ మృతి వార్త తెలియటంతో మండలంలోని పలు గ్రామాల నుండి రాజకీయ ప్రముఖులు తరలి వచ్చారు. కోటేశ్వరమ్మ మృతదేహానికి నివాళులర్పించారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు రాష్ట్ర మాజీ సహకార యూనియన్ చైర్మన్ దేశి రెడ్డి రాఘవరెడ్డి, కారంగుల శ్రీనివాసరావు, పలువురు ప్రముఖులు పరామర్శించిన వారిలో ఉన్నారు.

## వేద శాస్త్ర పాఠశాలలో ఋగ్వేద పారాయణం



ఆగిరిపల్లి, ఆగస్ట 28 ప్రభాతవార్త. స్థానిక శ్రీ శోభనాద్రి లక్ష్మీనరసింహ వేద శాస్త్ర పాఠశాలలో అధ్యాపకుల పర్యవేక్షణలో వేద విద్యార్థులచే శ్రీ మచ్చింతామణి గణపతి నవరాత్ర మహోత్సవాలు బుధవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. సెప్టెంబర్ నాలుగో తేదీ వరకు వేద శాస్త్ర పాఠశాలలో గణపతి నవరాత్ర మహోత్సవాలు వైభవంగా నిర్వహించినట్లు వేద శాస్త్ర పాఠశాల కార్యదర్శి సూరి శర్మ తెలిపారు. తెలుగు అవదాని పాలపర్తి శ్యామలానంద ప్రసాద్ గురువారం సాయంత్రం ఋగ్వేద పారాయణం నిర్వహించారు. గణపతి నవరాత్ర మహోత్సవాల లో వేద విద్యార్థులతో పాటు భక్తులు పాల్గొన్నారు.

పశ్చిమగోదావరి,ఏలూరు
వార్త

# గణపతి నిమజ్జనంలో వరద విద్యుత్ పట్ల తస్మాత్ జాగ్రత్త

- గంజాయి కేసుల్లో బి అలర్ట్
- రాబోయేవి పండుగలు
- ఇళ్ల యజమానులు భద్రత చూడాలి
- పోలీస్ ఐజి అశోక్ కుమార్





ప్రభాతవార్త నరసాపురం : వరుస పండుగలు వస్తున్నాయి. ఇంటి యజమానులు తాళాలు వేసుకుని వెళ్ళేటప్పుడు తగిన జాగ్రత్తలు తీసుకుంటూ పోలీసు వారికి ముందస్తుగా తెలియచేయడం అవసరమైతే సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవడం ఎంతో అవసరమని పోలీస్ ఐజి అశోక్ కుమార్ అన్నారు. స్థానిక రూరల్ సర్కిల్ పోలీస్ స్టేషన్ సాధారణ వార్షిక తనిఖీల్లో భాగంగా ఆయన బుధవారం ఇక్కడకు వచ్చారు. తొలుత గౌరవ వందనాన్ని స్వీకరించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ గణేష్ నిమజ్జనాలు మొదలయ్యాయని అయితే వరదలు కారణంగా అప్రకటిత రేవుల్లో గణేష్ నిమజ్జనాలు చేయరాదని హెచ్చరించారు. ప్రకటిద రేవుల్లోనే నిమజ్జన కార్యక్రమం నిర్వహించాలని డీజే వంటివి పెట్టకూడదని తెలిపారు. ఇవి చాలా ప్రమాదానికి దారి తీస్తున్నాయని తెలిపారు. అలాగే విద్యుత్ వైర్లు విషయంలో కూడా యువత ఎంతో జాగ్రత్తగా ఉండాలని తెలిపారు. గంజాయి కేసుల్లో పాత నేరస్తులను మళ్లీ తనిఖీ చేస్తున్నామని ఎటువంటి అనుమానం కలిగిన చర్యలు తప్పవు అన్నారు. ఫోక్ సో కేసుల్లో చాలా వేగంగా పనిచేస్తున్నారని కేసుల్లో తీర్పులు కూడా సత్వరమే వచ్చి ముద్దాయిలకు శిక్షలు పడుతున్నాయి అన్నారు. ఈ సందర్భంగా పాలకొల్లు సంఘటనలను ఉటంకించారు. తొలిత ఎస్పీ నయీమ్ అజ్మీ డీఎస్పీ డాక్టర్ శ్రీవేద పుష్పగుచ్చాలతో స్వాగతించారు. సిఐ లు యాదగిరి దుర్గాప్రసాద్ సబ్ ఇన్స్పెక్టర్లు జయలక్ష్మి వెంకట నరేష్ వాసు నాగలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# డ్వాక్రా సంఘాలను ఆర్థికంగా బలోపేతం చేయాలి

## -సెర్ప్ కార్యక్రమాలను సమీక్షించిన జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి



ఏలూరు, ఆగష్టు, 28 : ప్రభాతవార్త : జిల్లాలో డ్వాక్రా సంఘాలను ఆర్థికంగా మరింత బలోపేతం చేయడం ద్వారా మహిళల సాధికారత కు కృషి చేయాలనీ జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి అధికారులను ఆదేశించారు. స్థానిక కలెక్టరేట్లోని గౌతమీ సమావేశపు హాలులో గురువారం గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ వార్షిక రుణ ప్రణాళిక మరియు డ్వాక్రా సంఘాల జీవనోపాదుల కార్యక్రమాలపై అధికారులతో కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ మహిళా సాధికారతకు రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతను ఇస్తున్నదని, మహిళలను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దాలన్న రాష్ట్ర ముఖ్యమంత్రి ఆశయాలకు అనుగుణంగా అధికారులు తమకు కేటాయించిన లక్ష్యాలను సాధించాలన్నారు. జిల్లాలో వ్యవసాయ, అనుబంధ రంగాలలలో ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు ఏర్పాటుకు అనువైన వాతావరణం ఉన్నదని , ముఖ్యంగా ఉద్యానవనాలు, మత్స్య శాఖల ద్వారా ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు ఏర్పాటులో డ్వాక్రా సంఘాల మహిళలకు ప్రాధాన్యత ఇచ్చేలా చూడాలన్నారు. జిల్లాలోని 41 వేల 525 స్వయం సహాయక సంఘాలకు గాను 39 వేల 396 సంఘాలు 1688 కోట్ల రూపాయలతో సూక్ష్మ రుణ ప్రణాళికలు అందించారని, వారికి రుణాలు అందించేలా చర్యలు తీసుకోవాలని, వారు దరఖాస్తు చేసిన స్వయం ఉపాధి యూనిట్లు వెంటనే ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. వ్యవసాయం, ఉద్యానవనాలు విభాగంలో ప్రకృతి వ్యవసాయంలో మహిళా రైతులను ప్రోత్సహించేలా చర్యలు తీసుకోవాలన్నారు. మహిళా ఔత్సాహిక పారిశ్రామికవేత్తలను గుర్తించి వారికి సాంకేతిక రంగాలలో శిక్షణ అందించి పరిశ్రమలు ఏర్పాటు చేసేలా అన్ని విధాలా సహకారం అందించేలా చర్యలు తీసుకోవాలని, ఇందుకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. జిల్లాలో డ్వాక్రా సంఘాల మహిళలతో ఫార్మర్ ప్రొడ్యూసర్స్ ఆర్గనైజేషన్స్ ఏర్పాటుచేసి, పాడి పశువుల కొనుగోలు, గొర్రెలు, మేకలు కొనుగోలుకు, ఆక్వా రంగంలో ప్రాసెసింగ్ యూనిట్లు ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలన్నారు. డ్వాక్రా సంఘాల ఉత్పత్తులకు ఆన్లైన్ మార్కెటింగ్ సౌకర్యాలు మరింత మెరుగుపడేలా కృషి చేయాలన్నారు. వ్యవసాయంలో డ్రోన్ల వినియోగం పెరగాలని, రాష్ట్ర ప్రభుత్వం అందించే సబ్సిడీతో లబ్ధిదారులకు శిక్షణ అందించి డ్రోన్లు మంజూరు చేయాలన్నారు. సమావేశంలో డిఆర్డిఏ పీడీ ఆర్. విజయరాజు, వ్యవసాయాధికారి హబీబ్ భాష, జిల్లా ఉద్యానవన శాఖాధికారి రామ్మోహన్, జిల్లా పరిశ్రమల కేంద్రం జనరల్ మేనేజర్ సుబ్రహ్మణ్యేశ్వరరావు, పశుసంవర్ధక శాఖాధికారి డా. గోవిందరాజులు, నాబార్డ్ ఏజీఎం అనిల్ కాంత్, ఎల్డిఎమ్ నీలాద్రి, ప్రభృతులు పాల్గొన్నారు.



# పివిఎన్ మాధవ్ భీమవరం పర్యటన విజయవంతం చేయండి


## - కేంద్ర మంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ

భీమవరం ఆగష్టు 28 ప్రభాతవార్త : సారథ్యం యాత్రలో భాగంగా సెప్టెంబర్ 2న భీమవరం వస్తున్న బిజెపి రాష్ట్ర అధ్యక్షులు పివిఎన్ మాధవ్ పర్యటనను ప్రతి బీజేపీ కార్యకర్త భారీ విజయవంతం చేయాలని కేంద్ర ఉక్కు, భారీ పరిశ్రమలశాఖ సహాయమంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ పిలుపునిచ్చారు. భీమవరంలోని నరసాపురం పార్లమెంట్ కార్యాలయంలో బిజెపి జిల్లా అధ్యక్షురాలు శ్రీమతి అయినపూడి శ్రీదేవి ఆధ్వర్యంలో సెప్టెంబర్ 2న జరిగే బిజెపి రాష్ట్ర అధ్యక్షుడి భీమవరం పర్యటన సన్నాహక సమావేశం గురువారం సాయంత్రం నిర్వహించారు. ఈ సమావేశానికి హాజరైన కేంద్రమంత్రి శ్రీనివాస వర్మ మాట్లాడుతూ బిజెపి రాష్ట్ర అధ్యక్షులుగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత పివిఎల్ మాధవ్ జిల్లాకు పర్యటనకు వస్తున్న నేపథ్యంలో బీజేపీ సీనియర్ నాయకులు, బూత్, గ్రామ, మండల కమిటీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలి వచ్చి విజయవంతం చేయవలసిన అవసరం ఉందన్నారు. సెప్టెంబర్ 2వ తేదీ ఉదయం చాయ్ పే చర్చ కార్యక్రమం తోపాటు పట్టణంలో భారీగా శోభాయాత్ర, అనంతరం బిజెపి జిల్లా విస్తృత స్థాయి జరిగే కార్యకర్తల సమావేశంలో రాష్ట్ర అధ్యక్షులు మాధవ్ పాల్గొంటారని ఈ పర్యటనను బిజెపి నాయకులు, కార్యకర్తలు ప్రతిష్టాత్మకంగా తీసుకోవాలి అన్నారు. రాజ్యసభ సభ్యులు పాకా సత్యనారాయణ మాట్లాడుతూ రెండు నెలల్లో స్థానిక సంస్థల ఎన్నికలు నోటిఫికేషన్ రాబోతుందని, రాష్ట్ర అధ్యక్షులు మాధవ్ పర్యటనను పూర్తి విజయవంతం చేయడం ద్వారా బిజెపి బలం నిరూపించవలసిన అవసరం ఉందన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర కార్యదర్శి భోగిరెడ్డి ఆదిలక్ష్మి, రాష్ట్ర అధికార ప్రతినిధి ముళ్ళపూడి రేణుక, నర్సాపురం పార్లమెంట్ కన్వీనర్ పేరిచర్ల సుభాష్ రాజు, సీనియర్ నాయకులు అల్లూరి సాయి దుర్గరాజు, జిల్లా ప్రధాన కార్యదర్శిలు కలిదిండి వినోద్ వర్మ, గంగరాజు వివిధ మండల అధ్యక్షులు, మండల ప్రధాన కార్యదర్సులు, జిల్లా పదాధికారులు, పెద్ద సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.





# చెమ్మగిల్లని కళ్ళే లేవు... ఇంతలోనే ఎంతటి దుర్వార్త



## - యువ న్యాయవాది సంపత్ కుమార్ అకాల మరణం
## - విషాదంలో నర్సాపురం బార్ సభ్యులు

ప్రభాతవార్త నరసాపురం : సీనియర్ న్యాయవాది ప్రముఖ ఆధ్యాత్మిక గురువు స్థానిక ఎంబర్ మన్నారు ఆలయంలోని ప్రవచనకర్త వంగల వెంకటాచార్యులు కుమారుడు యువ న్యాయవాది వంగల రంగనాథ సంపత్ కుమార్ 29 రోడ్డు ప్రమాదంలో గత రాత్రి అకాల మరణం చెందారు. ఏమాత్రం ఊహించని ఈ దుర్వార్త నరసాపురం బార్ సభ్యులను కుదిపేసింది. రాజమండ్రి నుండి నరసాపురం వస్తు మరో 10 నిమిషాల్లో ఇంటికి చేరుకుంటాడ నగా నిండు ఆయుష్షును ఆ పూర్ణచంద్రుడు మింగేసాడు. గురువారం ఉదయం ఆయన ఇంటి వద్ద చేరుకున్న జనం బార్ సభ్యులు ఆయన దేహాన్ని చూసి కంటతడి పెట్టని వారే లేరు. ఎంతో గొప్ప భవిష్యత్తు ఉండి స్కూటర్ స్కిడ్ వల్ల రోడ్డు మీద పడిపోయి తలకు గాయం తగలడంతో చనిపోయిన సంపత్ కుమార్ ఉదంతం అందరికీ ప్రశ్నార్ధకమయింది. ఒక్కోసారి దేవుడి మీద కూడా కోపం వస్తుంది అంటే ఇదేనేమో. అందరితోటి స్నేహపూర్వకంగా ఉంటూ సీనియర్ న్యాయవాదులతో ఆఫీసర్లతో మన్ననలను పొందుతూ ప్రతి ఒక్కరి పట్ల ఎంతో గౌరవభావంతో ఉండే సంపత్ లేడనే వార్త అందరినీ కుప్పకూలిపోయేలా చేసింది. నర్సాపురం న్యాయమూర్తులు న్యాయవాదులు పలువురు అధికారులు ప్రజాప్రతినిధులు వెంకటాచార్యులను పరామర్శించి వెళ్లారు. ఏదైనా ఆయన కుటుంబంలో వినాయక చవితి నాడు ఓ విషాద ఘటన మిగిలిపోయింది. న్యాయవాద వృత్తిలో తనతో పాటు ఎంతో మంచి పేరు తెచ్చుకుంటున్న చక్కటి విషయపరిజ్ఞానం కలిగి భాష పట్ల న్యాయ చట్టాల పట్ల పట్టు కలిగిన కొడుకు కళ్ళముందే కరిగిపోవడం తండ్రికి సముద్రమంత దుఃఖాన్ని మిగిల్చింది. సంపత్ కు మూడేళ్ల కుమారుడు ఉన్నాడు. భార్యా తల్లి చెల్లి ఉన్నారు. ఎంతో ఆనందంగా నడుస్తున్న ఆ కుటుంబ నావ ఈ దుర్ఘటనలతో పుట్టి మునిగినట్లే అయింది. రామానుజుల వారి నాలుగు వేల పాశురాలు అనర్గళంగా చెప్పగలిగే వ్యక్తి సంపత్ కుమార్. కోవెల లో దైవ సేవలో కూడా అంతటి పేరు తెచ్చుకున్నారు. ఎంతమంది దేవుళ్ళు ఉన్నారు. ఏ ఒక్కరు కాపాడినా నరసాపురం ఇలా ఓ విజ్ఞాన గని ని కోల్పోయేది కాదేమో. ఓ కాలమా... నీకిది న్యాయమా అని ప్రశ్నించని వారుంటారా..!

# మహిళా అభ్యున్నతికి కృషి చేస్తున్న కూటమి ప్రభుత్వం

- చంద్రబాబు హయాంలోనే మహిళలకు పెద్ద పీట
- రాష్ట్రాన్ని సర్వనాశనం చేసిన జగన్మోహన్ రెడ్డి
- ఇచ్చిన హామీలు అమలు చేస్తున్న చంద్రబాబు
- స్త్రీ శక్తి పథకం విజయోత్సవ సభలో ఎమ్మెల్యే రాధాకృష్ణ



తణుకు, ఆగస్టు 28(ప్రభాత వార్త): మహిళలకు రాజకీయంగా, సామాజికంగా, ఆర్థికంగా గుర్తింపు తీసుకువచ్చింది స్వర్గీయ నందమూరి తారక రామారావు వల్లనే అని అదే ఒరవడిని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కొనసాగిస్తూ మహిళ అభ్యున్నతికి కృషి చేస్తున్నారని తణుకు ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ అన్నారు. స్త్రీ శక్తి పథకం విజయోత్సవ సభను తణుకులో కమ్మ కళ్యాణ మండపంలో గురువారం నిర్వహించారు. ఈ సభలో ఎమ్మెల్యే రాధాకృష్ణ మాట్లాడుతూ ఎన్నికల్లో ఇచ్చిన హామీల్లో చంద్రబాబు నాయుడు, పవన్ కళ్యాణ్ నేతృత్వంలో 90 శాతం హామీలను మొదటి ఏడాదిలోనే అమలు చేశారని అన్నారు. తెలుగుదేశం పార్టీ స్థాపించిన తర్వాత మహిళలకు అనేక పథకాలు ప్రవేశపెట్టిన ఎన్టీఆర్ వారిలో చైతన్యం తీసుకువచ్చారన్నారు. అప్పటివరకు ఇంట్లో ఉండే మహిళలకు ఆర్థిక స్వేచ్ఛ ఇవ్వాలనే ఉద్దేశంతో రూ. 2 కే బియ్యాన్ని నందమూరి తాకరామారావు ప్రవేశపెట్టాలని అన్నారు. అనంతరం అధికారంలోకి వచ్చిన చంద్రబాబు నాయుడు మహిళలకు డ్వాక్రా సంఘాల పేరుతో మహిళ అభ్యున్నతికి కృషి చేశారని చెప్పారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మహిళలకు పెద్దపీట వేస్తూ వారికి సంక్షేమ పథకాలు అమలు చేస్తున్న ఘనత కూటమి ప్రభుత్వానిదేనని అన్నారు. చంద్రబాబు నాయుడు ఎప్పుడు అధికారంలోకి వచ్చినా మహిళల అభ్యున్నతికి కృషి చేస్తున్నారని అన్నారు. రాష్ట్ర విభజన జరిగిన తర్వాత ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఎదురైనప్పటికీ అభివృద్ధి, సంక్షేమం అమలు చేస్తూ దేశంలోనే రాష్ట్రానికి గుర్తింపు తీసుకువచ్చారని చెప్పారు. 2019లో అధికారంలోకి వచ్చిన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్రాన్ని నిర్వీర్యం చేశారని అన్నారు. 2019 నుంచి 2024 వరకు రాష్ట్రంలో ఒక చీకటి అధ్యాయంగా జగన్ మోహన్ రెడ్డి పరిపాలన నిలిచిందని చెప్పారు. ఐదేళ్లపాటు జగన్మోహన్ రెడ్డి మోసకారి సంక్షేమాన్ని అమలు చేశారని ఎద్దేవా చేశారు. సంక్షేమ పథకాల పేరుతో రాష్ట్ర ప్రజల ఖాతాలో డబ్బులు జమ చేసి మళ్లీ తిరిగి వెనక్కి లాక్కునే వారని ఆరోపించారు. అన్ని వ్యవస్థలను సర్వనాశనం చేయడంతోనే రాష్ట్ర ప్రజలు కేవలం 11 సీట్లకే పరిమితం చేశారని విమర్శించారు. అభివృద్ధి, సంక్షేమాన్ని విస్మరించిన జగన్మోహన్ రెడ్డి తన సొంత ప్రయోజనాల కోసం తాడేపల్లి ప్యాలెస్లో కూర్చుని రాష్ట్రాన్ని అడ్డంగా దోచుకున్నారని ఆరోపించారు. ఐదేళ్లపాటు మద్యం వ్యాపారం చేసిన జగన్మోహన్రెడ్డి మద్యం కుంభకోణం ద్వారా దాదాపు రూ. 3500 కోట్లు అవినీతికి పాల్పడ్డారని పేర్కొన్నారు. మాజీ మంత్రి పీతల సుజాత మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు మహిళలకు పెద్ద పీట వేస్తున్నారని అన్నారు. మహిళలకు అవకాశాలు ఇవ్వడం ద్వారానే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందనే ఉద్దేశంతో కూటమి ప్రభుత్వం మహిళ అభివృద్ధికి కృషి చేస్తుందని చెప్పారు. అనంతరం తణుకు నియోజకవర్గంలోని 453 స్వయం సహాయక సంఘాలకు ర. 41.03 కోట్లు బ్యాంకు రుణాలు, స్త్రీ నిధి, ఉన్నతి రుణాల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షురాలు అయినంపూడి శ్రీదేవి, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర మహిళా ఉపాధ్యక్షురాలు రోజా రమణి, తెలుగుదేశం పార్టీ జిల్లా మహిళా అధ్యక్షురాలు సిరిగినీడి రాజ్యలక్ష్మి, చేనేత కార్పొరేషన్ మాజీ చైర్మన్ వావిలాల సరళాదేవి, అత్తిలి, తణుకు ఏఎంసీ చైర్మన్లు దాసం ప్రసాద్, కొండేటి శివ తదితర కూటమి నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## కోటి సూర్య ప్రభ..

వాడవాడలా వినాయక పండిల్లు.
పూజలు... ప్రసాదాలు. సాంస్కృతిక కార్యక్రమాలు. మొదలైన నిమజ్జనాలు.





నరసాపురం ఆగస్టు 28: ప్రభాతవార్త : నరసాపురం మండలంలోని సరిపల్లి గ్రామం, హనుమాన్ సెంటర్ లో వినాయక చవితి సందర్భంగా ఏర్పాటు చేసిన మండపంలో నరసాపురం మాజీ శాసనసభ్యులు బండారు మాధవ నాయుడు స్వామి వారిని దర్శించుకుని అనంతరం స్కూల్ పిల్లలకు పుస్తకాలు, పెన్నులు, పెన్సిల్ లు అందజేసి, అఖండ అన్నసమారాధనలో పాల్గొన్నారు . ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు పాల్గొన్నారు. ప్రముఖ రైతు దేవరపు నారాయణరావు నాని తదితరులు పాల్గొన్నారు.

# అల్పపీడనంతో అప్రమత్తంగా ఉండండి

## -ఏలూరు ఎంపీ



ఏలూరు, ఆగస్టు 28: ప్రభాతవార్త : అల్పపీడనం - వాయుగుండం ప్రభావంతో వచ్చే మూడు రోజులు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందనే వాతావరణ శాఖ హెచ్చరికలు, మరోవైపు గోదావరి వరద ఉధృతి పెరుగుతున్న నేపథ్యంలో ప్రజల ప్రాణాలు, ఆస్తులను రక్షించేందుకు సంబంధిత అధికార యంత్రాంగం ముందస్తు చర్యలు తీసుకోవాలని, ఎటువంటి నిర్లక్ష్యం లేకుండా పునరావాసం, రక్షణ చర్యలు చేపట్టాలని ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ అధికారులను ఆదేశించారు. గోదావరి పరివాహక మండలాల్లోని గ్రామాలలో నీటి మట్టం పెరుగుతున్న దృష్ట్యా, ప్రజలు నది తీరాలకు దగ్గరగా వెళ్లకుండా జాగ్రత్తలు పాటించాలని సూచించారు. భారీ వర్షాల నేపథ్యంలో గణేశ్ మండపాల నిర్వాహకులు కూడా అప్రమత్తంగా ఉండాలన్నారు. ఏలూరు జిల్లాకు ఆరెంజ్ అలెర్ట్ జారీ, గత అనుభవాల నేపథ్యంలో ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని ఎంపీ పుట్టా మహేష్ కుమార్ అధికారులను కోరారు. కుక్కునూరు, వేలేరుపాడు సహా ఏలూరు జిల్లాలో వరద ప్రభావిత మండలాలు, లోతట్టు ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని కోరారు. ఏలూరు పట్టణంతో పాటు జిల్లా అంతటా ఎక్కడా డెంగ్యూ, మలేరియా, జ్వరాలు ప్రబలకుండా ఆరోగ్య వైద్యశాఖ అధికారులు తక్షణ చర్యలు చేపట్టాలని, అవసరమైన మందులు ప్రజలకు అందించాలని ఎంపీ పుట్టా మహేశ్ కుమార్ ఆదేశించారు. ప్రజలకు ?శుద్ధి చేసిన తాగునీరు, పాలు, పాల పొడి, అత్యవసర మైన మందులు, ఆహార సరఫరా తక్షణమే అందించేందుకు ఏర్పాట్లు చేయాలని ఎంపీ సూచించారు. జలవనరులు, అగ్నిమాపక, రెవెన్యూ, పోలీస్, విద్యుత్ మరియు వైద్య శాఖలతో సమన్వయం చేస్తూ అత్యవసర సహాయక చర్యలు వేగవంతం చేయాలని ఎంపీ పుట్టా మహేష్ కుమార్ అధికారులను ఆదేశించారు. ప్రజలు అత్యవసర పరిస్థితుల్లో స్థానిక అధికారులను సంప్రదించాలని, తమ సమస్యలను వెంటనే తెలియజేయాలని, వరద ఉధృతి పూర్తిగా తగ్గేవరకు అప్రమత్తంగా ఉండాలని ఎంపీ పుట్టా మహేష్ కుమార్ ప్రజలకు సూచించారు. అత్యవసరం అయితే ఏలూరు కలెక్టరేట్ వద్ద కంట్రోల్ రూమ్ నెంబర్ 1800-233-1077, 94910 41419 ఫోన్ నెంబర్ల లేదా ఏలూరు ఎంపీ క్యాంపు కార్యాలయ నంబర్స్ -91 96181 94377, -91 98855 19299 కు ఎవరైనా కాల్ చేయవచ్చని ఎంపీ పుట్టా మహేష్ కుమార్ తెలిపారు.

# వాడ వాడలా వినాయక చవితి

చాట్రాయి,ఆగష్టు28,ప్రభాతవార్త : చాట్రాయి మండలంలో అన్ని గ్రామాలలో వాడ వాడలా వినాయక చవితి పండుగను వైభవంగా నిర్వహించారు. ప్రతి గ్రామంలో వినాయకుడి మండపాలను విద్యుత్ అలంకరణతో పాటు వివిధ రకాల పూలమాలలతోమండపాలను తీర్చిదిద్దారు. మండలంలో ప్రతి గ్రామంలో మూడు నుండి ఆరు వరకు వినాయక విగ్రహాలను ఏర్పాటు చేసి ప్రత్యేక పూజలు గావించారు. బూరుగుగూడెం గ్రామంలో మాజీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సహకార యూనియన్ చైర్మన్ దేశ రెడ్డి రాఘవరెడ్డి దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆరుగొలను పేటలో లక్ష్మమ్మ అంకమ్మ దేవాలయం వద్ద ఏర్పాటుచేసిన వినాయకుడికి నందు మాజీ సర్పంచ్ ఇజ్జిగాని వెంకటేశ్వరరావు దంపతులు, పోల్నాటి శ్రీనివాసరావు దంపతులు మరికొందరు కలిసి పూజలో నిర్వహించారు. మండల కేంద్రమైన చాట్రాయి లో రామాలయం వద్ద ఏర్పాటుచేసిన వినాయకుడు విగ్రహం వద్ద భక్తులు భక్తిశ్రద్ధలతో పాల్గొని పూజలు నిర్వహించారు. మండలంలో ఏర్పాటు చేసిన వినాయక మండపాలను చాట్రాయి ఎస్.ఐ రామకృష్ణ ప్రతి గ్రామం తిరిగి పరిశీలన చేసి అనుమతుల గురించి అడిగి తెలుసుకున్నారు. మండపాల వద్ద ఎలాంటి గలాటా లేకుండా భక్తి భావంతో పూజలు నిర్వహించాలని నిర్వాహకులకు ఆయన తెలియ చెప్పారు.



# పేకాట శిబిరం పై దాడి

## - అదుపులో నలుగురు వ్యక్తులు - లక్షకు పైగా నగదు స్వాధీనం


చాట్రాయి, ఆగస్టు 28, ప్రభాతవార్త : మండల కేంద్రమైన చాట్రాయి శివారులో పేకాటాడుతున్నట్లు సమాచారం రావడంతో చాట్రాయి ఎస్సై రామకృష్ణ దాడి చేసే నలుగురు వ్యక్తులను అదుపులో తీసుకోవడంతో పాటు 1,04,600 రూపాయలను స్వాధీనం చేసుకున్నట్టు ఎస్సై చెప్పారు. సదరు వ్యక్తులపై చాట్రాయి పోలీస్ స్టేషన్లో కేసును నమోదు చేసినట్లుగా ఎస్ఐ తెలియ చేసారు. ఈ సందర్భంగా చాట్రాయి ఎస్ఐ రామకృష్ణ మాట్లాడుతూ ఆర్థికంగా ఇబ్బందులను కలగజేసే జూద క్రీడలను ఎవరైనా ప్రోత్సహిస్తే లేదా పాల్గొన్న అట్టి వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని జూదం ఏ రూపంలో ఉన్న ఉపేక్షించమని ప్రజలు వారి యొక్క ఆర్థిక ఇబ్బందులకు గురి చేసే జూద క్రీడల యొక్క సమాచారాన్ని పోలీసు వారికి తెలియ చేయాలి అని, సమాచారం అందించిన వారి యొక్క వివరాలను గోప్యంగా ఉంచుతామని చాట్రాయి ఎస్.ఐ తెలిపారు.

# దాబాలలో ఎక్సైజ్ సీఐ తనిఖీలు

తణుకు, ఆగస్టు 28 ( ప్రభాత వార్త) : హైవేపై మద్యం షాపుల సమీపంలో గల దాబాలలో ఎక్సైజ్ శాఖ అధికారులు ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా తణుకు ఎక్సైజ్ సీఐ మణికంఠ రెడ్డి మాట్లాడుతూ దాబాలలో అక్రమ మద్యం గంజాయి వంటి నిషేధిత పదార్థాలు ఉండవచ్చునని అనుమానంతో తనిఖీలు నిర్వహించమన్నారు. ఎంఆర్పి ధరలకే మద్యం విక్రయాలు జరిగేలా చర్యలు తీసుకున్నామని బెల్ట్ షాపులు అరికట్టమని ఈ సందర్భంగా ఆయన వివరించారు. ఆయన వెంట సిబ్బంది ఉన్నారు.

# ఆనందం మెరిపిస్తుంది..

**అందమైన మెరిసే చర్మం కోసం ఎన్నెన్నో ప్రయత్నాలు చేస్తున్నాం కదా! ఆ తనిఖీలో ఆనందం ఉందా? చర్మ ఆరోగ్యంపై దాని ప్రభావమూ ఎక్కువే అంటున్నారు నిపుణులు.**



పాత ఫొటోలను తిరిగేయండి. చాలా ఆనందంగా ఉన్నవాటిని గమనించారా? దుస్తులు, మేకప్ సంబంధం లేకుండా అందంగా కనిపిస్తారు. ఆ మాయ ఆనందానిదే అంటారు స్కిన్ స్పెషలిస్టులు. మనసు ప్రశాంతంగా ఉన్నప్పుడు సెరటోనిన్, ఆక్సిటోసిన్ వంటి హ్యాపీ హార్మోన్లు విడుదలవుతాయి. వీటిలో ఆక్సిటోసిన్ చర్మంపై చూపే సానుకూల ప్రభావం చాలానే. ఇది ఒత్తిడి, ఆందోళనలను దూరం చేసి, చర్మం మెరవడంలోనూ సాయపడుతుందట. అదే దీనికి భిన్నంగా ఒత్తిడితో సతమవుతున్నారనుకోండి. ఈ హ్యాపీ హార్మోన్లు తగ్గి, ఒత్తిడి కలిగించే కార్టిసాల్ విడుదలవుతుంది. దీంతో మొటిమలు, ఎగ్జిమా... అంటూ బోలెడు సమస్యలు.

ఇంతకీ రిలేషన్‌షిప్‌లో ఉన్నారా? ఇది చేసే మాయ తక్కువ కాదు. ఎరుపెక్కిన అమ్మాయి బుగ్గలు అని చాలాసార్లే వింటాం. నచ్చినవాళ్ల పక్కన ఉన్నప్పుడు, బాగా ఆనందంగా ఉన్నప్పుడు బుగ్గల్లో రక్త ప్రసరణ పెరుగుతుంది ఆ మాయే ఇలా కెంపు రంగు అద్దుకుంటుంది. పెళ్లి, ప్రేమ.. తొలిరోజుల్లో కొత్త అనుభూతులను పంచడమే కాదు, కాస్త ఒత్తిడికి గురిచేస్తుంది కదూ! అవునుమరి... నచ్చేలా కనిపించ డానికి, మెప్పించడానికి ఎన్నెన్ని తిప్పలు పడాలో. ఆ ప్రభావమూ యాక్నే రూపంలో ముఖాన్ని పలకరిస్తుంది. కంగారొద్దు లెండి... కాస్త ఒకరికొకరు అర్థమై సాన్నిహిత్యం పెరిగాక ఇవన్నీ దూరమవుతాయి. అబ్బాయి, అమ్మాయి మధ్య ప్రేమే కాదు... కుటుంబ సభ్యుల ఆత్మీయత కూడా చర్మంపై ప్రభావం చూపుతుంది. అందుకే చుట్టూ ఆనందకర వాతావరణం ఉండాలంటారు. వాళ్లిచ్చే ఆత్మీయ కౌగిలీ ఒత్తిడిని దూరం చేసేదే. అన్నట్టూ.. ఆత్మీయులతో గడిపేస్తోంటే సమయమే తెలియదు కదూ! నచ్చినవన్నీ లాగించేస్తాం. కబుర్లలో పడి ఏ అర్ధరాత్రో నిద్రలోకి జారతాం. ముఖ్యంగా అలిసిపోతాం. దీంతో మేకప్ తీయడం మర్చిపోతాం. కానీ ఇవన్నీ చర్మానికి హాని చేసేవే. ఏదో ఒకసారి అంటే పర్లేదు. కానీ తరచూ జరుగు తోంటే మాత్రం చర్మం పద్దు రాసుకుంటుంది. ఆ అసంతృప్తిని పొడి, నిర్జీవమైన చర్మం, మొటిమల రూపంలో ప్రదర్శిస్తుంది కాబట్టి, జాగ్రత్త. క్రీములు, ఆహారం అంటూ ఎన్నో జాగ్రత్తలు తీసుకుంటాం కానీ.. ఆనందమూ అందానికి ముఖ్యమే! ఎంత ఆనందం, సంతృప్తితో ఉంటే చర్మం అంత హైడ్రేటెడ్‌గా కనిపిస్తుంది. అంతే కళగానూ కనిపిస్తారు. కాబట్టి, ప్రశాంత వాతావరణం, నవ్వులు, ఆత్మీయ కౌగిలింతలు మీ దినచర్యలో ఉండేలా చూసుకోండి మరి.

# మురికివాడ ప్రజల జీవితాల కోసం..

**గుప్పెడు మెతుకుల కోసం... పోరాటం చేసే పిల్లల్ని చూసి చలించిపోయింది. పిన్నమనేని శ్రీలక్ష్మి ఆకలితో అలమటిస్తూ... తప్పుదోవ పడుతున్న వాళ్ల బతుకుల్ని మార్చుకుంది. అందుకామె ఏం చేసిందంటే...**



విద్య అర్హత మాత్రమే కాదు... గౌరవం, ఎవరి కాళ్లమీద వారు నిలబడే అవకాశం. అలాంటి దానికి దూరమవుతూ దుర్భరమైన జీవితాలను గడుపుతున్నారు మురికివాడల్లోని ప్రజలు. పెద్దల సంగతి సరే... పిల్లలదీ అదే పరిస్థితి. చిన్నవయసులోనే డ్రగ్ పెడ్లర్లుగా మారుతున్నారు. 14 ఏళ్లకే పెళ్లిళ్లు... ఏడాది తిరిగేలోపే పిల్లలు... ముప్పై ఏళ్లు నిండక ముందే మరణాలు. ఇవన్నీ ఏ మారుమూలలో చోటు చేసుకుంటున్న సమస్యలు కాదు. విజయవాడ స్లామ్స్ కనిపిస్తోన్న దృశ్యాలు. దీన్ని మార్చాలంటే ఓం శాంతి ఛారిటబుల్ ట్రస్టు స్థాపించా. నేను పుట్టి పెరిగిందంతా విజయవాడ. నాన్న పిన్నమనేని పరంధామయ్య, ఆడిటర్. అమ్మ శాంతిశ్రీ పదో తరగతి వరకూ నిర్మల కాన్వెంట్‌లో చదువుకున్నా. చిన్నప్పట్నుంచే సామాజిక సేవలో ఆసక్తి చూపించే దాన్ని. సిఏ పూర్తయ్యాక, ఉన్నత చదువుల కోసం అమెరికా వెళ్లాను. తిరిగొచ్చి ఇక్కడే ఆడిటింగ్ సంస్థను స్థాపించారు. అమెరికాలోని పలు కంపెనీలకు సేవలు అందిస్తున్నాయి. ఆ ఒక్క ఘటనే... కావాలనే ఓ రోజు పనిమీద వెళ్తూ... రోడ్డు పక్కన ఇద్దరు పిల్లలు ఆహారం కోసం కొట్టుకోవడం చూశాను. ఇంటికి వెళ్లాక అవే దృశ్యాలు కళ్లముందు కదిలాయి. మరుసటి రోజు వాళ్లను వెతుక్కుంటూ పక్కనే ఉన్న మురికివాడకు వెళ్లాను. అక్కడి పరిస్థితులు చూశాక, నా బాధ మరింత ఎక్కువైంది. దాదాపు సగానికి పైగా పిల్లలు కనీస సౌకర్యాలు లేని అపరిశుభ్ర వాతావరణంలో జీవనం సాగిస్తున్నారు. అప్పుడే నిర్ణయించుకున్నా.. వారికి చేతనైనంత సాయం చేయాలని. విద్య ఒక్కటే వారి పరిస్థితుల్ని మార్చగలదు అనిపించింది. అప్పుడే మురికివాడల్లో పిల్లలకు అండగా నిలుస్తున్న సామాజిక కార్యకర్త జోన్స్ మానికొండతో పరిచయమైంది. ఆమె అక్కడి సమస్యలు, తీసుకురావాల్సిన మార్పుగలదు అనిపించింది. అప్పుడే మురికివాడల్లో పిల్లలకు అండగా నిలుస్తున్న సామాజిక కార్యకర్త జోన్స్ మానికొండతో పరిచయమైంది. ఆమె అక్కడి సమస్యలు తీసుకురావాల్సిన మార్పు మీద కొన్నేళ్ల నుంచి పనిచేస్తున్నారు. దాంతో 2016 నుంచి జోన్స్‌తో కలిసి పనిచేయడం మొదలు పెట్టా. అవసరమైన మొత్తాన్ని విరాళంగా ఇచ్చేదాన్ని.

**కొట్టడానికి వచ్చారు....** మీ పిల్లల్ని మాతో పంపండి, చదివిస్తాం అంటే.. 'మా పొట్ట కూటికి ఆటంకం కలిగిస్తున్నారంటూ.. మమ్మల్ని కొట్టడానికి వచ్చారు. ఆదాయ మార్గాలు లేక .. పిల్లల్ని చెత్త కాగితాలు ఏరడానికి, బిక్షాటనకు, ఎలుకలు పట్టడానికి తీసుకెళ్లే వారే ఎక్కువ. వీళ్లకి ఉపాధి ఆదాయ మార్గాలు చూపిస్తే.. పిల్లల్ని ట్యూషన్ సెంటర్లకు పంపిస్తారు అనిపించింది.



నెలవారీ సరకులు ఇచ్చాం. కొందరితో తోపుడు బండ్లు పెట్టించాం. మహిళలకు కుట్టు మెషీన్లు అందజేశాం. పిల్లలకు పోషకాహారం ఇచ్చేవాళ్లం. దాంతో తల్లిదండ్రులకు మాపై నమ్మకం పెరిగింది. పిల్లలు ట్యూషన్ సెంటర్లకు రావడం మొదలు పెట్టారు. ప్రస్తుతం 13 చోట్ల ఈ సెంటర్లు నడుస్తున్నాయి. ఒక్కో సెంటర్‌లో 20మందికి పైగా పిల్లలు ఉన్నారు. ఇక్కడ విద్యతోపాటు వ్యక్తిగత శుభ్రతకు సంబంధించిన పాఠాలూ చెబుతాం. చదువుకుని వీళ్లంతా పెద్ద పెద్ద అధికారులు కాలేకపోవచ్చేమో కానీ మేము నేర్పుతున్న విలువలతో వాళ్ల జీవితాన్ని తీర్చిదిద్దుకుంటారనే మా ఈ ప్రయత్నం.

# కుంగిపోతున్న 'శాండ్విచ్ కేరర్లు'

**కుటుంబ బాధ్యతలు, పనుల్లో** పడి తమ గురించి పట్టించుకోకుండా అనారోగ్యాన్ని తెచ్చిపెట్టుకుంటున్నవాళ్లే. ఉద్యోగం చేసినా, గృహిణిగా ఉన్నా సరే వాళ్లపై ఉండే పనులభారం ఎక్కువే కదా! ఇక ఇంట్లో చిన్న పిల్లలు ఉన్నప్పుడు మనకంటూ దొరికే సమయం కూడా తగ్గిపోతుంది. దానికితోడు మనపై ఆధారపడిన వృద్ధులు ఉంటే మరింత భారమవుతుంది. ఇలా అటు పిల్లల్నీ ఇటు వృద్ధుల్నీ ఒకే సమయంలో సంరక్షణ చేసే వాళ్ల కాలంలో అనేక శారీరక, మానసిక సమస్యలు ఎదుర్కొంటున్నారని యూనివర్సిటీ కాలేజ్ డన్ చేసిన అధ్యయనాలు చెబుతున్నాయి. ఇలాంటివారిని 'శాండ్విచ్ కేరర్లు' అంటున్నారు. నిపుణులు. అంటే పిల్లలూ, పెద్దలూ ఇద్దరి బాధ్యతల నడుమ వీళ్ల శాండ్విచ్ వెలిగిపోతారన్నమాట. ఈ పరిస్థితిని తల్లిదండ్రులిద్దరూ ఎదుర్కొంటున్నా... మహిళలు మరింత ఎక్కువగా ప్రభావితమవుతున్నారట. ఈ పరిశోధన కోసం వాళ్లు 4వేల మందిని ఎంపిక చేసుకున్నారు. అందులో సగం మంది శాండ్విచ్ కేరర్లు, మరో సగంమంది నాన్ శాండ్విచ్ కేరర్లు. తొమ్మిదేళ్లకాలంలో ఈ రెండు గ్రూపుల్లో ఉన్నవారి శారీరక, మానసిక ఆరోగ్యాల్లో ఎలాంటి మార్పులు వచ్చాయో తెలుసుకున్నారు. ముఖ్యంగా శాండ్విచ్ కేరర్ అవ్వక ముందు, అయ్యాక వచ్చిన మార్పులను స్టాటిస్టికల్ మోడల్ ద్వారా కనుగొన్నారు. శాండ్విచ్ కేరర్లు కానివారితో ప్రస్తుత వీళ్ల మానసిక ఆరోగ్యం ఎక్కువగా క్షీణించిందట. కుంగుబాటు, ఆందోళన, బరువు పెరగడం లాంటి అనేక సమస్యలు ఎదుర్కొన్నారట. 30–49 మధ్య వయసున్న వాళ్లు ఎక్కువగా దీని బారిన పడ్డారట. అంతేకాదు, అప్పుడు వచ్చిన మానసిక సమస్యలు ఏళ్లపాటు కొనసాగాయి. మరీ ముఖ్యంగా రోజుకి 20గంటల పాటు ఈ సంరక్షణ బాధ్యతల్లోనే ఉండేవారు మరింతగా కుంగిపోతున్నారట. అందుకే, ఇలాంటి వారిని గుర్తించి కుటుంబ సభ్యులు, సమాజమూ సహకరించాలని, వర్క్ ప్లేస్ ఫ్లెక్సిబిలిటీ, అవసరమైన సాయం అందించాలని, బాధితులు కూడా తమ ఆరోగ్యంపై దృష్టిపెట్టాలని పరిశోధకులు సూచిస్తున్నారు. మరి మీరూ శాండ్విచ్ కేరర్లేనా?



# రాగి పాత్రల్ని మెరిపిస్తాయి !

**రాగి పాత్రలు మనందరి ఇళ్లలో ఉండేవే! పూజగదిలో వెండి తర్వాత స్థానం రాగిదే.. ఈ కాలంలో కాపర్ కోటింగ్ ఉన్న పాత్రలో కొలువుదీరాయి. అయితే వాటిని శుభ్రం చేయడం కాస్త కష్టమైన పనే. కానీ వంటింట్లో దొరికే కొన్ని పదార్థాలతో సులభంగా మెరిపించచ్చంటున్నారు నిపుణులు.**






**ఉప్పు, వెనిగర్:** ఉప్పు, వెనిగర్ మిశ్రమాన్ని రాగి పాత్రల మీద అప్లై నెమ్మదిగా రుద్దాలి. ఆపై కుళాయి నీటితో కడిగి మెత్తని గుడ్డతో తుడిచేస్తే సరిపోతుంది. ఉప్పు, వెనిగర్ తో మరో విధంగా రాగి పాత్రల్ని శుభ్రం చేయాలి. ఒక పెద్ద గిన్నెలో నీళ్లు తీసుకొని, అందులో టేబుల్ స్పూన్ ఉప్పు, ఒక కప్పు వెనిగర్ వేసి బాగా కలపాలి. అవి కనిగిపోయాక అందులో రాగి పాత్రల్ని వేసి, ఈ గిన్నెను స్టౌ మీద పెట్టాలి. నీళ్లు మరిగే వరకు అలాగే ఉంచాలి. ఈ సమయంలో వాటి మురికి క్రమంగా వదలడం గమనించవచ్చు. ఆ తర్వాత సబ్బుతో మరోసారి రుద్ది.. కడిగేస్తే పాత్రలు తళతళ మెరిసిపోతాయి.

**నిమ్మకాయతో...** నిమ్మకాయతో రాగి పాత్రల్ని సులభంగా శుభ్రం చేసేయచ్చు. నిమ్మకాయను సాగానికి కట్ చేసి, ఒక ముక్కతో రాగి వస్తువులపై రుద్దాలి. లేదంటే నిమ్మ చెక్కకు ఉప్పు అది కూడా పాత్రల్ని రుద్దచ్చు. ఫలితంగా అవి శుభ్రపడతాయి. అంతే కాదు.. నిమ్మరసాన్ని గిన్నెలో పిండి.. అందులో ఉప్పు వేసి కలపాలి. ఈ మిశ్రమంలో ఒక మెత్తని గుడ్డని ముంచి దానితో రాగి పాత్రల్ని క్లీన్ చేయడం వల్ల కూడా ఫలితం ఉంటుంది. ఈ రాగి పాత్రలపై గీతలు పడకుండా కూడా జాగ్రత్తపడచ్చు.



**కెచప్ కూడా!** కెచప్ కూడా రాగి పాత్రల్ని శుభ్రం చేయచ్చు. వాటిపై పడిన కఠినమైన మొండి మరకల్ని సైతం ఇది తొలగి స్తుంది. నమూనా కెచప్ని ఓ పొరల రాగి పాత్రలపై పూయాలి. పది నిమిషాలయ్యాక మెత్తటి గుడ్డతో బాగా రుద్దాలి. ఆపై పాత్రల్ని వేడి నీటితో కడిగి.. పొడిగుడ్డతో తుడిచేస్తే అవి తళతళ లాడతాయి.

# ఆల్ఫా జనరేషన్‌కి ఇవి నేర్పాల్సిందే..

'మాలో మేమెప్పుడూ సొంత నిర్ణయం తీసుకోలేదు. అమ్మానాన్నలు ఏం చెబితే అది చేసేవాళ్లం' అంటే ఈతరం తల్లిదండ్రులు చాలామందినే చూస్తుంటాం. అయితే, ఇప్పటి తరమూ అలానే ఉండాలని కోరుకోవడం మాత్రం అత్యాశే. సామాజిక వ్యవస్థ, ఆర్థికాంశాలు, కుటుంబ వాతావరణం... వంటివాటిపై ఆధారపడిన పిల్లల పెంపకం ఉండేదంటున్నారు నిపుణులు. ఇప్పుడు ఆ పరిస్థితులు మారిపోయాయి. అందుకు తగ్గట్లే తల్లిదండ్రులు కూడా తమ పేరెంటింగ్ స్టైల్ మార్చాల్సిందేనని సూచిస్తున్నారు. ముఖ్యంగా ఆల్ఫా జనరేషన్ (2010–2025) పిల్లల్ని పెంచడంలో సాంకేతికతను అందిపుచ్చుకోవాలి. అదేలాగంటే... స్క్రీన్ సమయాన్ని నిషేధించే బదులు... వారు ఉపయోగించే యాప్‌లు, ఆడే ఆటలు, వీడియోలు చూస్తే మీరూ తెలుసుకుంటే మేలు. అప్పుడు చిన్నారులూ నియంత్రణలో ఉంటారు. మీరు వద్దనుకున్న వాటి నుంచి... వాళ్లని మళ్లించడమూ సులువవుతుంది. దీంతోపాటే పిల్లలకు ఆన్‌లైన్ భద్రత, సైబర్ బుల్లీయింగ్ ఎదుర్కోవడం, స్క్రీన్ సమయాన్ని బ్యాలెన్స్ చేసుకోవడం నేర్పించండి. అలానే వాళ్ల టెక్నాలజీని కేవలం కంటెంట్ చూడటానికి మాత్రమే ఉపయోగించనివ్వొద్దు. బదులుగా వీడియోలు రూపొందించడం, కథలు రాయడం, కోడింగ్ నేర్చుకోవడం... వంటివాటిపై శ్రద్ధపెట్టేలా చేయండి. అలానే, వాళ్లకెదైనా సమస్య ఎదురైతే... వెంటనే తీర్చేయకుండా వాళ్లం తట వారుగా పరిష్కారాలు వెతుక్కునేలా చేయండి. రోజువారీ జీవితంలో వాళ్ల వయసుకి తగ్గ పనులు, ప్రత్యామ్నాయాలూ చూపించండి. పిల్లలు కూడా మాట్లాడితే మీరు ఓపిగ్గా వినాలి. సమయం ఇవ్వాలి. అప్పుడే వాళ్లు భావోద్వేగాలను అర్థం చేసుకోగలరు.



# తెలుసుకుందాం..

మన చేతివేళ్లలో కుడిచేయి మధ్య వేలి గోరు వేగంగా పెరుగుతుందట. అదే ఎడమచేయి వాటం ఉన్నవారికైతే ఎడమచేతి మధ్యవేలు వేగంగా పెరుగుతుందట. మనం ఆ చేయిని ఎక్కువగా ఉపయోగించడమే అందుకు కారణం.



# బరువు తగ్గాలంటే డైట్‌లో..

**బరువు తగ్గడానికి ఆహార నియమాలు పాటించడం, వ్యాయామాలు చేయడం కామన్.** ఈ ఎవరైనా రోజూ చపాతీ తింటారు. మరి, సాధారణంగా చపాతీ అంటే గోధుమ పిండితో చేసుకునే వారే ఎక్కువ. కానీ ఇదొక్కటే కాదు.. వివిధ రకాల ధాన్యాలతో చేసిన పిండి కూడా అధిక బరువును తగ్గించి, సంపూర్ణ ఆరోగ్యాన్ని సొంతం చేస్తుందని నిపుణులు భావిస్తున్నారు. ఇలా ఒక్కోసారి ఒక్కో రకమైన పిండితో చపాతీ చేసుకోవడం లేదంటే ఇతర వంట కాలు ప్రయత్నించడం వల్ల విభిన్న రుచుల్ని ఆస్వాదించొచ్చు. అలాగే వాటిలోని పోషకాలూ శరీరానికి అందుతాయి.. మరల బరువు తగ్గాలన్న లక్ష్యాన్నీ చేరుకోవచ్చు:



**ఓట్స్ పిండి :** బరువు తగ్గాలంటే వారి డైట్‌లో ఇది తప్పకుండా ఉంటుంది. అయితే చాలామంది ఓట్స్‌ను పాలలో ఉడికించి తీసుకోవడం, ఓట్స్‌తో ఉప్మా, దోసె. చూస్తుంటాం. వీటితో పాటు ఓట్స్ పిండితో మెత్తని, రుచికరమైన చపాతీలు కూడా తయారుచేసుకోవచ్చు. ఇంట్లో ఉన్న ఓట్స్‌ని మెత్తగా గ్రైండ్ చేసుకోవచ్చు లేదంటే మార్కెట్లో దొరికే ఓట్స్ పిండిని ఎంచుకోవచ్చు. ఓట్స్‌లో విటమిన్లు, ఖనిజాలు, ఫైబర్, యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా లభిస్తాయి.. పైగా ఇది గ్లూటెన్ రహిత పదార్థం.. ఇందులోని పోషకాలు చక్కెర స్థాయుల్ని క్రమబద్ధీకరించడంతో పాటు గుండెను మెరుగుపరుస్తాయి. అలాగే శరీరంలో కొవ్వుల్ని కరిగించి బరువు తగ్గడంలోనూ ఓట్స్ సహకరిస్తాయని పలు అధ్యయనాల్లో తేలింది.



**సజ్జ పిండి..** ప్రొటీన్లు, కార్బోహైడ్రేట్లు, ఐరన్, సోడియం..వంటి పోషకాలు పుష్కలంగా లభించే సజ్జలు బరువు తగ్గాలంటే వారికి చక్కటి ఆహారం. ఇక వీటిలో ఉండే ఫైబర్ జీర్ణశక్తిని పెంచుతుంది. రక్తంలో కొవ్వును కరిగించ డంతో పాటుగా చక్కెర శరీరంలో స్థాయుల్ని అదుపులో ఉంచితే ఈ చిరుధాన్యాలు మధుమేహానికి మంచివంటున్నారు నిపుణులు. కొన్ని రకాల క్యాన్సర్ల ముప్పునూ ఇవి దూరం చేస్తాయి. కాబట్టి సజ్జ పిండితోనూ రోటీ తయారు చేసుకొని.. కాయగూరలు/పప్పుతో తీసుకోవచ్చు. అయితే పూర్తిగా సజ్జ పిండి ఉపయోగించి తయారుచేసిన రోటీలు గోధుమపిండి చపాతీతో పోల్చితే కాస్త గట్టిగా, మందంగా వస్తాయి. ఇలా ఇష్టపడని వారు గోధుమ పిండి, సజ్జ పిండి సమపాళ్లలో కలుపుకొని కూడా చపాతీలు తయారుచేసుకోవచ్చు.



**జొన్న పిండి..** జొన్న రొట్టె మనకు తెలిసిన విటమిన్లు, ఖనిజాలు, యాంటీ ఆక్సిడెంట్లు ఉండే జొన్నల్లో క్యాలరీలు చాలా తక్కువ మొత్తంలో ఉంటాయి. కాబట్టి వీటిని రోజూ ఆహారంలో భాగం చేసుకోవడం వల్ల బరువు పెరగకుండా జాగ్రత్తపడచ్చు. అలాగే ఇందులోని విటమిన్ 'బి' కణజాల వృద్ధికి తోడ్పడుతుంది. ఇక ప్రొటీన్లు, క్యాల్షియం, కాపర్, జింక్, పొటాషియం.. వంటి పోషకాలు అధికంగా ఉండే జొన్నలు.. రక్తంలో చక్కెర స్థాయుల్నీ అదుపు చేస్తాయంటున్నారు నిపుణులు. అందుకే బరువు తగ్గాలనుకునే వారు, మధుమేహులు జొన్న పిండితో చేసిన రొట్టెను రోజూ ఒక పూట తీసుకోవాలంటున్నారు. రొట్టెల్ని ఎక్కువగా తినే మరాఠీయులు.. గోధుమ రొట్టెల కంటే జొన్న పిండితో, చేసిన రొట్టెలకే ప్రాధాన్యమిస్తారట!

# కొత్తిమీర తిందాం..

**కొత్తిమీరను ఇష్టపడని వాళ్లు దాదాపుగా ఉండరు.** ఆ పరిమళం అలాంటిది. కూర, చారు, పచ్చడి.. ఎండులో వేసినా.. దాని రుచి రెట్టింపైపోతుంది. ఇది రుచికే కాదండోయ్, ఆరోగ్యానికీ మంచిదే. కొత్తిమీర మంచి పోషకాహారం. విటమిన్లు, ఐరన్, క్యాల్షియం, మెగ్నీషియం, భాస్వరం విస్తారంగా ఉన్నాయి. ఇందులో యాంటీ ఇన్ఫ్లమేటరీ గుణాలు, యాంటీ ఆక్సిడెంట్లు ఉన్నాయి. ఇది రక్తంలో చక్కెర స్థాయిని తగ్గిస్తుంది. జీర్ణప్రక్రియను మెరుగుపరుస్తుంది. కడుపుబ్బరం, మలబద్ధక సమస్యలను నివారిస్తుంది. ఇందులోని 'ఎ' విటమిన్ కళ్లకు మేలుచేస్తే, 'సి'విటమిన్ రోగనిరోధకశక్తిని పెంచుతుంది. 'ఇ' విటమిన్ కంటి కింది నల్లటి వలయాలను పోగొడుతుంది. రోజూ కాస్త కొత్తిమీర తినడం వల్ల మధుమేహం నుంచి ఉపశమనం కలుగుతుంది. దంతాలు, ఎముకలు దృఢంగా ఉంటాయి. ఓస్టియో పొరాసిస్ లాంటి సమస్యలు తలెత్తుతాయి. ఇది ఒంట్లో వేడిని తగ్గిస్తుంది, ఆకలిని పెంచుతుంది. పేగులను ఆరోగ్యంగా ఉంచుతుంది. కీళ్ల జబ్బులు తగ్గుతాయి. కొత్తిమీర నరాలకు, కాలేయానికి, ఊపిరితిత్తులకు మంచిది. ఇది నోటిపూతను, మూత్రపిండాల్లో రాళ్లను నిరోధిస్తుంది. దీని వల్ల చర్మం ఆరోగ్యంగా ఉంటుంది. రక్తప్రసరణ బాగుంటుంది. చెడు కొలెస్ట్రాల్ తగ్గించి, మంచి కొలెస్ట్రాల్‌ను పెంచుతుంది. దాంతో గుండెజబ్బులు వచ్చే అవకాశం తక్కువ. ఇది మానసిక ఒత్తిడిని తగ్గిస్తుంది. మతిమరపును రానివ్వదు. క్యాన్సర్‌ని సైతం నివారించే ఔషధ గుణాలు ఇందులో ఉన్నాయి. ఇన్ని సుగుణాలున్న కొత్తిమీరను ఏదో రూపంలో తిందాం, ఆరోగ్యంగా ఉందాం.

# జ్ఞానభక్తి, ప్రేమభక్తి

**ముగ్గురు స్నేహితులు అడవిలో నడుస్తున్నారు.** హఠాత్తుగా పెద్దపులి ఎదురు పడింది. మొదటి వ్యక్తి భయపడి పోతూ 'మిత్రులారా? మనకు కాలం తీరిపోయింది. ఇక బతికి బట్టకట్టటం అసాధ్యం' అని నీరుగారి పోయాడు. రెండో వ్యక్తి భయపడాల్సిన పనిలేదు, భగవంతుడున్నాడు. ఆయన్ని ప్రార్థిస్తే తప్పకుండా మనల్ని రక్షిస్తాడు అని భరోసా ఇచ్చాడు. మూడో వ్యక్తి జోక్యం చేసుకుని ఇంత చిన్న విషయానికి భగవంతుణ్ణి ఎందుకు ఇబ్బంది పెట్టాలి? ఇదిగో ఈ చెట్టునెక్కి ప్రాణాలు కాపాడుకుందాం! అన్నాడు. గృహస్థభక్తులకు ఈ కథను చెప్పిన రామకృష్ణ పరమహంస కాలం తీరిపోయింది. అని ప్రాణాలపై ఆశలు వదులుకున్న వ్యక్తి నాస్తికుడు. అతడికి భగవంతుడి ఉనికే తెలియదు. ప్రార్థించి రక్షణ కోరదామన్న వ్యక్తి జ్ఞానభక్తి భగవంతుడు ఉన్నాడని, సర్వవ్యాప్తి అయిన ఆయనే మనల్ని కాపాడతాడని తెలిసినవాడతను. పరమాత్మను ప్రేమిస్తూ, తనను రక్షిస్తాడన్న నమ్మకం ఉన్నప్పటికీ, ఆయన్ను కష్టపెట్టకూడదన్న భావనతో స్వప్రయత్నానికి కూడా ప్రాధాన్యం ఇచ్చేవాడిది ప్రేమభక్తి అంటూ వివరించారు. సాధారణ భక్తుల్లో చాలామంది జ్ఞానభక్తుల విభాగంలోకి, బృందావన గోపికల వంటివారు ప్రేమభక్తుల వర్గంలోకి వస్తారని ప్రవచించారు. జ్ఞాన భక్తులు పరమాత్మ రాజ ప్రాసాదం వరకు వెళ్లగలరు. కానీ ప్రేమభక్తి ఉన్నవాళ్లు ఆయన అంతఃపురంలోకి కూడా ప్రవేశించగలరని పరమహంస స్పష్టం చేశారు.



ఆధ్యాత్మికం

# నవ్వుని నటించొద్దు !

నవ్వు ఆరోగ్యానికి మంచిదేనని వినడమే కాదు, లాఫింగ్ యోగాలంటూ దానికోసం సమయాన్ని కేటాయించుకుని మరీ సాధన చేస్తున్నాం. ఒక్కోసారి కొంతమంది మాట్లాడే మాటలు మనకి తెప్పిస్తున్నా నవ్వుతూనే సమాధానం చెబుతుంటాం. మనసు బాగోకపోతే ఆ బాధ బయటకు కనిపించకుండా చిరునవ్వుని చిందిస్తూ మోహంలో ఆ లోటు కనపడకుండా దాచేస్తాం. ఒక్కోసారి కొంతమంది వేసే జోక్స్‌కి మనకి నవ్వు రాదు కానీ మొహమాటం కొద్దీ నవ్వాల్సిన పరిస్థితి, అంతేకాదు, చేసే పనిలో ఒత్తిడికి గురైతే ఆ భయం కనిపించకుండా ఉల్లాసంగా కనిపించేందుకు నకిలీ చిరునవ్వుల్ని ప్రదర్శిస్తాం. ఈ నవ్వునే 'ప్లాస్టిక్ స్మైల్' అంటున్నారు. నిపుణులు. ఇలాంటి నవ్వు ఆరోగ్యానికి మేలు చేయకపోగా అనారోగ్య సమస్యలు తెచ్చిపెడుతుందని అధ్యయనాలు చెబుతున్నాయి. ఆక్యుపేషన్ హెల్త్ సైకాలజీ నిర్వహించిన ఓ సర్వేలో ఈ విషయం వెల్లడైంది. ఇలా నకిలీ నవ్వుని ప్రదర్శించే వారు వ్యక్తిగత భావోద్వేగాలను మనసులోనే దాచుకుంటున్నారు. దీనివల్ల ఒత్తిడి పెరిగి మానసిక ఆరోగ్యం దెబ్బతింటుంది.



## బాక్సింగ్ టోర్నమెంట్‌లో..
## మెరిసిన భారత్ బాక్సర్లు
# ధృవ్, ఉదయ్

**న్యూఢిల్లీ:** ఇంటర్నేషనల్ యూత్ బాక్సింగ్ టోర్నమెంట్‌లో భారత జూనియర్ బాలురు తమ సత్తాను చాటారు. చైనాలోని జిన్జియాంగ్‌లో జరుగుతున్న 3వ "బెల్ట్ అండ్ రోడ్" ఇంటర్నేషనల్ యూత్ బాక్సింగ్ గాలా-అండర్



17/19/23 టోర్నమెంట్‌లో రెండో రోజు గురువారం జరిగిన నాలుగు బౌట్లలో భారత యువ బౌలర్లు క్లీన్ స్వీప్ చేయడం ఈ రోజు హైలైట్. ఉజ్బెకిస్తాన్, ఆఫ్ఘనిస్తాన్ మరియు అజర్‌బైజాన్ నుండి వచ్చిన ప్రత్యర్థులను భారత యువ బౌలర్లు ఓడించారు. ధ్రువ్ ఖర్బ్ ఉజ్బెకిస్తాన్‌కు చెందిన యార్కింజోనోవ్ అబ్దుగానిపై 5:0 తేడాతో ఆధిపత్య విజయం సాధించాడు. ఉదయ్ సింగ్ కూడా అదే బాటలో నడిచాడు, ఆఫ్ఘనిస్తాన్‌కు చెందిన హబీబీ మొహమ్మద్ జాకిపై మరో క్లినికల్ 5:0 తేడాతో గెలుపొందాడు. అజర్‌బైజాన్‌కు చెందిన మెహాతీవ్ తునార్‌పై నాకౌట్ విజయంతో ఉధమ్ సింగ్ రాఘవ్ అద్భుతమైన ప్రదర్శన ఇచ్చాడు. ఆశిష్ ఆఫ్ఘనిస్తాన్‌కు చెందిన సలాంగి ఫర్హాద్‌పై 5:0 తేడాతో ఆధిక్యం సంపాదించాడు. ఈ ఎడిషన్‌లో భారత్ 59 మంది సభ్యుల బృందాన్ని రంగంలోకి దించింది. ఇందులో 20 మంది బాలురు మరియు 20 మంది బాలికలు ఉన్నారు.

# ఆసియా కప్‌లో బ్యాట్స్‌మెన్ దండయాత్ర




## రికార్డులు బద్దలు కొట్టిన టీమ్స్

**న్యూఢిల్లీ:** టీ20 క్రికెట్‌లో పరుగుల వర్షం కురుస్తుండటం సర్వసాధారణం. ఏసియా కప్ టీ20 టోర్నీలోనూ బ్యాట్స్‌మెన్ తమ సత్తా చాటుతూ తమ టీమ్‌లకు భారీ స్కోర్‌లు అందిస్తున్నారు. ఏసియా కప్ టీ20 చరిత్రలో 2022లో నమోదైన టాప్5 భారీ స్కోర్లలో భారత్ రికార్డు సృష్టించింది. ఆఫ్ఘానిస్తాన్‌తో జరిగిన మ్యాచ్‌లో భారత్ సాధించిన స్కోరు ఏసియా కప్ టీ20 చరిత్రలో అత్యధిక స్కోరుగా నిలిచింది. కేవలం రెండు వికెట్లు కోల్పోయి 20 ఓవర్లలో 212 పరుగులు చేసింది. ఈ మ్యాచ్‌లో విరాట్ కోహ్లీ అద్భుతమైన సెంచరీ సాధించి భారత విజయంలో కీలక పాత్ర పోషించాడు. ఈ భారీ లక్ష్యం ముందు ఆఫ్ఘానిస్తాన్ జట్టు పూర్తిగా చేతులెత్తేసింది. అలాగే షార్జాలో పాకిస్తాన్ కూడా హాంకాంగ్‌పై భారీ స్కోరు సాధించింది. ఈ పోరులో పాకిస్తాన్ కేవలం 2 వికెట్లు నష్టపోయి 193 పరుగులు చేసింది. కెప్టెన్ బాబర్ ఆజమ్, మహ్మద్ రిజ్వాన్ భాగస్వామ్యంతో పాకిస్తాన్ 193 పరుగుల భారీ లక్ష్యం నిర్మించింది. ఈ స్కోరు హాంకాంగ్‌కు చాలా కష్టమైంది. పాకిస్తాన్ సునాయాసంగా గెలిచి తమ బలాన్ని నిరూపించుకుంది. ఇది పాకిస్తాన్ జట్టుకు ఏసియా కప్ టీ20 చరిత్రలో అత్యధిక స్కోరుగా నమోదైంది. ఇక భారత్, హాంకాంగ్ మధ్య 2022లో దుబాయ్ వేదికగా జరిగిన మ్యాచ్‌లో అత్యధిక స్కోరు 192/2. ఆసియా కప్‌లో అత్యధిక స్కోరు చేసిన ఈ జాబితాలో భారత జట్టు మరోసారి చేరింది. 2022లో హాంకాంగ్‌పై భారత జట్టు మరోసారి అద్భుత ప్రదర్శన చేసింది. సూర్యకుమార్ యాదవ్, విరాట్ కోహ్లీ విధ్వంసకర బ్యాటింగ్‌తో భారత్ 20 ఓవర్లలో 192 పరుగులు చేసింది. ఇది ఏసియా కప్ టీ20 చరిత్రలో మూడవ అత్యధిక స్కోరుగా రికార్డయింది. ఇక అదే ఏడాది దుబాయ్ వేదికగా శ్రీలంక, బంగ్లాదేశ్ జరిగిన మ్యాచ్ చాలా ఉత్కంఠగా సాగింది. రెండో ఇన్నింగ్స్‌లో బ్యాటింగ్ చేసిన శ్రీలంక కేవలం 19.2 ఓవర్లలోనే 8 వికెట్లు కోల్పోయి 184 పరుగుల లక్ష్యాన్ని చేధించింది. శ్రీలంక బ్యాట్స్‌మెన్ ఓపికతో ఆడుతూనే దూకుడు ప్రదర్శించి ఈ విజయం సాధించారు. అత్యధిక స్కోరు సాధించిన జట్లలో టాప్ 5లో బంగ్లాదేశ్-శ్రీలంక ఉంది. అదే ఏడాది దుబాయ్ వేదికగా జరిగిన అదే మ్యాచ్‌లో మొదట బ్యాటింగ్ చేసిన బంగ్లాదేశ్ కూడా అద్భుతంగా ఆడింది. వారు 20 ఓవర్లలో 183 పరుగులు చేశారు. కానీ, శ్రీలంక చివరి ఓవర్లలో విజృంభించి లక్ష్యాన్ని ఛేదించింది. ఈ మ్యాచ్ ఏసియా కప్‌లో అత్యంత ఉత్కంఠభరితమైన మ్యాచ్‌లలో ఒకటిగా నిలిచింది.

## ఉమెన్ ఛాంపియన్‌షిప్‌లో..
# టీమిండియా డబుల్ గోల్ఫ్
## 5-0తో భూటాన్ చిత్తు

ఆట



**న్యూఢిల్లీ:** శాఫ్ అండర్17 మహిళల ఛాంపియన్‌షిప్-2025లో తమ నాలుగో మ్యాచ్‌లో టీమిండియా భూటాన్‌ను 5-0 తేడాతో ఓడించింది. ధింపులోని చాంగ్లిమితాంగ్ స్టేడియంలో గురువారం ఆట ప్రారంభమయ్యే సమయానికి యంగ్ టైగ్రెస్సెస్ 3-0 ఆధిక్యంలో ఉంది. నాలుగు రోజుల వ్యవధిలో ఇరు జట్ల మధ్య ఇది రెండవ మ్యాచ్.
మొదటిది భారత్ 8-0 తేడాతో విజయం సాధించింది. గత ఆటలో హ్యాట్రిక్ సాధించిన అనుష్క కుమారి రెండుసార్లు గోల్స్ చేసి, ఐదవ గోల్స్‌కు సహాయం చేసింది. టోర్నమెంట్ లో ఇప్పటివరకు ఆమె వ్యక్తిగత గోల్స్ సంఖ్యను ఏడుకు చేర్చి గోల్డెన్ బూట్ రేసులో అగ్రస్థానంలో నిలిచింది. ఇతర గోల్స్‌ను శ్వేతా రాణి (24 నిముషం), జులన్ నోంగ్మైథెమ్ (77 నిముషం), నీరా చాను లాంగ్జామ్ (90+5 నిముషం) సాధించారు. ఈ అద్భుతమైన విజయంతో భారత్ ఆడిన నాలుగు మ్యాచ్‌లలో నాలుగింటిలోనూ విజయాలు సాధించింది, 22 గోల్స్ మాత్రమే వదులుకోకుండా గోల్స్ చేసింది.
దీంతో తొమ్మిది పాయింట్లతో రెండవ స్థానంలో ఉన్న బంగ్లాదేశ్ కంటే 12 పాయింట్లతో భారత్ ఇప్పుడు గ్రూప్‌లో అగ్రస్థానంలో ఉంది. నేపాల్ మూడు పాయింట్లతో రెండవ స్థానంలో ఉండగా, భూటాన్ ఇంకా ఒక్క పాయింట్ కూడా సాధించలేదు. మూడు మ్యాచ్‌ల్లో 13 గోల్స్ చేసిన తర్వాత భూటాన్ లోపాలను పూడ్చుకోవాలని తీవ్రంగా ప్రయత్నించింది. కానీ 16వ నిమిషంలో అనుష్క ఫ్రీకిక్‌తో తప్పును సరిదిద్దుకుంది. చివరికి 77వ నిమిషంలో నాల్గవ గోల్ వచ్చింది.

## ఆసియా షూటింగ్ ఛాంపియన్‌షిప్..
# అనిష్‌కు రజతం

**న్యూఢిల్లీ:** ఆసియా షూటింగ్ ఛాంపియన్ షిప్‌లో భారత్ జట్టు రజతం గెలుచు కుంది. కజకిస్తాన్‌లోని షిమ్‌కెంట్‌లో గురువారం జరిగిన 16వ ఆసియా షూటింగ్ ఛాంపియన్‌షిప్‌లో పురుషుల 25 మీటర్ల రాపిడ్ ఫైర్ పిస్టల్ ఈవెంట్‌లో అనిష్ భన్వాలా రజతంతో సరిపెట్టుకున్నాడు.



ఫైనల్‌లో ఎక్కువ భాగం ఫీల్డ్‌ను నడిపించి ఆరుగురు ఫైనలిస్టులలో అగ్రస్థానంలో నిలిచి 35 హిట్‌లతో రజతం గెలుచుకున్నాడు. ఫైనల్‌లో మరో భారతీయుడు ఆదర్శ్ సింగ్, కొరియాకు చెందిన సియోయాంగ్ యూన్‌పై షూట్‌ఆఫ్ తర్వాత 15 హిట్‌లు సాధించి మొత్తం మీద ఐదవ స్థానంలో నిలిచాడు. చైనాకు చెందిన లియాన్‌బోఫాన్ సు (36 హిట్స్) స్వర్ణం గెలుచుకోగా, కొరియాకు చెందిన జేక్యూన్ లీ (23 హిట్స్) కాంస్యంతో సరిపెట్టుకున్నాడు. 2023లో అనిష్ ఇదే ఈవెంట్‌లో కాంస్య పతకం గెలుచుకున్నాడు. ఫైనల్స్ సగం దశలో, అనిష్ 18 హిట్‌లతో అగ్రస్థానంలో ఉండగా, ఆదర్శ్ సింగ్ 13 హిట్‌లతో నాల్గవ స్థానంలో ఉన్నాడు. ఆదర్శ్ సింగ్ (585), అనిష్ (583), నీరజ్ కుమార్ (570)లతో కూడిన భారత త్రయం 1738 పాయింట్లతో జట్టు విభాగంలో రజతం గెలుచుకుంది. కొరియా 1748 పాయింట్లతో స్వర్ణం గెలుచుకోగా, చైనా 1733 పాయింట్లతో కాంస్యం గెలుచుకుంది.

## షియోమికి యాపిల్ శాంసంగ్ నోటీసులు!

**శాన్‌ఫ్రాన్సిస్కో, ఆగస్టు 28:** చైనా స్మార్ట్‌ఫోన్ల తయారీ సంస్థ షియోమీకి టెక్ దిగ్గజాలైన యాపిల్, శాంసంగ్ గట్టి షాక్ ఇచ్చాయి. తమ ప్రీమియం ఫోన్లను లక్ష్యంగా చేసుకుని, వాటిని పోలుస్తూ షియోమీ ప్రకటనలపై ఈ రెండు కంపెనీలు వేర్వేరుగా లీగల్ నోటీసులు జారీ చేశాయి. తమ బ్రాండ్ ప్రతిష్ఠకు నష్టం కలిగించేలా ఉన్న ఈ చర్యలు వెంటనే నిలిపి వేయాలని ఆ నోటీసుల్లో స్పష్టం చేశాయి. ఈ ఏడాది మార్చి, ఏప్రిల్ నెలల్లో షియోమీ తన ఫ్లాగ్‌షిప్ మోడల్ షియోమీ 15 అల్ట్రాను ప్రమోట్ చేస్తూ కొన్ని వాణిజ్య ప్రకటనలు చేసింది. ముఖ్యంగా ఏప్రిల్ ఫూల్స్ డే రోజున వార్తాపత్రికల్లో పూర్తి పేజీ యాడ్స్ ఇచ్చి, యాపిల్ ఐఫోన్ 16 ప్రో మాక్స్ కెమెరా తమ ఫోన్ ముందు సరిపోదంటూ ఎగతాళి చేసింది. అంతకుముందు మార్చిలో జరిగిన ఇండియా లాంచ్‌లో కూడా ఐఫోన్ కెమెరాను "క్యూట్" అంటూ వ్యాఖ్యానించింది. శాంసంగ్ ప్రీమియం ఫోన్లను ఉద్దేశించి కూడా ఇలాంటి ప్రచారమే చేసింది. ఈ తరహా ప్రకటనలు వ్యాపార పోటీ పరిధిని దాటి, తమ బ్రాండ్ ఇమేజ్‌ను దెబ్బతీసేలా ఉన్నాయని యాపిల్, శాంసంగ్ ఆరోపిస్తున్నాయి. పోటీదారుల పేర్లను నేరుగా ప్రస్తావిస్తూ, వారి ఉత్పత్తులను కించపరిచేలా ప్రచారం చేయడాన్ని 'యాంబుష్ మార్కెటింగ్' అంటారు. ఈ విధానంపైనే ఆ రెండు కంపెనీలు అభ్యంతరం వ్యక్తం చేస్తున్నాయి. "సాధారణంగా స్పెసిఫికేషన్లను పోల్చుకోవచ్చు. కానీ, ప్రత్యర్థి కంపెనీ పేరును నేరుగా వాడకూడదు. దానికి బదులుగా పోటీదారుల ఫోన్లు అని చెప్పాలి" అని ఈ వ్యవహారంతో సంబంధం ఉన్న ఒక వ్యక్తి తెలిపారు. భారత స్మార్ట్‌ఫోన్ మార్కెట్‌లో బడ్జెట్ బ్రాండ్‌గా పేరున్న షియోమీ, ఇటీవలి కాలంలో ప్రీమియం సెగ్మెంట్‌లో పట్టు సాధించేందుకు తీవ్రంగా ప్రయత్నిస్తోంది. ఐడీసీ నివేదిక ప్రకారం, 2025 రెండో త్రైమాసికంలో భారత మార్కెట్లో శాంసంగ్ 14.5 వాటాతో అగ్రస్థానంలో ఉండగా, షియోమీ 9.6, యాపిల్ 7.5%తో తర్వాతి స్థానాల్లో ఉన్నాయి. ఈనేపథ్యంలో ప్రీమియం మార్కెట్లో తన వాటాను పెంచుకోవడానికే షియోమీ ఈ దూకుడు ప్రచార వ్యూహాన్ని ఎంచుకున్నట్లు తెలుస్తోంది.







## జన్‌ధన్ డిపాజిట్లు రూ.2.68 లక్షలకోట్లు!

**న్యూఢిల్లీ, ఆగస్టు 28:** కేంద్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న ప్రధాన మంత్రి జన్‌ధన్ యోజన (పీఎంజేడీవై) సరికొత్త రికార్డులు సృష్టిస్తోంది. గత 11 ఏళ్లలో ఈ పథకం కింద దేశవ్యాప్తంగా 56 కోట్లకు పైగా బ్యాంకు ఖాతాలు తెరిచినట్లు, వాటిలో జమ అయిన మొత్తం డిపాజిట్లు రూ.2.68 లక్షల కోట్లకు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.ఈ పథకం ద్వారా తెరిచిన ఖాతాల్లో 67 శాతానికి పైగా గ్రామీణ, పాక్షిక పట్టణ ప్రాంతాల్లోనే ఉండటం విశేషం. అంతేకాకుండా మొత్తం ఖాతాదారుల్లో 56 శాతం మహిళలే ఉండటం ఈ పథకం విజయానికి నిదర్శనంగా నిలుస్తోంది. ప్రభుత్వ సంక్షేమ పథకాలకు సంబంధించిన ప్రయోజనాలను నేరుగా లబ్ధిదారుల ఖాతాల్లో జమ చేయడానికి (డీబీటీ), రుణ సౌకర్యాలు, సామాజిక భద్రత కల్పించడానికి జన్‌ధన్ యోజన ఒక ప్రధాన మాధ్యమంగా మారిందని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ తెలిపారు. ఈ పథకం కింద ఇప్పటివరకు 38 కోట్ల రూపే కార్డులను జారీ చేశారని, ఇవి దేశంలో డిజిటల్ లావాదేవీల పెరుగుదలకు కీలక పాత్ర పోషించాయని ప్రభుత్వం పేర్కొంది. 201718 ఆర్థిక సంవత్సరంలో పీఓఎస్, ఈకామర్స్ ద్వారా 67 కోట్ల రూపే కార్డు లావాదేవీలు జరగగా, 2024-25 నాటికి ఆ సంఖ్య 93.85 కోట్లకు పెరిగినట్లు గణాంకాలు స్పష్టం చేస్తున్నాయి. ప్రతి కుటుంబానికి బ్యాంకు ఖాతా, ప్రతి వయోజనుడికి బీమా, పింఛను సౌకర్యం ఉండాలన్న ప్రధానమంత్రి నరేంద్ర మోదీ దార్శనికతకు అనుగుణంగా దేశవ్యాప్తంగా ప్రత్యేక డ్రైవ్‌లు నిర్వహిస్తున్నట్లు కేంద్ర ఆర్థిక శాఖ సహాయ మంత్రి పంకజ్ చౌదరి తెలిపారు. జన్‌ధన్ పథకం పరిధిని మరింత విస్తరించేందుకు సెప్టెంబర్ 30 వరకు ఈకార్యక్రమాలు కొనసాగుతాయని ఆయన వివరించారు. దేశంలోని 2.7 లక్షల గ్రామ పంచాయతీల్లో కనీసం ఒక క్యాంపు అయినా ఏర్పాటు చేస్తాం. అర్హులైన వారు జన్‌ధన్ ఖాతాలు తెరవడం, జన్ సురక్ష పథకాల్లో చేరడం, కేవైసీ అప్‌డేట్ చేసుకోవడం వంటివి ఈ క్యాంపుల్లో పూర్తి చేయవచ్చని మంత్రి తెలిపారు. ఇప్పటికే బ్యాంకు ఖాతాల విషయంలో దాదాపు సంతృప్త స్థాయికి చేరుకున్నామని, బీమా, పింఛను కవరేజీ కూడా నిరంతరం పెరుగుతోందని ఆయన అన్నారు. గడచిన 11 ఏళ్లలో జన్‌ధన్ ఖాతాల సంఖ్య మూడు రెట్లు పెరగగా, డిపాజిట్లు సుమారు 12 రెట్లు పెరగడం గమనార్హం.

## ట్యారిఫ్ అమలుతో మళ్లీ నష్టాల్లోకి సూచీలు!



**ముంబయి, ఆగస్టు 28:** భారత ఉత్పత్తులపై 50 శాతం సుంకాలు అమల్లోకి రావడంతో మంగళవారం భారీ నష్టాలను చవిచూసిన దేశీయ సూచీలు గురువారం కూడా అదే తరహాలో పయనించాయి. వరుసగా రెండో రోజూ కూడా నష్టాలను మూటగట్టుకున్నాయి. విదేశీ సంస్థాగత మదుపర్లు కూడా అమ్మకాలకు దిగుతుండడం మదుపర్లను మరింత కలవరపెడుతోంది. మంగళవారం విదేశీ మదుపర్లు 6, 516 కోట్లు విలువైన షేర్లను విక్రయించారు. గత మూడుసెషన్లలోకూడా ఇన్వెస్టర్లు అమ్మకాలకే మొగ్గుచూపించారు. ఆ ప్రభావంతో గురువారంకూడా సెన్సెక్స్, నిఫ్టీ భారీ నష్టాలను చవిచూశాయి మంగళవారం ముగింపు 80,786 పాయింట్లతో పోల్చుకుంటే గురువారం ఉదయం దాదాపు ఫ్లాట్‌గా మొదలైన సెన్సెక్స్ రోజంతా నష్టాల్లోనే కదలాడింది. మధ్యాహ్నం తర్వాత ఆ నష్టాలు మరింత పెరిగాయి. గురువారం సెన్సెక్స్ 80, 013-80,775 శ్రేణి మధ్యలో కదలాడింది. చివరకు సెన్సెక్స్ 705 పాయింట్ల నష్టంతో 80, 080 వద్ద రోజును ముగించింది. మరో వైపు నిఫ్టీ కూడా సెన్సెక్స్ బాటలోనే కదలాడింది. చివరకు 211 పాయింట్ల నష్టంతో 24, 500 వద్ద స్థిరపడింది. సెన్సెక్స్‌లో కల్యాణ్ జువెల్లర్స్, యూనో మిండా, జిందాల్ స్టెయిన్‌లెస్, టైటాన్ కంపెనీ, పెట్రోనాట్ ఎల్‌ఎన్‌జీ షేర్లు లాభాలను ఆర్జించాయి. అదానీ టోటల్ గ్యాస్, ఆదిత్య బిర్లా ఫ్యాషన్స్, ఇంటర్‌గ్లోబ్ ఏవియేషన్స్, పూనావాలా ఫిన్‌కార్ప్, సీఈఎస్‌సీ షేర్లు నష్టాల బాటలో నడిచాయి.

# 50% ట్యారిఫ్‌లు భారత్‌కు మేలుకొలుపు!
## ఆర్బీఐ మాజీ గవర్నర్ రఘురామ్‌రాజన్

వాణిజ్యం



**న్యూఢిల్లీ, ఆగస్టు 28:** ఆర్బీఐ మాజీ గవర్నర్ రఘురామ్ రాజన్, అమెరికా ప్రభుత్వం భారత్‌పై విధించిన 50 శాతం టారిఫ్‌లపై కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ చర్య భారత్‌కు ఒక మేల్కొలుపు లాంటిదని, ఇరు దేశాల మధ్య సంబంధాలు దెబ్బతిన్నాయనడానికి ఇదే నిదర్శనమని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ పరిణామం మన కళ్లు తెరిపించాలి. మనం ఏ ఒక్క దేశంపై అతిగా ఆధారపడకూడదు. తూర్పు దేశాలు, ఐరోపా, ఆఫ్రికా వైపు కూడా దృష్టి సారించాలి. అమెరికాతో వాణిజ్యం కొనసాగిస్తూనే, మన యువతకు ఉద్యోగాలు కల్పించడానికి అవసరమైన 8 నుండి 8.5 శాతం వృద్ధిని సాధించేందుకు సంస్కరణలను వేగవంతం చేయాలని రఘురామ్ రాజన్ సూచించారు. ఇతర ఆసియా దేశాలతో పోలిస్తే భారత్ ప్రతికూల పరిస్థితులను ఎదుర్కొంటోందని ఆయన వివరించారు. ఇతర ఆసియా దేశాలకు చాలా తక్కువ బేస్ టారిఫ్‌లు ఉండగా, భారత్‌కు మాత్రం 25 శాతం బేస్ టారిఫ్ నిర్ణయించారు. ఇది మనకు నష్టదాయకమైన అంశం. దీనిని బట్టే ఇరు దేశాల మధ్య సంబంధాలు ఎంతగా క్షీణించాయో అర్థం చేసుకోవచ్చని రాజన్ పేర్కొన్నారు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఆలోచనా విధానాన్ని విశ్లేషిస్తూ, వాణిజ్య లోటు ఉంటే, ఇతర దేశాలు అమెరికాను మోసం చేస్తున్నాయని ఆయన భావిస్తారు. తక్కువ ధరలకు వస్తువులు పంపడం వల్ల అమెరికా వినియోగదారులకు మేలు జరుగుతుందనే విషయాన్ని ఆయన పరిగణనలోకి తీసుకోరని అన్నారు. టారిఫ్‌ల విషయంలో ట్రంప్ ప్రభుత్వం ఇతర దేశాలతో పోలిస్తే భారత్‌ను ప్రత్యేకంగా లక్ష్యంగా చేసుకుందని ఇందులో ఎలాంటి సందేహం లేదని ఆయన స్పష్టం చేశారు. రష్యా నుంచి చమురు కొనుగోలు చేస్తున్న చైనా, యూరప్ దేశాలపై ఎలాంటి చర్యలు తీసుకోని అమెరికా, కేవలం భారత్‌ను లక్ష్యంగా చేసుకోవడంపై రాజన్ ప్రశ్నలు లేవనెత్తారు. రష్యా నుంచి ముడి చమురు కొనుగోళ్లను కొనసాగించడం వల్ల ఎవరికి లాభం, ఎవరికి నష్టం అనేది మనం ఆలోచించుకోవాలి. రిఫైనరీలు లాభాలు గడిస్తున్నా, ఎగుమతిదారులు మాత్రం ఈ టారిఫ్‌లతో తీవ్రంగా దెబ్బతింటున్నారు. ప్రయోజనం కంటే నష్టమే ఎక్కువగా ఉంటే, ఈ కొనుగోళ్లపై పునరాలోచించాలని ఆయన సూచించారు. ప్రస్తుత అంతర్జాతీయ పరిస్థితుల్లో ఏ ఒక్క దేశంపైనా అతిగా ఆధారపడటం ప్రమాదకరమని రాజన్ హితవు పలికారు. అమెరికా, చైనా, జపాన్ లేదా యూరప్.. ఇలా అన్ని దేశాలతోనూ సమానంగా వాణిజ్య సంబంధాలు నెరపడం ద్వారా మన ఆర్థిక వ్యవస్థను కాపాడుకోవాలని తెలిపారు. రష్యా నుంచి చమురు కొనడం ద్వారా భారత్ యుద్ధానికి ఆజ్యం పోస్తోందంటూ వైట్‌హౌస్ సలహాదారు పీటర్ నవర్రో చేసిన ఆరోపణలను కూడా ఆయన తోసిపుచ్చారు. ఈ టారిఫ్‌ల వల్ల దేశంలోని చిన్న ఎగుమతిదారుల జీవితాలు అతలాకుతలమవుతాయని రాజన్ హెచ్చరించారు. ముఖ్యంగా రొయ్యల రైతులు, టెక్స్‌టైల్ పరిశ్రమపై దీని ప్రభావం తీవ్రంగా ఉంటుందన్నారు. దీనివల్ల కేవలం మన ఎగుమతిదారులే కాకుండా, 50 శాతం అధిక ధరలు చెల్లించాల్సి రావడంతో అమెరికన్ వినియోగదారులు కూడా నష్టపోతారని విశ్లేషించారు. వాణిజ్య లోటును దోపిడీగా భావించడం, విదేశీ విధానంలో కక్ష సాధింపులకు పాల్పడటం వంటి కారణాలతోనే అమెరికా ఇలాంటి నిర్ణయాలు తీసుకుంటోందని ఆయన అభిప్రాయపడ్డారు. అయితే, అమెరికా ఒత్తిళ్లకు తలొగ్గేది లేదని, దేశ ప్రజల ప్రయోజనాల కోసం రష్యా నుంచి చమురు కొనుగోళ్లు కొనసాగిస్తామని భారత ప్రభుత్వం ఇప్పటికే స్పష్టం చేసింది. తమ విషయంలో కఠినంగా వ్యవహరిస్తూ, ఇతర దేశాల విషయంలో ఉదాసీనంగా ఉండటాన్ని వివక్షగా పేర్కొంది.




## పింఛన్‌దార్ల కోసం
# మరింత మెరుగైన సేవలు
## ఇపిఎఫ్ఒ 3.0 వెర్షన్‌ను అప్‌గ్రేట్ చేసిన ఇపిఎఫ్ఒ

**న్యూఢిల్లీ, ఆగస్టు 28:** పెన్షనర్లు తమ పింఛన్ ఖాతాలను మరింత సులువు గాయాక్సెస్‌చేసుకునేందుకు పిఎఫ్ విభాగం మార్పులుచేస్తోంది. కొత్తగా ఇపిఎఫ్ఒ 3.0ను తీసుకువస్తోంది.దీనిని మరికొన్ని రోజుల్లో విడుదల చేయనున్నారు. ముందుగా ఇపిఎఫ్ఒ 2.0 వర్షన్ వస్తుంది. దానికి మోడర్న్ టచ్ ఇస్తూ, మరింత వేగవంతంగా, పారదర్శకంగా సేవలు అందించేందుకు టెక్నాలజీ అప్‌గ్రేడ్ చేస్తున్నారు. ఈ ఏడాదిలోనే ఇది కూడా రానుంది. ఇన్ఫోసిస్, విప్రో, టిసిఎస్ లాంటి ప్రముఖ ఐటీ సంస్థలు దీన్ని అభివృద్ధి చేస్తున్నాయి. కొత్త పిఎఫ్ 3.0లో సులువుగా విత్‌డ్రా చేసుకునే సౌకర్యం లభిస్తుంది. ఇపిఎఫ్ఒ 3.0తో మీరు మీ పిఎఫ్ డబ్బు పేమెంట్ గేట్‌వే ద్వారా కూడా విత్‌డ్రా చేసుకోవచ్చు. అందుకోసం మీరు యుఎఎన్ (యూనివర్సల్ అకౌంట్ నెంబర్) యాక్టివేట్ చేసుకొని, మీ ఆధార్, బ్యాంక్ ఖాతాతో లింక్ చేసుకుని ఉండాలి. ఆ తర్వాత మీ కార్డుతో యుపిఐకి వెళ్లి, అవసరమైన మేరకు డబ్బు తీసుకోవచ్చు. ఇది ప్రత్యేకంగా అత్యవసర సమయాల్లో చాలా ఉపయోగపడుతుంది.ఇపిఎఫ్ఒ 3.0ద్వారా కూడా విత్‌డ్రా చేసుకోవచ్చు. డిజిటల్ యుగానికి తగ్గట్లు యుపిఐ పేమెంట్ గేట్‌వే ద్వారా కూడా పిఎఫ్ మనీ తీసుకోవచ్చు. ఇకపై మీ ఫోన్‌పే, గూగుల్‌పే,పేటిఎం లాంటి యాప్స్ ద్వారా కూడా మీ పిఎఫ్‌ను యాక్సెస్ చేసుకోవచ్చు. దీంతోపాటు మీ పేరు, డేట్ ఆఫ్ బర్త్ మార్చుకోవాలని చూసినా, బ్యాంక్ డీటెయిల్స్ అప్‌డేట్ చేసుకోవాలన్నా ఈజీ అవుతుంది. ఇకపై ఇలాంటి మార్పులకోసం పింఛను ఆఫీసుకు వెళ్లాల్సిన పని లేదు. ఇపిఎఫ్ఒ3.0తో వెరిఫై చేసి ఆన్లైన్లోనే మార్చుకోవచ్చు. ఒక వ్యక్తి మృతి చెందినప్పుడు, కుటుంబ సభ్యులు ఆర్థికంగా ఇబ్బంది పడతారు. కానీ, కొత్త పిఎఫ్ 3.0లో ఈ క్లెయిమ్స్ ప్రాసెస్ విధానాన్ని చాలా ఈజీగా మార్చారు. మైనర్ల కోసం గార్డియన్‌షిప్ సర్టిఫికెట్ అవసరం లేదు. అవసరమైన డాక్యుమెంట్స్ మాత్రమే ఉంటే చాలు. క్లెయిమ్ త్వరగా సెటిల్ అయిపోతుంది. ఇది వారి కుటుంబాలకు ఆర్థికంగా ఉపయోగపడుతుంది. ఇపిఎఫ్ఒ 3.0లో కొత్తగా డిజైన్ చేసిన మొబైల్ ఫ్రెండ్లీ ప్లాట్‌ఫామ్ ఉంటుంది. మీరు ఎప్పుడైనా మీ పిఎఫ్ స్టేటస్, కాంట్రిబ్యూషన్స్, క్లెయిమ్స్ ట్రాక్ చేసుకోవచ్చు.

Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps. Reproduction in whole or in part without written permission of the publisher is prohibited.